# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.


పాఠకులకు

సంక్రాంతి మరియు నూతన సంవత్సర

శుభాకాంక్షలు



GREETINGS

FOR NEW YEAR & SANKRANTHI

TO OUR READERS

కడివెడు నీళ్ళు కల్లాపి జల్లి
కావెడు పసుపు గడపకు పూసి
ముత్యాల ముగ్గుల్లో
రతనాల ముగ్గుల్లో
రావమ్మ మహాలక్ష్మి రావమ్మ....

[redacted] [redacted]

Bulk Rate
US Postage
Paid
[redacted]

Address Correction Requested

JANUARY 1998

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీా సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

***On Other Days By Appointment Only***




1096/997

**From the President........** **January 1998**

తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులకు, అమెరికాలో స్థిరపడ్డ ప్రవాసాంధ్రులకు తెలుగు కళా సమితి తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

అందరి జీవిత పుస్తకాలలోనూ మరో క్రొత్త పుట మొదలయింది. మన తె.క.స. క్రొత్త మలుపు తిరిగింది. క్రొత్త కార్యవర్గం ఎన్నికయింది.

అధ్యక్షుని తొలిపలుకుగా నేను చెప్పదలచుకున్నది ఒక్కమాట. తె.క.స. ప్రైవేట్ కంట్రీ క్లబ్ కాదు. ఇది అందరికీ – మీ అందరిదీ! కార్యవర్గపు సమావేశములన్నింటికీ ఉత్సాహమున్న సభ్యులందరూ హాజరు కావచ్చును. మీ ప్రోత్సాహం, మీ సద్విమర్శ, మీ రాక మాకెంతైనా అవసరం. ఈ కార్యవర్గమును జయప్రదం చేయాలంటే హితులుగా, సన్నిహితులుగా మీ అందరి సహాయం, చేయూతలు చాలా ముఖ్యం.

రాగల రెండు సంవత్సరములలోనూ తె.క.స. నిర్వహించదలచిన కార్యకలాపములన్నింటికీ మీ అందరి సహకారం ఉంటుందని ఆశిస్తున్నాము.

సంక్రాంతి శుభాకాంక్షలతో........ మీ

జనని

---

## YEAR 2001 PROJECT - 1998 ACTIVITIES
### Mountain Lakes Library, Sunday 2:00 PM

1. January 4, 1998 -
   - Kick-off Meeting
   - Personal Finances
   - Changing Trends in Professions: Pharmaceutical Industry
2. February 15, 1998
   - Networking
   - Changing Trends in Business - General
   - Immigration
3. March 15, 1998
   - Networking
   - Changing Trends in Professions - Telecommunications
   - Changing Trends in Business - e-Business
4. April 19, 1998
   - Networking
   - Changing Trends in Profession
   - Changing Trends in Business
5. May17, 1998
   - Networking
   - Personal Finances - Women
6. June 14, 1998
   - Networking
   - Medical Profession

Rest of the year's program will be formulated during the first half of this year. It is planned to produce the second issue of the Year 2001 Project in 1998.

Action Items from the Kick-Off Meeting:

1. A Networking Sub-Committee is formed with Mr. Potherlanka, Dr. Srinivasa Rao, Rama Jonnada & two youngsters (to be named) to come with a plan for establishing a service directory for youngsters to networking.

2. A suggestion was made to approach a University to conduct a Generational Marketing Survey amongst Indians. Initial plans ar to approach Rutgers Unviersity.

Coordinator: Dr. Rama K. Jonnada

# మోపఱ్ఱు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు

గుంటూరు జిల్లా అమృతలూరు మండలంలోని మోపఱ్ఱు గ్రామస్థులమైన మేము 'జన్మభూమి' పథకం చేయూతతో మోపఱ్ఱును ఆదర్శగ్రామంగా చేయుటకు నిర్ణయించి అయిదునెలల స్వల్ప కాలంలో 'మోపఱ్ఱు శ్రేయస్సు కమిటీ' ఆధ్వర్యాన హర్షనీయంగా జరిపించగలిగిన గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మూడు అంశాలక్రింద కేంద్రీకరించబడ్డాయి. 1. నిత్యజీవిత అవసరాలు, 2. విద్య, 3. ఆరోగ్యము.

ఊరికంతటికీ మంచినీటి సరఫరా స్కీము, హరిజనవాడలో ప్రాథమిక పాఠశాల, ఊరి ఉన్నత పాఠశాలలకు కావలసిన శాశ్వతభవనాల నిర్మాణంతోపాటు ఆరోగ్యమునకు కావలసిన సదుపాయములు కూడ ముందంజవేసినవి.

ఈ అంశంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆపరేషను గది నిర్మాణం కూడ పూర్తికావడంతో అన్ని వనరులు ఏర్పడి గ్రామస్థులు పట్టణాలకు వెళ్ళనవసరం లేకుండా యీ కేంద్రాన్ని ప్రాథమిక చికిత్సలకు ఉపయోగించుకొనుటకు అవకాశములు కల్పించబడినవి. ఈ సదవకాశాన్ని గ్రామప్రజలందరూ విధిగా ఉపయోగించుకుంటారనే మా ధృఢనమ్మకం.

గ్రామప్రజల ఆరోగ్యవిషయంలో వనరులు లేకపోవుటవలన అనాదిగా వస్తున్న ఒక దురలవాటు బహిరంగంగా మలమూత్రవిసర్జన చేయడం, కులమతబేధం లేని అమాయకు సూక్ష్మజీవులనుండి ఈగలు దోమల వరకు యీ అలవాటును ఆధారంగా తీసుకుని, శుచి, శుభ్రత ఉన్నవారికి, లేనివారికి కూడ సమానంగా గ్రామప్రజల అనారోగ్యానికి మూలకారకులయ్యాయని చెప్పడంలో అతిశయోక్తిలేదు. ఈ బహిరంగ మలమూత్ర విసర్జన చెరువులు, బావులు, కుంటలలోని నీటిని మలినం చేసి, త్రాగుటకు, వంటవార్పులకు, బట్టలు ఉతుకుటకు కావలసిన శుభ్రమైన నీరు లేకుండ చేయడం, ఈగలు దోమలు ఆహారపదార్థాలపైన వ్రాలడంవలన అనారోగ్యానికి పాల్పడడం అందరికీ విదితమే. ప్రతిగ్రామానికి వెళ్ళు రహదారులపైన యీ మలమూత్రవిసర్జనచేయడం అసభ్యతకు కారణమై, అనేకరంగాలలో పదార్థసహితమైన పురోగమనానికి ముందంజవేస్తున్నవిషయంలో అధోగతికి వెళ్ళిందని చెప్పడం అసమంజసం కాదు. దీనికి ఉమ్మడి సాంఘిక పరిష్కరణ చేయడంలో యెంతైనా అవసరం ఉంది.

ఈ విషయసందర్భంలో దాదాపు 50 సంవత్సరములనుండి సెప్టిక్ టాంకులతో కట్టబడే లెట్రినులు అందుబాటులో ఉన్నవి. గ్రామశ్రేయస్సు, కుటుంబ శ్రేయస్సుకోరిన కొంతమంది అప్పటినుండి కట్టించుకొని వాడుచున్నారుకూడ. కానీ, మిగిలినవారిలో కొంతమంది ఆర్థికపరిస్థితులమూముగను, కొంతమంది స్తోమతకలవారు కూడ దీనికి డబ్బు ఖర్చుచేయు అనవసరమను కుంచితస్వభావము వలనను గ్రామశ్రేయస్సును కుంటుపడునట్లు చేయుచున్నారు. ఈ క్లిష్టపరిస్థితిని పరిష్కరించుటకు పూన్కొని, యీ లెట్రినులులేని 450 యిళ్ళకు ఆర్థికంగా అవకాశములు కల్పించిన గ్రామప్రజల ఆరోగ్యము మెరుగుపడగలదను నమ్మకముతో ఒక పథకము రూపొందించబడినది. దీనికి కూడ హర్షనీయమైన 'జన్మభూమి' పథకం ఆశీస్సులు పూర్తిగా లభించడం వలన, గత ఐదునెలలలోను దాదాపు 50 యిళ్ళలో లెట్రినులు కట్టించడం జరిగింది. ప్రస్తుతము మరొక 50 యిళ్ళలో కట్టించుచున్నారు. ఈ మధ్యన, మరికొంతమంది ఉత్సాహపడి కట్టించుకొనుటకు దరఖాస్తులు పూర్తిచేశారు. ఈ ఉత్సాహం గ్రామస్థులనుండి, 'జన్మభూమి' పథకంనుండి మున్ముందుకూడా కొనసాగితే కొద్దికాలంలోనే గ్రామప్రజలు మల మూత్ర విసర్జనకు బహిరంగంగా వెళ్ళనవసరం ఉండదు. అందరి ఆరోగ్యము మెరుగై గ్రామశ్రేయస్సు పెరిగి, ఊరు గౌరవనీయమై తదితర గ్రామాలకు మార్గదర్శి కాగలదు. మండలము, జిల్లా, రాష్ట్రము హర్షనీయమై దేశానికి గర్వకారణం కాగలవవు!

–కొడాలి రఘుబాబు, ఝాన్సీరాణి, హరిబాబు, శ్రీనివాస్, భవానీ శంకర్, క్రొత్తపల్లి వీరబ్రహ్మప్రసాద్, గుత్తికొండ సుధీర్‌బాబు, గోపాలకృష్ణ, రవీంద్రనాథ్...... నవంబరు, 1997

# తెలుగు జ్యోతి

**********************************

సంపుటి:15 జనవరి 1998 సంచిక:1

**********************************

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి

**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221
Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
murtypbhavaraju
@worldnet.att.net

**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net

**Committees**

*Annual Events*
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
dsr@vnet.ibm.com

*Membership Services*
Mr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

*Special Programs*
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802

*Youth Affairs:*
Dr. Prem Nandivada
(732) 536-6375

================

***Advisor:***
Mr. Venkaiah Dama
P:(718) 762-7173
F: (718) 359-7384

***Year 2001 Coordinator***
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874

## మామాట

మరో సంవత్సరం గడిచింది. మరో సంవత్సరం వచ్చింది. నూతన ఆలోచనలు, నూతన వ్యవహారాలు, నూతన అభిరుచులు. మన తెలుగు కళా సమితి నూతన కార్యవర్గము ఎన్నికయింది. 14 సంవత్సరాలు నిండిన మన సమితికి ప్రప్రథమంగా ఒక మహిళ అధ్యక్షపదవి స్వీకరించింది. శ్రీమతి జనని నాయకత్వంతో మన సమితి మరింత మిన్నగా అలరారుచుందని ఆశిద్దాం. అయితే మనందరి సహాయసహకారాలతోనే ఈ బృహత్కార్యం సిద్ధిస్తుంది. ఈ కార్యవర్గము రెండు సంవత్సరముల వరకు స్థానంలో ఉంటుంది. ఈ సారి ఎన్నికలను జయప్రదంగా నిర్వహించిన శ్రీయుతులు శ్రీకొండ సత్యం, దామా వెంకయ్య, కే.వి. రావు గార్లకు అభినందనలు. జనవరి 11, 1998 న జరిగిన సమావేశములో డా. కే.వి. రావుగారు మన సమితి భవన నిధికని 5,000 డాలర్లు విరాళంగా యిచ్చారు. గతంలో కూడా ఆయన ఈ విధంగా విరాళాలను యిచ్చారు. అందరూ పూనుకొని ఈ భవన నిర్మాణనిధికి విరాళాలనిచ్చి వ ఈ కార్యనిర్వహణలో తోడ్పడగలరని ఆశిద్దాం. గత రెండు సంవత్సరాలలో శ్రీ జొన్నాడ రామకృష్ణ గారి నాయకత్వంలో పెక్కు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా ఆయన మన యువతరానికి బాసటగా నిలిచి పెద్దల అనుభవాలతో కూడిన సలహాలనివ్వడంలో చాలా కృషి సలిపారు. సలుపుతున్నారు. వారికి, వారి కార్యవర్గసభ్యులకు మనందరి తరఫున అభినందనలను, కృతజ్ఞతలను తెలుపు కొనడం సమంజసం.

ఇంతకు ముందు తెలిపిసట్లు 1997 లో తెలుగు జ్యోతిలో ప్రచురింపబడ్డ అమెరికా రచయితల కథలు, వ్యాసాలలో ఉత్తమమైన వాటికి వేమూరి చంద్రావతి ట్రస్టు వారు బహుమతులనందిస్తున్నారు. పై సంచికలో వివరాలు తెలుపుతాం. ఈ బహుమతులు ప్రతి యేడాది ఉంటాయి. కాబట్టి అందరూ పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి తెన్నేటి లత పరమపదించిందని తెలుపుటకు చింతిస్తున్నాము.

ఇప్పటికింతే మరి... ఇట్లు, మీ నేస్తం..... కి.ర.

## విషయసూచిక

| | |
|---|---|
| 1. From the President...... | 3 |
| 2. భోగిపళ్ళపాట...చల్లా సత్యవతి | 5 |
| 3. సంక్రాంతి పౌష్యలక్ష్మి ..మాడుగుల నారాయణ మూర్తి | 5 |
| 4. ప్రేమ హస్తాలు..గేయం...సునీత | 5 |
| 5. ఈనాడు ఒంటిగా...పాట... మంత్రవాది శ్రీరామమూర్తి | 5 |
| 6. Vows of January 1st, 98 .. Konakanchi Markandeswara Rao | 5 |
| 7. Deset.. poem .. Rika Koka | 5 |
| 8. 20 questions of the month... Bharati Kalasapudi | 7 |
| 9. ఎవరు బాధ్యులు..కథ.. గవరసాన సత్యనారాయణ | 8–10 |
| 10. సంగీతనృత్యశాస్త్రాలు.. వ్యాసం... శొంఠి శారదాపూర్ణ | 10–11 |
| 11. Year 2001 and Beyond - Kanti Ponangi | 13 |
| 12. Divine Agenda .. Mudigonda Siva Prasad | 13 |
| 13. హైదరాబాదు లేఖ... ముదిగొండ శివప్రసాద్ | 14–15 |
| 14. భావన భారతి.... పద్యం... సుప్రభ | 15 |
| 15. Dawn to Dusk...Review... Lakshmi Bandlamudi | 17-19 |
| 16. శ్రీ రాజాలక్ష్మి బహుమతి ప్రదానం..సమీక్ష.. దూసి ధర్మారావు | 20–21 |
| 17. గోదా వినతి...పద్యరచన... శేషం సుప్రసన్నాచార్యులు | 23 |
| 18. ఇరవయ్యవ శతాబ్ద కవులు... కల్లూరి శ్యామల | 24 –27 |
| 19. ఉత్తరాలు... | 27 |
| 20. Yaksha - Quiz .. Sai Sivanand Tunuguntla | 27 |
| 21. Welcome New Year... Konakanchi Markandeswara Rao | 27 |
| 22. అమెరికాలో నా స్టోకు.. పి.ఎస్. రావు | 28–29 |
| 23. మన పూజలూ– ఆచారాలు – పి.ఎస్. రావు | 29 |
| 24. Matrimonials.. | 30 |
| 25. The Empire of My Dreams .. Poem.. Bulusu Lakshman | 30 |
| 26. Sandhi ... Vemuri Venkateswara Rao | 31-33 |
| 27. మెఱపులు .. వేమూరి వేంకటరామనాధం | 34–35 |
| 28. సంక్రాంతి – సంబరాలు .. గేయం.. సుప్రభ | 35 |
| 29. Application Form | 36 |
| 30. Ram Kolluri.... An achievement | 37 |
| 31. Answers to 20 Questions | 38 |

**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

**********************************************

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

**********************************************

We acknowledge with thanks Mr. Datla Narayanamurthy Raju, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

# భోగి పళ్ళ పాట

ఆనందభైరవి రాగం, ఆదితాళం

పల్లవి: చిట్టీ చిట్టీ రేగి పళ్ళు
చిట్టీ తలపై భోగి పళ్ళు
ముచ్చటగా ఈ నాడు బాలల
పండగ చేయరే.

చ।। 1 పచ్చని మామిడి తోరణాలు
విచ్చిన కలువల చల్లదనాలను
మెచ్చిన రాముడు దీవెనలెన్నో
ఇచ్చును మనకెల్ల.
ఘల్లు ఘల్లున మోగే కాసులు
ఝల్లున కురిసే పూల వానలు
తళతళలాడే కన్నులలోన
మిలమిల మెరిసే రంగుల జల్లు ।। చిట్టి।।

చ।। 2 పసుపు కుంకుమ చందనాలు
పసిడి పలుకుల తీయదనాలకు
మురిసిన జానకి సిరులను ఎన్నో
కురియును మనసారా.
పెద్దల దీవెనలెన్నో పూలై
చిట్టి నవ్వులే తీయని పళ్ళై
తళతళలాడే తలపులలోన
మిలమిల మెరిసే హరివిల్లు. ।। చిట్టి।।

– చల్లా సత్యవతి
Matawan, NJ.

---

నీవు ఎవరితో చెలిమి చేస్తున్నావో చెబితే, నీ గురించి నేను చెబుతాను.
—గొథె

'నిన్ను మన్నించ గలను గాని అది మర్చిపోలేను' అని ఎవరైనా అంటే, మన్నించడం లేదని అర్థం. —బీచర్

మన భ్రమలు చెరిపేయటమే అనుభవం నేర్పే పాఠం. —మాచ్యు

---

**Desert**

In the open desert I
stood where nothing
but sand was in sight

There in the horizon
I could see the rising
sun

in a blue and clear
waters of an oasis

**--Rika Koka**
Coney Island, NY

# సంక్రాంతి పౌష్యలక్ష్మి

పరుగు పరుగున జేరె పసిడి పంటల వెంట
పల్లె ప్రజల కడకు పౌష్యలక్ష్మి
రంగవల్లుల తోడ రాణించు లోగిళ్ళు
చామంతి పూలతో సంతసించె
ఆడపడుచులంత నాప్తులతో గలిసి
అమ్మ గారి యింట అతిథులైరి
కొత్త పండుగ సంక్రాంతి కోరిక తీర్చగ
అల్లుళ్ళు సరదాలనానంద పడిరి
కన్న బిడ్డల కాంక్షల కలిమి కలిపి
పిండి వంటలు ప్రేమతో పెట్టె తల్లి
సంక్రాంతి పండుగ సంబరంతొ నిండె
తొంబదెనిమిది వత్సర తోరణముల
తెలుగు వెలుగుల తేజంబు దీక్షతోడ
ఆంధ్రులంత పలికిరామెకు స్వాగతం.

**– మాడుగుల నారాయణమూర్తి**
**Bambara, India.**

---

# ప్రేమహస్తాలు

తెల్లవారటం
చీకటి పడటం
కళ్ళముందు కదలి
పోయే ఘడియలు
కొండమీది రాళ్ళలా
దొర్లిపోయే రోజులు
కష్టసుఖాలు
ఉదయాస్తమయాలు
నిరాశపాదలు
ఈ తడిలేని ఎదలు
కదలిపోయే చీకటివెలుగులు
కరిగిపోయే కర్పూరాలు
వేరయ్యే దారులు
విడిపోయే పట్టాలు
ముగిసిపోయిన గతం
నమ్మలేని నిజం
జీవితం అంచున తిరిగి చూస్తె
ఊహాకందని వాస్తవాలు
రాలిపోయిన నేస్తాలు
అందుకోలేని ప్రేమ హస్తాలు

–సునీత
**Hyderabad, AP**

Vows on January !st., '98.

Accept a gift with honor
Honor with gifts pleasant

Donate with love a sum
Sum up not charities given

Excuse with big heart a mistake
Mistake not others weakness

Hear in private a whisper
Whisper not in public rumors

Mind with attention your work
Work not for illicit gains

Write for joy and courtesy a letter
Letter not ill of enemies too

Have a nap for a while
While away not aimless

Lend a hand in need
Need never unworthy life.

**Konakanchi Markandeswara Rao**
Budd Lake, NJ

---

# ఈనాడు ఒంటిగా

మిశ్రకల్యాణి దాద్రా

ఈ నాడు ఒంటిగా వదలినావా ।। ఈనాడు।।
ఏనాడూ నా జంట విడనాడనంటూ ।। ఈనాడు।।

నాతోనే ఉంటానని నన్నెంతో నమ్మించి
మోమోటమ్మైనలేక మోముచాటు చేసి ।। ఈనాడు।।

వెదకి వెదకి ప్రతిసారీ నిన్ను గనక వేసారీ
వెర్రినై మొర్రినై వెటకారం పాలైనా ।। ఈనాడు।।

నీవే నాలోకమని లోకంతో పని ఏమని
నీ ప్రేమ మైకంలో ఏమైనానో తెలిసి ।। ఈనాడు।।

నీవే నా స్వామివని నిన్నే ప్రేమించినా
నీవే నా దైవమని నిన్నే సేవించినా ।। ఈనాడు।।

మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, NJ

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA

DOMESTIC & INTERNATIONAL AIR TICKETS





GOLF VACATIONS

AMTRAK TICKETS & VACATIONS

HOTEL & CAR RESERVATIONS

VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE

DREAM CRUISES TO FIT EVERY BUDGET

SKI PACKAGES



VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES

SPECIAL GROUP RATES

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

FOR YOUR CONVENIENCE WE ARE OPEN

MONDAY THROUGH FRIDAY<br>9AM – 6PM

THURSDAY 9AM-- 8PM<br>SATURDAY 10AM – 5PM

1329 PRINCE RODGERS AVENUE<br>(ACROSS BRIDGEWATER COMMONS)<br>BRIDGEWATER<br>NEW JERSEY 08807

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొడ్డం ను సంప్రదించండి.

# 20 Questions - Cities of the World

***- Bharati D. Kalasapudi, New Hyde Park, NY***

1. Which city in the western world consists of three islands and connected to the mainland?
2. Which city is the home of the Notre Dame Cathedral, Louvre and the Arc of Triumph?
3. Which city is called the Gateway to India?
4. Which city is known as the US part of entry on the Pacific Coast?
5. What is the world's largest city?
6. Name the city that the world's most influential royal family resides?
7. Which city does the Tiber River flow through?
8. Which city lies north of the Forbidden City China?
9. Name the city which the famous French explorer Champlain founded?
10. In which city does the Kremlie lie in the center the cities circular fortifications?
11. Name the city which is the Holy City of Judaism, Christianity and Islam?
13. Which city is the chief port of Norway?
14. Name the leading commercial city in China?
15. Which US city is nickname as the Windy city?
16. Which city is chosen as the site for the Olympic Games of 2000?
17. Name the city in which all Nobel Prizes except the peace prize are awarded?
18. What is the largest city in Africa?
19. Which city is the second largest metropolitan area in southeast Asia?
20. Name the city which is the Holy City of Judaism, Christianity and Islam?

(Answers on P .. 38 )





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# ఎవరు బాధ్యులు?

రవరసాన సత్యనారాయణ

" పీటర్ మెక్‌డొనాల్డ్ స్పీకింగ్, హౌ కెన్ ఐ హెల్ప్ యూ?"

" డాక్టరు రవికుమార్ ఫ్రమ్ బోస్టన్ మెడికల్ సెంటర్, మీరు ఇయన్‌కి ఏమవుతారు? "

" ఇయన్ మా అబ్బాయి. "

" సారీ, మీకి వార్త ఎలా చెప్పాలో తెలియటం లేదు. మీ అబ్బాయి స్పృహ కోల్పోయాడు. రక్తంలో హెచ్చుగా ఆల్క హాలు ఉందని పరీక్షలో తేలింది. మీ అబ్బాయికి సారా తాగే అలవాటు ఉందా? "

" లేదు. ఎప్పుడు సారా తాగలేదు. మాతో పాటు భోజనం చేసేటప్పుడు మాత్రం టేబిల్ వైన్ తీసుకునేవాడు. అది కూడా ఒక గ్లాసు మాత్రమే తాగేవాడు. రక్తంలో ఆల్కహాలు ఎక్కువగా ఎందుకు ఉందోమరి ? "

" అదే తెలియటం లేదు. ఇల్లీగల్ డ్రగ్స్ ఎప్పుడైనా వాడాడా? "

" చూడండి డాక్టర్. మా కుటుంబం చాలా గౌరవ ప్రదమైనది. మా ఇంటా, వంటా ఎక్కడా ఇల్లీగల్ డ్రగ్స్ వాడకం లేదు సరిగదా, ఆ విషయాలు కూడా మేము మాట్లాడుకోము. మీకు తెలుసో లేదో? నేను ఈ ఊరికి మేయర్‌ను. అయినా ఇవన్నీ ఇప్పుడు ఎందుకులెండి. మా అబ్బాయి .... ... "

" డాక్టర్, నేను ఇయన్ తల్లిని. చెప్పండి డాక్టర్, దాపరికం లేకుండా. ఎలా ఉన్నాడు ఇయన్ ? " ఎక్స్‌టెన్షన్ ఫోనులో ఆత్రంగా అడిగింది .

" చాలా సీరియస్ కండిషన్‌లో ఉన్నాడు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చాం. రాబోయే 24 గంటల్లో మార్పు వచ్చి, వైకల్యం వదిలి, మన స్పృహ లోనికి రావాలి, లేదా... ... "

" లేకపోతే ఏమవుతుంది డాక్టర్? తల్లిగా నా మనసు తల్లడిల్లి పోతోంది. మా అబ్బాయి బ్రతికి బయటకు వస్తాడని హామీ ఇవ్వండి డాక్టర్. "

" చూడండి, మిసెస్ మెక్‌డొనాల్డ్. మీకు నిజమైన పరిస్థితి వివరించకపోతే నా వృత్తి ధర్మాన్ని ఉల్లంఘించినట్లే. మీకు చెప్పబోయే విషయం చాలా విచారకరమైనది. హెచ్చు స్థాయిలో రక్తంలో ఆల్కహాలు ఉండి, స్పృహ కోల్పోయినవారు బ్రతకటం కష్టం. అయినా ప్రాణం పోకుండా అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాం. "

" ఓ మై గాడ్. విన్నావా పీటర్? ఓ మై చైల్డ్.. .."

" డాక్టర్, మేము ఉదయం ఫ్లయిట్‌లో బోస్టన్ వస్తాం. మిమ్మల్ని ఎక్కడ కలుసుకోమంటారు? "

" మీరు నేరుగా ఆసుపత్రికి వచ్చి నన్ను పేజ్ చేయండి. ఐసియూ లౌంజిలో కలుద్దాం. "

" డాక్టర్, ప్లీజ్ టేక్ గుడ్ కేర్ ఆఫ్ మై సన్. మే గాడ్ హెల్ప్ యూ. "

* * * * * * *

నాక్ .... ..... నాక్ ........

" ఎవరూ? " అంటూ తలుపు తీసింది ఎమిలీ.

"బోస్టన్ పోలీస్ " అన్నారు, బోస్టన్ పోలీసు డిపార్టుమెంటు బేడ్జీలు చూపుతూ ఇద్దరు.

" రండి లోపలికి ... ... పార్డన్ మీ ... ఒక కుర్చీయే ఉంది. ఇది డార్మిటరీలో గది కదా! కూర్చోండి " అంది ఎమిలీ.

" నీ పేరు ఎమిలీ బ్రేడ్‌ఫర్డ్ కదూ? నాపేరు పెట్రీషియా ఏంజిలినో, నా పార్టనర్ రాబర్ట్ గోంజాలజ్. ఇయన్ గురించి తెలుసుకోవాలని వచ్చాం మేమిద్దరం . "

" ఐ యామ్ వెరి వెరి సారీ. ఇయన్ చనిపోయాడు కదూ? ఇయన్ చనిపోతాడని నేనెప్పుడూ ఊహించలేదు. "

"ఇయన్ స్పృహ కోల్పోయినప్పుడు దగ్గర ఉన్నది నీవేనని పార్టీకి వచ్చిన వారు చెప్పారు. ఏమి జరిగిందో చెప్పగలవా ? "

" ఇనిషియేషన్ పార్టీకి తనతో పాటు నన్ను రమ్మని అడిగాడు, ఇయన్ . "

" ఇయన్ తో నీకు ఎంత కాలం నుండి పరిచయం? "

" కాలేజీ కేంపస్ విజిట్‌కు తల్లిదండ్రులతో కలసి వచ్చాడు గత డిశంబరులో. ఆ రోజు కాలేజి టూర్ ఇచ్చే డ్యూటీ నాకు పడింది. తల్లిదండ్రులు చాలా మంచివారు. టూర్ అయిన తరువాత వారితో పాటు నన్నుకూడా లంచికి తీసుకుని వెళ్లారు. ఇయన్ తల్లిదండ్రులు వెళ్లిపోతూ మా అబ్బాయి ఈ కాలేజిలో చేరితే నీవే జతగా ఉండాలి అని చెప్పారు. అదే ప్రథమ పరిచయం. "

" పార్టీకి ఎందుకు పిలిచాడు ? "

" ఆల్ఫా, బీటా, తీటా ఫ్రెటర్‌నిటీలో ఒక వింత తంతు జరుగుతుంది. ప్రతి ఏటా కొత్తగా కాలేజీలో చేరిన కుర్రాళ్లకు ఇనిషియేషన్ సెరిమొనీ జరుగుతుంది. ఆ రాత్రి డేట్‌తో పార్టీకి రావాలి. అందరికన్నా ఎవరు ఎక్కువ తాగుతారో వారికి ప్రైజ్ ఉంది. అది మగతనాకి నిదర్శనమట "

" నిన్నే ఎందుకు పిలిచాడు డేట్‌కి ? "

" తనకి ఏ అమ్మాయిలతోను ఇంకా పరిచయం కాలేదని, అమ్మాయిలతో పరిచయం చదువుకి ఆటంకం అని, ప్రేమ రాగంలో పడితే చదువు సాగరంలో కలసిపోతుందని చెప్పాడు. కాని ఈ ఇనిషియేషన్ పార్టీకి తప్పకుండా డేట్‌ని తీసుకుని రావాలన్న నిబంధన ఉండటం వల్లన తనని తీసుకుని వెళ్లాడు. ఈ ఒక్కసారికే డేట్‌గా పిలుస్తున్నానని చెప్పాడు " అని చెప్పింది.

" ఇయన్ స్పృహ కోల్పోయినప్పుడు నీవు ఏమి చేస్తున్నావు ? "

"  డ్రింకులు, ఆ తరువాత డాన్సులు, మళ్లీ డ్రింకులు. అప్పుడు పన్నెండు అయింది. ఇదే ఆఖరి కాంటెస్ట్ అన్నారు. ఎత్తిన విస్కీ సీసా దించే లోపున ఎవరైతే పూర్తిగా తాగేస్తారో అతనికి ది బాయ్ అనే టైటిల్ ఇస్తారు. ఇయన్ విస్కీ సీసాను ఖాళీ చేసేసాడు. అప్పుడే నేను బాత్‌రూమ్‌కి వెళ్లాను. "

" బాత్‌రూములో నీవు ఎంత సేపు ఉన్నావు ? "

" పది పదిహేను నిముషాలు అయి ఉంటుంది. తిరిగి వచ్చేటప్పటికి. సోఫాలో పడుకుని మ్యూజిక్ వింటున్నాడు. "

" ఎప్పుడు స్పృహ తప్పిపోయింది ? "

"ఒంటి గంటకు పార్టీ ముగింపు. ఇయన్‌ని లేపాను. లేవలేదు. కొద్దిసేపు అయిన తరువాత నిద్ర లేపి కూర్చో పెట్టడానికి ప్రయత్నం చేసాను. అయినా లేవలేదు. ఓ మై గాడ్, ఇయన్‌కు స్పృహ తప్పిపోయింది అని గట్టిగా కేకలు వేసాను. ఎవరో 911 ని పిలిచారు. ఏంబులెన్సులో బోస్టన్ మెడికల్ సెంటరుకి తీసుకుని వెళ్లారు ఇయన్ ని. "

"ఇయన్ తాగిన విస్కీలో నీవు ఏదైనా కలిపేవా ? "

" లేదు. "

" నువ్వు పనిచేసే రిసర్చి లేబ్‌లో అబ్సల్యూట్ ఆల్కహాలు సీసా ఒకటి పోయింది. ఆ సీసా పోయిన రోజున నీవు తప్ప ఎవ్వరు లేబ్‌లో పనిచేయలేదు. అందువల్లన వారంటు తెచ్చాం, నీ గది సెర్చి చేయటానికి. "

* * * * * * *

నాక్ ..... నాక్ .....

" ఓపెన్ ది డోర్, బోస్టన్ పోలీస్. "

కళ్లు నులుముకుంటూ తలుపు తీసాడు, బిల్. ఎదురుగా పొడవైన కండలు తిరిగిన ఇద్దరు మధ్య వయస్కులు కనిపించారు. బోస్టన్ పోలీసు డిపార్టుమెంట్ అని రాసి ఉన్న బేడ్జీలను చూపారు.

" రండి లోపలకి అన్నాడు బిల్. "

పోలీసులు ఒక్కసారి కలయ తిరిగిచూసారు. గోడలపై అర్ధనగ్నంగా ఉన్న స్త్రీల ఫొటోలు, కొత్తగా రిలీజ్ అయిన బీటిల్స్‌ఫొటో, బాత్ రూములో ప్లేబోయ్ మేగజైనులోని సెంటర్ ఫోల్డు ఉన్నాయి. పుస్తకాలు చిందర వందరగా పడి ఉన్నాయి. మంచం ప్రక్కనే టేబిల్ లైటు, లైటును చేరుకుని గడియారం. రాత్రి 12 గంటల 13 నిముషాలు అయినట్లు చూపిస్తోంది గడియారం. ఉదయం లేవటానికా అన్నట్లు ఏనిమిదిన్నరకు అలారం సూచిస్తోంది. రెండో మంచంపై ఎవ్వరూ పడుకున్న సూచనలు లేవు.

" వాట్ ఈజ్ యువర్ నేమ్? వేర్ డుయూ కమ్ ఫ్రమ్ ? " అన్నాడు ఒక పోలీసు .

"ఐ ఏమ్ విలియమ్ లాటిన్. మా ఊరు ఇండియనాపొలిస్, ఇండియానా. "

"బోస్టన్ లో ఎన్నాళ్లనుంచి ఉంటున్నావు ? "

" ఇది నా జూనియర్ ఇయర్. "

" ఇయన్ నీకు రూము మేటు కాకముందు నీకు తెలుసా? "

" తెలియదు. "

" నీ రూమ్ మేటుగా ఎలా వచ్చాడు? "

" ఇయన్ తండ్రి వారి ఊరుకి మేయరు, రిపబ్లికన్ పార్టీకి చెందినవాడు. ఏదో రిపబ్లికన్‌పార్టీ మీటింగులో కలుసుకున్నప్పుడు మానాన్న, నా ఎడ్రసు, టెలిఫోను నంబరు ఇచ్చాడట. కాలేజీలో చేరటానికి వచ్చినప్పుడు నన్ను కలుసుకుని, నా రూమ్‌మేటుగా ఉండవచ్చా అని అడిగాడు. పాత రూమ్ మేటు డిగ్రీ తీసుకుని వెళ్లిపోయాడు. అందువలన హౌసింగ్ ఆఫీసులో చెప్పి నా రూమ్‌మేటుగా తీసుకుని వచ్చాను, " అన్నాడు బిల్.

" మీ ఇద్దరి మధ్యా తగాదాలు ఏమైనా ఉన్నాయా? "

" లేవు."

" ఎప్పుడూ ఆర్గ్యు చేసుకోలేదా?"

"సిద్ధాంత పరంగా చాలాసార్లు ఆర్గ్యు చేసుకున్నాం. ఇయన్ పూర్తిగా డెమోక్రాటిక్ పార్టీ సిద్ధాంతాలను నమ్మినవాడు. మాకుటుంబ సభ్యులమంతా రిపబ్లికన్ పార్టీవాళ్లం. అందువలన ఆర్గ్యుమెంటు తప్పలేదు. డిగ్రీ అయిన తరువాత ఎలక్షనులో మానాన్నని గవర్నరుగా ఓడిస్తానని శపధం చేసాడు. నాకు చాలా కోపం వచ్చింది. ఫస్టు ఎమెండ్‌మెంటు ప్రకారం తన అభిప్రాయం చెప్పే హక్కు ఇయన్‌కి ఉంది. అయితే నాకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయి. "

" ఏ హక్కుల గురించి మాట్లాడుతున్నావు? " అడిగాడు రెండో పోలీసు.

" టు డిఫెండ్ ది ఫేమిలీ ఆనర్. "

" ఏమి చేద్దామనుకున్నావు? "

" ఇయన్ పై నిఘా వేసి ఉంచాను. ఎక్కడైనా నీతి బాహ్యమైన పని చేస్తే రికార్డు చేసి, ఎలక్షను టైములో పత్రికల వారికి ఆ ఫోటోలు విడుదల చెయ్యాలని తీర్మానించుకున్నాను. "

" ఇంత వరకూ ఏమైనా రికార్డు చేసావా? "

" మిగిలిన విద్యార్థుల వంటివాడు కాదు, ఇయన్. సిగరెట్లు తాగడు. సారా తాగడు. బుద్ధిగా లైబ్రెరీకి పోయి చదువుకుంటాడు. శనిఆదివారాల్లో గర్ల్ ఫ్రెండుతో డేటింగ్‌కి పోకుండా హోమ్‌లెస్ షెల్టరుకి పోయి నిరాశ్రయులకు సేవలు చేస్తున్నాడు. అందువల్లన నా ప్రయత్నం ఇంతవరకూ ఫలించలేదు. "

" ఇయన్ మంచి శీలం గల వ్యక్తిగా కన్పిస్తున్నాడు గదా, ఎలా ట్రేప్ చెయ్యాలనుకున్నావు? "

" అదే ఆలోచన చేస్తున్నాను. ఇంకా ఏప్లాను కుదర లేదు. "

" బిల్, నీవు గవర్నరు కొడుకువు అని మాకు తెలుసు. నీతో సున్నితంగా వ్యవహరించాలని కూడా మాకు తెలుసు.

అయినా వృత్తి ధర్మం ప్రకారం నిన్నొక ప్రశ్న అడగాలి " అన్నాడు మొదటి పోలీసు.

"ఏమి తాగుతున్నదీ తెలియని మైకంలో ఉన్న ఇయన్ విస్కీగ్లాసులో ఆబ్సెల్యూట్ ఆల్కహాలును కలిపేవా? " అని అడిగాడు రెండో పోలీసు.

* * * * * * *

" మనము దేవుని సన్నిధిలో ఉన్నాము. దేవుని కుమారునికి ప్రార్థన చేద్దాం. ఓ ఏసు క్రీస్తు ప్రభూ, మేము పాపులము. మా పాపాలను మన్నించు. ఈ చిన్నారి ఎవరో చేసిన పాపానికి గురి అయ్యాడు. ప్రాణాలు కోల్పోయాడు. దేవా! ఇయన్ తెలిసో తెలియకో చేసిన పాపాలను మన్నించు. మైకం కమ్మేవరకు సారా తాగటం మంచిది కాదు అని బైబిలు గ్రంధంలో రాసి ఉంది. బైబిలు గ్రంధం తెరవండి. ఎక్సల్‌సియాస్టికస్ 31 అధ్యాయంలో 3 వాక్యం చదవండి: " ఎవరైతే మితిమీరి సారా తాగుతారో వారి ఆత్మ సోకిస్తుంది. " తరువాత 33, 34 వాక్యాలు కూడా చూడండి: " సారా ఎక్కువగా తాగే జీవికి ఆయుష్షు తగ్గిపోదా? ప్రాణాన్ని తీసుకుని పోయేది ఏది? మరణమే." అందువలన ఓ ప్రభువా! ఇయన్‌కి సారా ఇచ్చిన వారిని, అతని ప్రాణాలు పోవటానికి కారకులు అయిన వారిని కూడా క్షమించు. ప్రభువుని నమ్ముకుంటేనే మీకు మోక్షమార్గం. హెలెలూయా. "

అది ఒక ఎత్తయినచర్చి భవనం. రంగు అద్దాలు కిటికీలకు, ఎత్తయిన గుమ్మాలు గోడలకు అమర్చబడి ఉన్నాయి. పెద్ద శిలువ సభావేదికపై ఉంది. దాని ప్రక్కనే మేరీమాత విగ్రహం. లైటు వెలుగులో బైబిల్ గ్రంధాన్ని చూస్తూ మాట్లాడుతున్న మతాధికారి పేరు రివరెండు మేకింటాయర్. సభలో మౌనంగా ఇయన్ తల్లి దండ్రులు కూర్చున్నారు. వారు అన్నమాటలు డాక్టర్ రవి కుమార్‌కు గుర్తుకి వస్తున్నాయి.

" డాక్టర్ రవి కుమార్ , యు డిడ్ ఏన్ ఎక్సలెంట్ జాబ్. హౌ డు ఉయి షో అవర్ ఎప్రిసియేషన్? "

" ఐ వాంట్ టు ఎటెండ్ ది ఫ్యూనరల్. "

ఇయన్ తల్లిదండ్రులు తనకి ఎయిర్ టికెట్లు పంపారు. వారి అతిథిగా ఆ పల్లెటూరికి వచ్చాడు.

రివరెండు మేకింటాయర్ ఉపన్యాసం కొనసాగుతోంది. ఇయన్ ఇక మన మధ్య లేడు. ప్రభువు సన్నిధిలో ప్రశాంతంగా ఉన్నాడు. నండేళ్లు బ్రతకమని ప్రభువు పుడమిపై ఇయన్‌ని పుట్టిస్తే, పద్దెనిమిది ఏళ్లు నిండకుండానే జీవన యానం పూర్తి చేసాడు. దీనికి ఎవరు బాధ్యులు? " అని గట్టిగా రివరెండు చర్చిలో ఉన్న సభికులను ఉద్దేశించి అడిగాడు.

ఇయన్ మరణానికి బాధ్యులు ఎవ్వరై ఉంటారా అని ఆలోచిస్తున్నాడు డాక్టర్ రవికుమార్. ఆ ఆలోచనలనుండి తేరుకునేటప్పటికి సిమెటరీ ప్రాంగణంలో ఇయన్ కుటుంబ సభ్యుల మధ్యన నిలబడి ఉన్నాడు.

# సంగీత నృత్య శాస్త్రాలు

శ్రీమతి డా॥ కొండి శారదాపూర్ణ, ఎం. ఏ.

భారతీయతత్వం సత్యం, శివం, సుందరం అన్న త్రిపుటితో కూడుకొన్నదని విజ్ఞులు చెబుతారు. వీటిని సాహిత్య సంగీత నృత్యాలకు అన్వయిస్తే - సత్యమైనది సాహిత్య స్వరూపంగాను, శివమైనది సంగీతానికి సంకేతంగాను, సుందరం నృత్యానికి ప్రతీకగను తీసికోవచ్చు. అయితే ఈ మూడూ పై మూటిలోనూ ఉన్నా ప్రాధాన్య వివక్షతో మాత్రమే ఈ విభాగం. మళ్ళీ ఈ మూటిని త్రిమూర్తి స్వరూపంలో అనుసంధానం చేస్తే సత్యం బ్రహ్మపరంగా శివం శివపరంగా, సుందరం విష్ణుపరంగానూ అన్వయిస్తాయి. అయితే ఇవి మూడు విడి విడి పదార్థాలు కావు. త్రిమూర్తులూ ఒక్క తత్వంగా ఎలా భావిస్తున్నామో ఓంకారం నుంచి సర్వసృష్టి ఎలా ప్రాదుర్భవించిందీ ఋషులు తెలిపేరో అదే విధంగా ఆ ప్రణవమే సమస్త శబ్ద జాలానికి ఆధారమైనట్లు సాహిత్య సంగీత నృత్యాలు ఆ ప్రణవంలోనే ఆవిర్భవించి అందులోనే లయిస్తున్నాయి. ఈ త్రిగుణ సమాహారం, త్రిపుటియుక్తం, త్రివేణి సంకలితమైన సంగీత నృత్యాలు మానవునికే కాక సర్వప్రాణికోటికి జీవిత పరమార్థాన్ని సాధించడంలో ఉపాదేయాలవుతున్నాయి. ఎందువల్లనంటే ఇవి బ్రహ్మస్వరూపమైన ఆనందాన్ని పంచి ఆ ఆనందరూపుడైన పరబ్రహ్మలో లీనం కావడానికి తోడ్పడుతున్నాయి కనుక. ఈ సంగీత నృత్యాల్లో మొదటిది అంతశ్చేతనలో నుండి ఆవిర్భవించిన కళాస్వరూపమైతే రెండవది బాహ్యచేతన నుంచి ఉద్భవించిన కళాసమాహారం. కనుక ఈ రెండూ విశ్వమానవాళి విరాధ్యాపాలై శిరోధార్యాలైనాయి. అంతశ్చేతనకు సంగీతం ప్రతిస్పందనమై ఆవిర్భవిస్తే తదనుగుణమైన చలనశీలనతో భూభ్రమణగుణాన్ని నిర్వచిస్తూ ఆనంద ధామపు అంచులకు గొనిపోయేది నృత్యమౌతోంది. ఈ విధంగా సంగీత నృత్యాలు మనిషిలోని మనీషత్వాన్ని రూపొందించి ఋషిత్వస్థాయి కెదిగించి పరమాత్మలో ఐక్యం చేయడానికి ప్రణవ స్థితిని చేరుకోవడానికి సాధన భూతాలౌతున్నాయి.

అయితే ఇది సిద్ధాంత రూపమైంది మాత్రమే కాదని అనుష్ఠించి గమ్యాన్ని చేరిన త్యాగరాజ స్వామి, సిద్ధేంద్రయోగివంటి మహనీయుల జీవితాలు మన కాలంలోనే మనకి స్ఫూర్తినిస్తున్నాయి. 'కళ'కి ఆ స్థితి ఉందని

In art it implies a view of life and of the universe in which the predominant forces are high and spiritual and the aim is perfection or attainment of the absolute"

రాగ, స్వర, తాళ త్రివేణి సంగీతమని,
"రాగ స్వరశ్చ తాళశ్చ త్రిభిః సంగీత ముచ్యతే" అన్న ఆభాణకం స్పష్టం చేస్తోంది. కాగా రసానందం నాట్యశాస్త్ర ఫలమని, తదానంత ప్రాప్తికి నర్తకికి అసాధారణమైన ఏకాగ్రత అవసరమనీ

"యతో హస్తస్తతో దృష్టిః యతో దృష్టిస్తతోమనః
యతో మనస్తతో భావః యతో భావస్తతో రసః"

అనే ఆర్యోక్తి మనకి ఆలంబనమౌతున్నాయి.

భగవత్ప్రసాదమైన స్వరార్ణవాన్ని మథించి శ్రీ త్యాగరాజ స్వామివారు నాదయోగియై "స్వరరాగ సుధా రసయుత భక్తి స్వరాపవర్గమనీ, అట్టి భక్తుడు 'శంకరాభరణు'డని తమ అనుభవైక వేద్యమైన సత్యాన్ని మనందరికీ ప్రబోధించేరు. 'నిధి' కాక రాముని సన్నిధే సుఖప్రదాయియని, అదే కళ్యాణ సంధాయకమనీ ఎలుగెత్తి చాటేరు.

శాస్త్రీయ పరిశీలనలో ఇరువది ఆరు వేదచ్ఛందాల్లో 'కృతి' ఇరువదవ ఛందంగా గోచరిస్తుంది. పల్లవి, అనుపల్లవి, చరణం, చరణానుపల్లవి-క్రమంలో, విభాగ నిర్మాణంతో సాగిన ప్రక్రియగా 'కృతి' సంగీతంలో దర్శనమిస్తుంది. రాగభావ విస్తృతిని, రమ్యతను కూర్చే సంగతి లక్షణ నిర్మాణ క్రమంతో త్యాగరాజు తన భగవత్సంకీర్తనను కీర్తనలుగా రచించి 'తత్కృతి'ని తన సాహిత్య ప్రజ్ఞాదర్పణంగా మేళవించి ఆ ఆత్మదర్పణంలోనే ఆత్మ సాక్షాత్కృతినంది అమరుడైన పుణ్యజీవి. శాస్త్రపరంగా పరిశీలిస్తే 'కృతి'లో 'సంగతి' అన్నది ప్రధానాంశం. 'రక్తి'కి ఆయువుపట్టైనదీ ఈ సంగతే. రాగ సాహిత్య వాదభావాలను అనుభవగతం చేసికోవడానికి తోడ్పడేవీ ఈ సంగతులే

'కృతి' రచనలో పల్లవి సూత్రంగా, అనుపల్లవి వివరణగా, చరణం భాష్యంగానూ తులతూగేనైతే 'సంగతి' అంతరార్థ వేదాంత ప్రతిపాదకమౌతుంది. ఇక రాగాల ప్రస్తావనకొస్తే "ఆదినాట-అంత్యసురటి" అనే అభియుక్తోక్తి సంగీత పరిచయం కల సమస్త సహృదయులకూ సువిదితమైన విషయమే. ఆ ఉక్తిననుసరించి త్యాగరాజస్వామి పంచరత్న కీర్తన నాటతోనే ఆరంభమౌతుంది. సంగీతానికి మౌలికమైనది నాదం. అది ప్రధానంగా ఆహతం, అనాహతమని ద్వేధా విభజనమైంది. అందులో అనాహతం యోగనిరూఢిని ఆహతం లోకవృత్తినీ అనుసరించేది. యోగసాధన సామాన్యులకు సాధ్యమయ్యేది కాదు కదా! అందుకే సర్వజనరంజకమై, ఆనందదాయినియై భవభంజనాన్ని కలిగించే ఆహతనాదం సంగీతంగా పరిణమించినట్లు విజ్ఞులు చెబుతారు.

తస్మాదాహతనాదస్య శ్రుత్యాది ద్వారతోఖిలం।
జ్ఞేయం వితన్యతే లోకరంజనం భవభంజనమ్॥ అని.

ఈ నాదం హృదయస్థానంలో మంద్రం అనీ, కంఠస్థానంలో మధ్యమం అనీ, మూర్ధంలో తారమనీ శాస్త్రంలో ప్రసిద్ధినొందింది. ఒక్కొక్క స్థానం ఒక్కొక్క ప్రమాణం కలిగి ఉత్తరోత్తర ప్రమాణాధిక్యతతో భాసిస్తుంది. శ్రవణం వలన ముందుగా అనుభవానికి వచ్చేది శ్రుతి. దానికి పర్యావయవలక్షణం షడ్జమం అని శాస్త్రవేత్తల సంకేతం. గానం చేసేటప్పుడు క్రమం తప్పకుండా అనుశాసనబద్ధంగా-అంటే-మరో విధంగా చెప్పుకోవాలంటే తాళం సమంగా నడవడాన్ని లయ అని శాస్త్రకారుల నిర్దేశం. అందుకే

"శ్రుతిర్మాతా లయఃపితా" అనే సమయం సహృదయలోకంలో వ్యాప్తి నొందింది. మరీ షడ్జమ, రిషభ, గాంధార, మధ్యమ, పంచమ, ధైవత, నిషాదాలని సప్తధా విశ్లేషణ నొంది పరి

గమ పదని, అనే సప్తస్వరాలుగా సంగీత లోకంలో చలామణీనొందేయి. సాహిత్యంలో రసధ్వని సర్వోత్కృష్టమైనట్లే సంగీతంలోనూ రసానంద సంధాయియైన రాగం ధ్వని నాశ్రయించి రసికులకు చిత్తశుద్ధిని ప్రాప్తింపజేసి అలౌకికానంద సీమలలో పయనింపజేస్తోంది. ఈ రాగం స్థిరంగా ఉండక కొన్ని చోట్ల స్థాయువై, మరికొన్ని చోట్ల జలపాతంలా హఠాత్పతితమై, వేరొకచోట నదీ ప్రవాహంలా కొండలవెంట, రాళ్ళవెంట, నిమ్నోన్నతాల్లో ప్రవహణశీలమై చిత్ర విచిత్ర రీతుల్లో ఆరోహణావరోహణ క్రమయుత ప్రస్తారతతో వ్యభిచరిస్తుంది. ఆ నాద విన్యాసమే కాలవ్యవధితో, కాలాతిక్రమణంతో, కాలాకుంచనంతో తానే కాల స్వరూపమై శ్రోతకు కాల జ్ఞానాన్ని కలిగిస్తూనే కాలాతిక్రమణను మరిపింపజేస్తుంది. ఈ విధంగా సప్తస్వరాలూ ఆరంభదశ నుంచి క్షణక్షణం సాగిపోతూ కాలపటంలో శోభిత అణువణువునా వ్యాపించి, మనస్సునాక్రమించి రాగరంజితుడ్ని చేసి మంగళదాయిలై హితాన్ని, ప్రియాన్ని ఏకకాలంలో అనుసంధిస్తూ బ్రహ్మానంద సబ్రహ్మచారియైన రసానంద ప్రదాయిని అవుతోంది. ఈ సంగీత కళన్ని భ్వ(?) దాన్నే ఆరాధనా మార్గంగా స్వీకరించి దక్షిణాదిన సంగీత త్రిమూర్తులుగా సుప్రసిద్ధులైన త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి, నారాయణ తీర్థులవంటి ఎందరో మహనీయులు, ఉత్తరాదిన తాన్‌సేన్, జయదేవ ప్రభృతి ప్రజ్ఞాధురీణులూ వ్యక్తిగతంగా పరమపద ప్రాప్తినొందడమే కాక శాస్త్రాన్ని సైతం పరమ వైభవ స్థితికి గొనిపోయేరు. అయితే ఇంతటి శాస్త్రాన్ని పండిత లోకానికే పరిమితం చేయక పామరజన పరిధిలోనికి తీసికొనిరావడానికి తెలుగులో అన్నమయ్య, క్షేత్రయ్యలు, హిందీలో సూరదాస్ మీరాబాయిలు, వంగభాషలో చండీదాస్, మహారాష్ట్రభాషలో నామదేవ్, తుకారాంలు, కన్నడంలో కనకదాసు, మైథిలీభాషలో విద్యాపతి, తమిళంలో నాయనారులూ శ్రమించి

"స్వయం తీర్త్వా పరాం స్తారయేత్" అని తాము తరించి తోటివారిని తరింపజేసేరు.

ఇలా సంగీతం ఏదో పొద్దుపోకకో, జనరంజకత్వానికో ఉపయోగించే ప్రక్రియగా కాక ఆదికాలం నుంచీ అంటే ఋగ్వేదకాలంలోనే ఉషస్సు, మిత్ర, వరుణాది దేవతాస్తుతి తత్పరంగా ప్రారంభమై భరత, శార్ఙ్గదేవాది ఋషితుల్యుల చేతుల్లో రూపుదిద్దుకొని సర్వమానవాళికీ ఇహపర సంధాయకమై శోభిస్తోంది.

"నాట్యకళ"కి ఆద్యులు జగత్పితరులైన పార్వతీ పరమేశ్వరులే. శివుని తాండవం, పార్వతీదేవి లాస్యం నాట్యకళకు నాంది. అది ఏదో విశ్రాంతి జనకంగా అంటే relaxation కోసం ఆవిర్భవించింది కాక జగద్రక్షాకారకమైందని శివమహిమ్న స్తోత్రం తెలియజేస్తోంది. తత్స్తోత్ర కర్త మహీధరకవి అంటాడు.

"జగద్రక్షాయైత్వం నటసి ననువామైవ విభుతా" అని.

అంటే జగద్రక్షణ కార్యం 'లయ' సమన్వితమైన నాట్యాధీనమై ఉందని తాత్పర్యం. జడమైన స్థిరజగత్తు నుద్బోధించి, ఉజ్జీవితమొనర్చి ప్రాకృతిక, మానసిక శక్తుల నన్నిటినీ గతిమానమొనర్చి మహా చైతన్యభరితం చేసే మహోన్నత ప్రక్రియా విశేషమే నాట్యం. నటరాజతత్త్వం భారతీయులందరికీ ఉపాదేయమైంది. ఢక్కా నినాదం సృష్టికి, అభయ ముద్రాంకిత హస్తం స్థితికి, హస్తావలంబిత జ్వాల సంహారానికి, దక్షిణపాదం యోగానికి, వామపాదం భోగానికి సంకేతాలుగా తజ్ఞులు భావిస్తారు. ప్రాచీన ద్రావిడ వాఙ్మయం సైతం శివుని విలయ తాండవాన్ని "కొడుకొట్టి" అనీ, విజయాహ్లాద నృత్యాన్ని 'పాండురంగం' అనీ, బ్రహ్మ శిరోత్పాటన నృత్యాన్ని "కపాలి"గానూ పేర్కొంటోంది. సారస్వతం నిండా వీటి రహస్యార్థాలు వరకృతంగా ప్రస్తుతినొందేయి.

నాట్యకళకు పథారంగం అరిషడ్వర్గపాశంతో బంధంలో చిక్కిన మానవ హృదయం. నాట్యంలోనే సృష్టి స్థితి లయలు రూపొందేయి. నర్తకి మనోహరరూపం జీవిత మాధుర్యాన్ని, నాట్యగతి జీవితగమనానికి – అంటే స్థితికి నాట్యావసానం జీవుల భవపాశాన్ని సంహరిస్తోంది. నాట్యగమనంలో ఉద్విగ్నత పొందిన ప్రేక్షకుని మనస్సు నాట్యాంతంలో పరమ ప్రశాంతతను పొందుతోంది. ఇది రహస్యార్థ పూరితమైన సంప్రదాయం కనుకనే నాట్యాన్ని కుప్పిగంతులుగా కాక 'నాట్యవేదం'గా భారతీయులు సంభావించేరు. ఈ భావన వేదవాఙ్మయం మనకిచ్చిన కానుక. ఈ నాట్య విన్యాసాలే సాకార స్థిరరూపాలై శిల్ప చిత్రలేఖనాది కళారూపాల ఆవిర్భావానికి ఆసరాగా నిలిచేయి. మౌలికమైన ఈ దివ్యాద్భుత నృత్యం జరిగేది మాత్రం 'పద్మకోశ ప్రతీకాశ'మైన భక్తిరాగరంజితమైన భక్తుల మనోవాటికలో మాత్రమే. నృత్యం–మనసులోని 'భావం', ఆ లోపలి భావాన్ని పైకి తెచ్చే 'అనుభవం'–పరస్పరాధీనమైన అన్యోన్య సాపేక్షమైన ఈ 'ఆట' పరస్పర ప్రేరకాలు కూడా అవుతూ జీవితంలో వ్యక్తులనుక్షణం అనుభవించే 'క్రీడ కు దర్పణభూతాలౌతున్నాయి. ఇది భౌతికస్థాయిని దాటి ఆధ్యాత్మిక సీమలో అడుగిడినప్పుడు 'కళా' రూపాన్ని సంతరించుకుంటుంది.

ఋగ్వేద ఋక్కులలో శబ్దరూపంలో ప్రాచీన మొహెంజొదారో హరప్పా త్రవ్వకాల్లో శిథిలావశేషాలు నాట్యకళ ప్రాచీనతను చాటుతున్నాయి. సాహిత్యంలో శబ్దమాత్రపరమై సంగీతంలో రాగ లయాన్వితమై ఆంగికాభినయమేళకమై ఆ రెండిటినీ తనలో నింపుకొని నాట్యకళ సమన్వితంగాను సమాహారయుక్తంగానూ నిలిచింది. మరి దీని ప్రస్తావన, ప్రాశస్త్యం ఋగ్వేదంలో ఆరు, ఎనిమిది, పదవ మండలాల్లో పరమ మనోహరంగా వర్ణనకెక్కింది. పతంజలి కాలంనాటికి నాట్యం వృత్తిగా స్థిరపడినట్లు ఆధారాలు కనిపిస్తున్నాయి. భరతముని నాట్యశాస్త్రంలో దీనికి శాస్త్ర మర్యాద కలిగింది. ప్రాచీన తమిళ పండితుడు అదియారుక్కు నల్లార్ ఆనాటికే నామమాత్రావశేషాలైన నాట్య సంప్రదాయాలనెన్నిటినో పేర్కొనడం జరిగింది. అనాదిగా ఉంటూ శ్రుతి శిరస్సమంతమైన నాట్యకళా ప్రసక్తిని సాహిత్యబద్ధంచేసి శ్రీమంతం చేసిన ధీమంతుడు పదమూడో శతాబ్దికి చెందిన జాయపసేనాని తన 'నృత్త రత్నావళి' అనే బృహద్గ్రంథంలో నాటికి ఉపలబ్ధమైన మార్గ–దేశి నృత్తరీతులెన్నిటినో క్రోడీకరించి అజరామరమైన కీర్తినార్జించేరు. క్రీ.శ. 1270వ సంవత్సరం నాటి పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర, బసవ పురాణాలలో నృత్యకళ ప్రాశస్త్యం సమగ్రమైన దర్శనమిస్తోంది. ఈ శతాబ్దంలో నాట్యశాస్త్రం సహస్ర ముఖంగా వ్యాప్తినీ, దీప్తిని సంతరించుకోవడం కళ్ళారా చూస్తున్నాం. 13వ శతాబ్దికి చెందిన ప్రతాపరుద్రుని ఆస్థానకవి వీరభల్లటుని శిష్యుడు శృంగారశేఖర ప్రణీతమైన అభినయభూషణం ఆసక్తికరమైన ఎన్నో విషయాల్ని అందిస్తోంది. ఇక కూచిపూడి నాట్య సంప్రదాయానికి ఆద్యుడు ఆ కళాకారులకు ప్రాతఃస్మరణీయుడూ అయిన సిద్ధేంద్రయోగి నాట్యయోగంతో చరితార్థుడైన మహనీయుడు.

ప్రతాపరుద్రుని కాలంలోనే 'పేరిణి' అనే నాట్య విశేషానికి నాంది ప్రస్తావనలు జరిగేయి. దీనికి సౌరాష్ట్రదేశం జన్మభూమిగా చెబుతారు. భారతదేశంలో భిన్నభిన్న ప్రాంతాల్లో తత్తద్దేశవాసులైన కళాకారులు, మేధావుల కృషిఫలితంగా వివిధరూపాల సంతరించుకొని నాట్యకళ బహుజనాభిమానాన్నొందింది. కరణాంగహారాలు; చారి, రేచక పద్ధతులమీద ఆధారపడిన నియత రీతుల్లో రూపొందిన పద్ధతి "మార్గ" నృత్యంగా స్థిరపడింది. కాగా కళావేత్తలు తత్కాల సంప్రదాయ రీతుల ననుసరించి సాహిత్యం ఆధారంగా కథావివరణతో రూపొందిన సంప్రదాయ నాట్యరీతి "దేశి" అయింది. కచేరి ఆట భరతనాట్యమైతే భాగవతవాది దేశి నృత్యాలు. స్వరజతులు వర్ణాలు మార్గికి ప్రధానాలయితే భిన్న ఛందస్సులు, రగడలు, ద్విపదలయలు దేశిమార్గానికి చెందిన పేరిణి నృత్యానికి ఆధారాలు. సప్తస్వరాలు సంగీతానికి ఆధారమైనట్లే త–ది–తో–ం తాళానికి మూలం. భరతనాట్య శాస్త్రంలో 108 తాళరూపాలు దర్శనమిస్తాయి. వీటికాధారం ఎనిమిది స్థానాలు. నాట్యానికి మృదంగం జీవం. ఉత్తరాదిన తబలా. ఆటవికులనుండి అత్యంత నాగరికుల వరకు అందరికీ ఆనంద దాత్రియైన నాట్యశాస్త్రాన్ని చక్కగా అధ్యయనంచేసి అనుష్ఠించడం ఆధునిక నాట్యకళోపాసకుల అవశ్యకర్తవ్యం.



శ్రీమతి సుసర్ల (శౌంరి) శారదాపూర్ణ కి ఆగష్టు 27, 1997 న ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి వజ్రోత్సవ స్నాతక సమావేశంలో "తాళ్ళపాక అన్నమాచార్యుని సంగీత నృత్య కళాభిజ్ఞత" అన్న ఆచార్య శ్రీమతి కోలవెన్ను మలయవాసిని పర్యవేక్షణలో పరిశోధించిన సిద్ధాంత వ్యాసానికి తెలుగులో డాక్టరేట్ పట్టాను సమర్పించారు. చికాగోనగరంలో నివసిస్తూ పది సంవత్సరాలు నిరంతరంగా పరిశోధన సలిపి ఈ పట్టా పుచ్చుకొన్నారంటే ఆవిడ పట్టుదల, కార్యదీక్ష, సాహిత్యపిపాస మరువదగనివి. అభినందించతగినవి.

"అన్నమాచార్యుల సంకీర్తనలు శృంగార రస ప్రధానమైనవి, సంగీత సాహిత్య నృత్య యుక్తాలు కనుక వారి సంకీర్తనలలో నాయికలూ, సంగీత, నృత్యాంశాలను, అధ్యయనం చేయడం యుక్తమని ఈ పరిశోధనా వ్యాసానికి వీటినే ముఖ్యాంశంగా స్వీకరించడం జరిగింది. తాళ్ళపాక అన్నమాచార్యుని సంగీత నృత్య కళాభిజ్ఞతను పైన ప్రకరణాలుగా విభజించి సోదాహరణంగా వివరించి నా శక్తిమేరకు విశ్లేషించడం జరిగింది. ఇది ఆంధ్రులలో అన్నమాచార్య సంకీర్తనలపట్ల అభిరుచిని ఏ మేరకు కలిగించినా, నా ఈ కృషి ఫలించినట్లే" అన్నారు శారదగారు. బహువిధాలుగా ఉపయోగపడే ఈ సిద్ధాంత వ్యాసాన్ని పుస్తకరూపంగా ప్రచురించవలెనని వారి ఆశయం. పలువురి సాయం ఎంతైనా అవసరం. స్వీకరణకు సిద్ధమే.

ఆవిడ తల్లిదండ్రులు సుసర్ల గోపాలశాస్త్రి, సీతాదేవి దంపతులు, ఆవిడ భర్త డాక్టర్ శ్రీరామ్, కూమార్తెలు, నృత్యకళాకారిణిలు చిరంజీవులు సిరి, సీతలు ఈ కార్యసాధనకు ఎంతో దోహదం చేశారు. వారు శౌంరి ఫౌండేషన్ స్థాపించి సంగీత, నృత్య కళాకారులను సన్మానించడం, వారి పర్యటనలను అమెరికాలో ఏర్పాటు చేశారు, చేస్తున్నారు. కళాసరస్వతికి వారు ఒనరిస్తున్న సేవ అనుపమానం. మన తె.క.స. శాశ్వత సభ్యులయిన వీరికి, వీరి కుటుంబసభ్యులకు తెలుగు కళా సమితి అభినందనలను తెలుపుతున్నది.

# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# VIJAYA CORALS

CORALS/PINK CORALS,JADES,PEARLS

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
(718) 523-4022

# The Advantages of Professional Money Management

*Investment Consulting Services*

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's **Investment Consulting Services**. Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

*VIJAY GAVINI*
*Account Executive, Investments*

*(800) 347-5018* *DEAN WITTER*

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

# Year 2001 and Beyond

Kanti Ponangi, Ewing, NJ

I would like to offer these thoughts to help to identify the TFAS needs for 2001 and beyond. Family, employment or other reasons could make it impossible for adults interested in pursuing college education. Distance Education Programs provide adults with a second chance at a college education, reach those disadvantaged by limited time, distance or physical disability and update the knowledge base of workers at their places of employment.

Thirty years ago Distance Educationwas looked down. Research comparing Distance Educationto traditional face-to-face instruction indicates that teaching and studying at a distance can be as effective as traditional instruction.

Distance Educationor Independent Learning uses course materials to provide flexibility to individual students to choose the time, place and pace of study. In addition, thesePrograms are cost-effective.

Before signing up in a Distance Education Programs, one should investigate the value of the education one expects to get. Dr. John Bear, an expert in evaluating Distance EducationPrograms for over twenty years, has a reference book on college degrees by mail and a web site at: http://www.degree.net.

Thomas Edison State College, located in New Jersey, offers undergraduate program in various areas, and has an MSM program. The college, accredited by the same organization that accredits Princeton and Rutgers universities, has partnership agreements with various corporations in New Jersey, for example, AT&T and Lucent Technologies. Many other employers offer tuition reimbursement benefit. You can reach the college at (609) 984-1150 or visit the web site at : http://www.tesc.edu.

# Indian Student Tops GMAT

A 24-yearold Indian student of engineering physics has become the fourth person in the world to score a full 800 makrs - the maximum possible - in the Graduate Management Association Tests (GMAT).

The feat was achieved by Ahraham Thomas, a final year B.Tech student at the IIT in Mumbai. Before him, former World Bank President, Robert McNamara and two other Indan students - an IIT graduate from Chennai,Shankar Balakrishnan and University of Bombay graduate Janesh Murjani had notched a similar achievement.

-from News Dispatches

TFAS congratulates Abraham on his achievement.

# Divine Agenda

"Arise and Awake, Stop not till you reach your goal"
- from Katopanishath

Now, this is the time for our saits, sages and seers and all right thinking Indians to start a movement against BLASPHEMY.

1. We should stop commercialisation of Almighty and criminalisation of Art and Culture.

2. Reverend saints hould bring pressure on TTD to stop laddu sales. Recently, TTD mechanised laddu production to face the rush and producing millions of laddus.

3. No film theatre or production company should be named after God as they are producing and exhibiting vulgar, commercial and violent films.

4. The name, "Venkateswara Wine Shop" is nothing but an irony and a paradox. Meat, Wine and Shoe shops should not be allowed to have divine names. Recently Indians succeeded in this compaign in Britain.

5. Atheists are not allowed to have divine names like nageswara, Sathyanarayana, Padmavathi etc.

6. Sometime back Telugu Film makers have produced a movie n which 'Stealing Srivari Vajra Kireetam" is the central theme. Recently, in another commercial movie, Annamayya is depicted as a street fighter. Divine mother Parvathi and Lakshmi are picturised in sexy costumes. It comes under BLASPHEMY.

7. Thyagaraja and Annamayya are poor saint singers, who dedicated their music to the Lord. But nowadays our so called music pandits and singers in Mumbai, Chennai and Hyderabad mint money on Divine music. No cultural organisation, Government and Educational Institutions should encourage such business men/woment. In some movies, TV serials and stage plays, they insult temple priests, purohits and idol worship in a humiliating manner. Audience should see that such pictures will not get openings even on first day at theatres.

8. Atheists should not be allowed to enter into temples and work as members of Board of Trustess.

9. Temple money should be spent only for Vedic and religious propagation, not for drainage schemes, airports and running non-religious colleges.

My dear people, Arise and Awake and Stop not till reach your goal.
**- Prof. Mudigonda Siva Prasad. 2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, AP, India. P: (040) 761 4668.**

(Opinions expressed are that of the author only............Editor)

# హైదరాబాదు లేఖ – డిసెంబరు 1997

కేంద్రంలోని సంక్షోభంలో భారత దేశ ఆర్థికవ్యవస్థ బాగా దెబ్బతిన్నది. ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా రంగరాజన్ ను నియమించారు. గుజరాత్‌లో నాయకత్వం మార్పు జరిగింది. సీతారాం కేసరి "మమత బెనర్జీ నా కూతురులాంటిది" అని అంటుంటే "ఈ ముసలి పందికొక్కు నాకు తండ్రి కావడమేమిటి? ఈయనను పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలి" అంటున్నది. మమత "తృణమూల కాంగ్రెస్" అనే సంస్థ ప్రారంభించింది. దేవుడు (బాలకృష్ణ), రక్షకుడు (నాగార్జున), ఎన్‌కౌంటర్ (కృష్ణ) వంటి చిత్రాలకు ఆదరణ లేకపోవటంతో తెలుగు చలన చిత్ర పరిశ్రమ సంక్షోభంలో పడింది. దాసరి నారాయణ రావు "రౌడి దర్బార్" ఫ్లాప్ కావడంతో ఆయన రాజకీయ జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఫిలింతార విజయశాంతి, బి.జె.పి. లోకి చేరడానికి రంగం సిద్ధమయింది. నక్సలైట్ల మందు పాతరలకు మెదక్ పోలీసు అధికారులు ఆహుతి అయినారు. అమెరికన్ కన్సొలేట్‌లో పదేండ్ల వీసా ఇవ్వడానికి ఏర్పాట్లు జరిగాయి. కల్పనా చావ్లా (హర్యానా) అమెరికన్ అంతరిక్ష నౌక నుండి వెళ్ళిన తొలి మహిళావ్యోమగామి అయింది. డాలరు విలువ ముప్పై ఎనిమిది రూపాయలకు చేరుకుంది. సికిందరాబాదుకు చెందిన డయానా విశ్వసుందరిగా ఎంపిక అయింది. అయ్యప్ప దీక్షలతోపాటు శ్రీశైలంలో శివదీక్షలు ప్రారంభమయినాయి. భక్తుల సంఖ్య లక్షలలో ఉంది.

వంశీ ఆర్ట్ ఇంటర్‌నేషనల్ వారు వెగేష్న పద్మావతి స్కూలులోని వికలాంగులైన విద్యార్థులచేత నవంబరు బాలల దినోత్సవంనాడు శ్రీ కృష్ణరాయబారం ప్రదర్శించడం ముదావహం. హైదాబాదు పొలిమేరలలో ఒక భవన సముదాయానికి కూడా శంఖుస్థాపన చేశారు. కిన్నెర నర్తకి శ్రీమతి ఉషాగాయత్రి శిష్యురాలు నోరి శారద, ప్రేరణ శివతాండవ నర్తకుడు విఠల్ వంటి వారితో కూడిన సాంస్కృతిక బృందం మారిషస్ రెండువారాలు సందర్శించి వచ్చింది. స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని 'జాగృతి' వారపత్రిక జాతీయోద్యమ కాలంలో తెలుగు సాహిత్యం పాత్ర అనే అంశం పై పెద్ద సావనీర్ దీపావళికి విడుదలచేసింది. దీపావళికి కోస్తా ప్రాంతంలో తుఫాను వచ్చి తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు చంద్రబాబుకు వ్యతిరేకంగా రాయలసీమలోని కాంగ్రెసు గ్రూపులన్నీ ఏకమైనాయి. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బి.జె.పి. బలపరుస్తుండగా ఉభయ కమ్యూనిష్టు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. మధ్యప్రదేశ్, బెంగాల్, ఉత్తరప్రదేశ్ వంటి చాలాచోట్ల కాంగ్రెసు పార్టీ చీలిపోయి చిన్నచిన్న గ్రూపులు ఏర్పడ్డాయి. హైదరాబాదులో ఏర్పాటుచేసిన 46 దేశాల సుందరాంగుల పోటీ రసాభాసగా మారింది. ప్రజల ఉద్యమం వల్ల పోటీలు రద్దు అయినాయి. "అన్నమయ్య" చిత్రానికి చారిత్రక ప్రామాణ్యం లేకపోవటం పెద్ద వివాదంగా మారింది. బాలల అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరిగింది. తెలుగులో బాలల రామాయణం, లిటిల్ సోల్జర్స్ అనే రెండు చిత్రాలు మాత్రమే పాల్గొన్నాయి. రామోజీరావు, దాసరి నారాయణ రావుల వివాదం తీవ్రస్థాయికి చేరింది. కృష్ణా పత్రిక సంపాదకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు తీవ్రమైన రోడ్డుప్రమాదంలో బలమైన గాయాలు తగిలి, భగవదనుగ్రహం వల్ల బయటపడ గలిగారు. విద్యార్థుల ఆందోళనతో నాగార్జున యూనివర్సిటీ కొంతకాలం మూతపడింది. వి.సి. వంటి యూనివర్సిటీ అధికారులు రాజీనామాలు చేశారు. మద్రాసులో రాజా–లక్ష్మీ అవార్డుల కార్యక్రమం జరిగింది. గురుదేవులు శ్రీ శివానంద మూర్తిగారు వచ్చి ఆశీస్సులు అందించారు. స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలలో భాగంగా ఒక సంచార రైలు ప్రదర్శనను దేశమంతా తిప్పుతున్నారు. నవంబరులో అది ఆంధ్రప్రదేశ్ సంచరించింది.

ప్రముఖ డి.ఎం.కె. నాయకుడు కేంద్రమంత్రి సోము, చిత్రనటి పద్మప్రియ పోయారు. రామానాయుడు స్టూడియో సమీపంలో జరిగిన బాంబు ప్రేలుడులో దాదాపు ముప్పైమంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీలో జరిగిన బస్సు ప్రమాదంలో ముప్పైమంది పిల్లలు యమునానదిలో పడి మరణించారు. ప్రముఖ గాయని ఎం.ఎస్. సుబ్బులక్ష్మి భర్త సదాశివం మరణించారు.

అబ్దుల్ కలాం "భారత రత్న" బిరుదంతో సత్కరింపబడ్డారు. హైదరాబాదు యూనివర్సిటీ వి.సి. గా రొమిలా థాపర్ నియుక్తులైనారు.

## జనవరి – 1998

లోక్‌సభ రద్దు అయింది. మార్చి మొదటి వారంలో మళ్ళీ ఎన్నికలు. ఈసారి కూడా "త్రిశంకు" (హంగ్ ) పార్లమెంటు ఏర్పడబోతున్నట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి. ఎన్నికల వ్యయం, 800 కోట్ల రూపాయలు దాటవచ్చు. స్వతంత్ర భారత స్వర్ణోత్సవ సంవత్సరంలో రాజకీయవేత్తల దురాశకు దేశ ఆర్థికస్థితి బలి అయిపోయింది. డాలరు ఖరీదు నలభై రూపాయలు.

కోయంబత్తూరులో జరిగిన మత కలహాలలో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. జైన్ కమీషన్, రాజీవ్ హత్యాకాండపై సమర్పించిన నివేదికలో హత్యకు దోషులు డి.ఎం.కె. వారేనని నిర్ధారించింది. దీనివల్ల నేపాల్, శ్రీలంకలతో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. " తమిళులందరూ దేశద్రోహులే" అన్నట్లు జైన్ నివేదిక పేర్కొనడం విచారకరం. 'ది వీక్', 'ఎక్స్‌ప్రెస్' లలో వచ్చిన సర్వేల ప్రకారం బి.జె.పి. తన మిత్ర పక్షాలతో కలిసి మొత్తం రెండువందల నలభై సీట్లు గెలుచుకోబోతున్నది. యు.ఎఫ్ ( అంటే తెలుగుదేశం, డి.ఎం.కె. వంటి ప్రాంతీయ పార్టీలు, వామపక్షాలు కలిసి) నూట అరవై సీట్లు సంపాదించబోతున్నారు. కాంగ్రెసు సంఖ్య నూరు దాటేట్టు లేదు. మిగిలినవి ఇండి పెండెంట్లు గెలుచుకోబోతున్నారు. ఉత్తరాది, దక్షిణాది సినీతారలంతా రాజకీయ రంగంలో అభ్యర్థులుగా, ప్రచారకులుగా దిగారు. జగన్నాథ మిశ్రా, మమతా బెనర్జీ, కృష్ణాసాహి, బంగారప్ప, నాదెండ్ల భాస్కరరావు వంటి వారంతా కొత్త కొత్త పార్టీలు స్థాపిస్తున్నారు.

కంచి కామకోటి స్వామి శ్రీ జయేంద్ర సరస్వతి హైదరాబాదులో అనేక ధార్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఆంధ్ర సారస్వత పరిషత్‌లో 'కవితా శంఖారవ' సదస్సు జరిగింది. సి. నారాయణ రెడ్డి గారు దీనికి నేతృత్వం వహించారు. ప్రొఫెసర్ ఎల్లూరి శివారెడ్డి కార్య నిర్వహణ బాధ్యత స్వీకరించి విజయవంతంగా జరిపారు.

ప్రముఖ ఆంగ్ల పత్రిక ఆంధ్రప్రదేశ్ టైమ్స్ ఆర్థికంగా దివాలా తీసింది. పక్ష పత్రిక ఇండియా టుడే–వారపత్రిక గా మారింది. డిసెంబరులో కురిసిన అకాల వర్షాలకు నెల్లూరు ప్రకాశం జిల్లాలు జలమయమై జననష్టం, ఆస్తినష్టం జరిగింది.

సినీ నటుడు గిరిబాబు, విజయశాంతి, ప్రసాదబాబు, శివకృష్ణ, పేకేటి శివరాం, బి.జె.పి.లో చేరారు. దాసరి నారాయణ రావు "తెలుగు తల్లి పార్టీ" పెట్టారు. దీనివల్ల కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీల వోట్లను గణనీయంగా చీల్చబోతున్నారు. నాగఫణి శర్మ గారి ద్విసహస్ర అవధానం నెల రోజుల పాటు ప్రభుత్వ ప్రోత్సాహంతో

జరిగింది. తిరుపతి లడ్డూ ధర మళ్ళీ వివాదంగా మారింది. ఎక్కువ ధరకు ఎక్కువ లడ్డూలు ఇచ్చే పథకం ప్రారంభమైంది. డిమాండ్ పెరగడంతో లడ్డూలను యంత్రాలతో చేస్తున్నారు.

ఇటీవల నగరంలో జరిగిన కార్యక్రమాలలో 'హర విలాసం' కూచిపూడి యక్షగానం బగా ఆకట్టుకుంది. వెంపటి చినసత్యం గారి సేవలు అమోఘం. అప్పాజోస్యుల-విష్ణుభట్ల ఫౌండేషన్ వారు ఈసారి రాజమండ్రిలో సభలు నిర్వహించి శ్రీ నండూరి రామమోహనరావు గారికి లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ ఎవార్డు ఇచ్చారు.

శ్రీలంకలోని మారణహోమంలో తమిళులు, సైనికులు వందలాది మంది హతులవుతున్నారు. బీహారులో భూస్వాములకూ-కమ్యూనిష్టులకు మధ్య జరిగిన ఘర్షణలలో 60 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రముఖ రచయిత్రి లత, జ్ఞానపీఠ గ్రహీత శివరామ్ కారంత్, కన్నుమూశారు. ప్రముఖ రచయిత ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ జె. బాపురెడ్డి ఒక పరీక్షలో కాపీ చేస్తూ పట్టుబడ్డాడు. స్వాతంత్ర్య సమర యోధుడు పి.తిరుమల రావు పోయారు.

1996 సంవత్సరానికి ఫిలిం ఎవార్డులు ప్రకటించారు. 'పవిత్ర బంధం' చిత్రం ప్రథమ బహుమతి, 'లిటిల్ సోల్జర్స్' ద్వితీయ బహుమతి గెలుచుకున్నాయి. 'మృత్యుదాత' అనే హిందీ సినిమా కోట్లు ఖర్చుపెట్టి తీశారు. ఫెయిల్ అయింది. దీనతో అమితాబ్ బచ్చన్ ఫిలిం జీవితం ప్రశ్నార్థకంగా మారింది. సంస్కృత భారతి అనే సంస్థ "సంస్కృత సంభాషణా శిబిరం" (స్పోకెన్ సంస్కృత్) 'మానస గంగోత్రి' లో నిర్వహించింది. మాతృభాషలో వలెనే సంస్కృతంలో కూడా తేలికగా మాట్లాడవచ్చునని ఈ ఉద్యమం నిరూపించింది-దీనికి నాయకుడు కృష్ణశాస్త్రి.

అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. మిగిలిన ఎన్నికల విశేషాలతో వచ్చేనెల కలుసుకుందాం. అందాకా సెలవు. ప్రేమతో..

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివ ప్రసాద్, 2-2-647/132-బి, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు-500013, ఎ.పి.

## భావన-భారతి

(కవిరాజవిరాజితము)

కరమున వీణను కమ్మగ మీటుచు కన్నుల వెన్నెల కాంతులతో
సురమునులందరు స్తోత్రము జేయుచు చూడగ నాదివి చోద్యముగా
సరసకు జేర్చుచు సంగతమొప్పగ చల్లని దీవన జల్లులతో
పరమ దయామయి భారతి నాకిట పద్యము రాల్చును పండుగగా.

చిరుచిరునవ్వుల జిమ్ముచునెప్పుడు చిన్మయమూర్తిగ చిత్తములో
కరుణను జూపుచు కాయుచునుండును కైతల రాల్చుచు కానుకగా
చిరినొకదానిని చేతికియిచ్చుచు చీరను కాన్కగ చేసెదలే
సరసవినోదిని శారదకీయెడ సల్పుచునేనిట సన్నుతులన్.

వనరుహలోచని వారిజవాసిని వాక్కులనీయగ వర్షముగా
మనమున నిల్పుచు మంజులభాషికి మాలల నల్లుచు మాటలతో
వినతులజేసెద విద్యలరాణికి వీణను మీటుచు వేగముగా
కనులకు ముందట కల్కికి జూపగ కాంతుల రూపము కంజములో.

– సుప్రభ
**Morristown, NJ**

## సారస్వతసమూహం - డిసెంబరు నెల

డిసెంబరు 13, 1997 నాడు కొచ్చెర్లకోట జనని, కృష్ణ గార్ల ఇంటిలో సారస్వత సమూహం సమావేశం జరిగింది. శ్రీ భావరాజు మూర్తి 'పాపం' అన్న ఊతపదం వస్తువుగా తీసుకొని తమ సహజ లలితశైలిలో ఒక వ్యాసం చదివారు. శ్రీమతి రాధికాశాస్త్రి కాళిదాసు వ్రాసిన 'శకుంతల', 'మాళవికాఘ్నిమిత్రం' మీద చక్కని విమర్శక వ్యాసం చదివారు. శ్రీమతి జనని 'పాతికేళ్ళలో పరిణామం - ప్రవాసాంధ్రుని పరితాపం' అన్న విశాల శీర్షిక క్రింద తమ ఇటీవలి అనుభవాలను వ్యాసరూపంగానూ, ఆశువుగానూ తెలియజేశారు. శ్రీ కలశపూడి శ్రీనివాసరావు ఆదూరి సత్యవతీదేవి, మెహెజబీన్ వ్రాసిన కవితలు కొన్ని వినిపించి పర్యావరణమీద వారికి గల దృష్టిని తెలియజేశారు. శ్రీ వేమూరి వేంకటరామనాథం 'ఒకటే అయినా' అన్న గేయంలో వయస్సులో పిన్న, పెద్దల మనస్థితులను ధ్వనింపచేసారు. శ్రీ కిడాంబి రఘునాథ్ మేనెలలో అట్లాంటాలో జరుగబోయే ప్రప్రథమ తెలుగు సారస్వత సమావేశం గురించి ముచ్చటించారు. శ్రీమతి సుప్రభ వివిధ శీర్షికల క్రింద తాను వ్రాసిన వృత్తపద్యాలు చదివారు. శ్రీ ఒరుగంటి కృష్ణ 'ఎలాంటి కోడలు' అన్న హాస్యపూరిత గల్పిక, శ్రీ అనంత సుధాకర్ 'స్నేహం' యొక్క ఉత్తమత్వం తెలిపే గేయం చదివారు. శ్రీ పి.యస్.రావు 'మెదడు మేప్' శీర్షిక క్రింద కొన్ని ఆలోచనలను ఉత్సాహంతో ఉల్లాసకరంగా వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన ప్రముఖ రచయిత శ్రీ బుడ్డిగ సుబ్బరాయన్ తమ బాలల విజ్ఞాన సర్వస్వం, సురభి బాలశిక్ష మొదలైన గ్రంథాలను పరిచయం చేసారు. శ్రీ కాశీనాథుని మహేశ్వరప్రసాద్ మాఘకవి మీద గంభీరోపన్యాసం చేస్తూ, ఆ కవిశేఖరుని శ్లోకాలలో గల అర్థ వైశిష్ట్యం, అక్షరాల కలయికలో గణిత ప్రజ్ఞ ప్రదర్శకమైన నిరుపమాన కౌశల్యం విశదీకరించారు.

జననీ, కృష్ణ ఏర్పాటు చేసిన విందుభోజనం సభానంతరం అందరూ ఆనందించారు. 1997లో ఈ సభ చివరిది. క్రమక్రమంగా రచయితల ఆసక్తియేగాక, కొందరి రచనాశక్తి కూడా స్ఫుటంగా వృద్ధిచెందుతున్నది. ఇది మనందరకూ తెలుగు కళా సమితికి సంతోషం కలిగించే పరిణామం....

.... వేమూరి వేంకట రామనాథం.
Piscataway, NJ



# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

- LOW COST LEVEL PREMIUM TERM
- NO COST PERMANENT INSURANCE
- SHORT PAY LIFE
- SECOND TO DIE INSURANCES
- DISABILITY INCOME
- EDUCATIONAL PLANS
- OVERHEAD EXP. PLANS
- FIXED ANNUITIES
- VARIABLE ANNUITIES
- PENSION PLANS
- IRA & KEOGH PLANS
- PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level | | 20 yr. Level | |
|---|---|---|---|---|
| | **Male** | **Female** | **Male** | **Female** |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. | | Yrs. Payable | | 20 yrs. | | Cash Value Age 65 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

**Northwestern Mutual Life®**

The Quiet Company

**DAWN TO DUSK: A Review**

Dr. Lakshmi Bandlamudi

Writing and reflecting on one's life story is not an easy task. Autobiographical narratives present unique problems; what has been experienced must be consciously perceived and carefully narrated. The subject is simultaneously the author and the hero. It requires quite a bit of honesty about ourselves and the world around us. The biographer's task is relatively simple; he constructs the profile of his hero and as such inserts his voice. A biographer can easily praise and censure his subject with greater freedom and distance. Whereas writing autobiography is challenging, awkward and perhaps even frightening to bare one's soul to a larger evaluating audience. The problems are often contradictory - if you speak about your accomplishments it could be read as being boastful and if you don't it could be interpreted as being self effacing. False modesty can translate into false consciousness. Therefore, good autobiographical narratives must be balanced at every level; both objective and subjective, honest and yet subtle, it must be about self and significant others in your life and about personal anecdotes and crucial historical events. Historians, in particular see personal reflections as authentic historical documents. The evolving individual and the changing world are tightly intertwined. Writing personal memoirs has not been as popular in India as in the west. There are several reasons for this trend and the most significant one is the *psychology of colonialism*, in which the self is defined by the categories of the colonizer. Therefore reclaiming and redefining one's soul is the first step towards personal reflections. To see the end of British imperialistic rule and the birth of a nation and subsequent tumultuous decades through the eyes of a prominent individual who has played a key role in these historical events would then be a special treat. This unique gift of reflections on personal life and public events comes from Prof. V.V.Ramanadham.

The book entitled **Reflections on Public Enterprise and Privatization: Dawn to Dusk** (1996) published by Vikas Publishing House Pvt. Ltd., New Delhi is a very modest and yet an honest account of an illustrious life that has witnessed and participated in

several historical events. As we approach the new millennium, we need to take stock of our past, specific to our regional locale, our nation and the world at large, especially in the light of recent changes towards globalization. Prof. Ramanadham, hailing from Challapalli in Krishna District has covered quite a "distance" in his life - both spatially and temporally, being at the forefront of important events at regional, national and international levels, over a significant period. The projects he has undertaken as an economist range from road transportation in the newly formed state of Andhra Pradesh, to surveying economic conditions nationwide and reporting the dismal condition to Pundit Jawaharlal Nehru, to forming networks on privatization and implementing programs for the United Nations. His memoirs chronicle many events beginning from the colonial period and then the resistance and revolt against the British Raj, the independence, and subsequent gloomy economic period and the slow revival to recent global developments like the downfall of communism and the new market economy in Post - Communist nations. Prof. Ramanadham offers the reader glimpses of all these changes through his private life and his very public involvement.

The book must not be read as a tale of his personal life, although there are few brief episodes, especially at the beginning and towards the end. The brevity of the narrative on his private life, however is compensated by its intensity. It is at the beginning and in the end that one hears the "Poet Ramanadham Garu". The poetic narration begins with his early childhood experiences in an economically modest, but in an intellectually rich environment. He painfully regrets his early indifference to Sanskrit education. Prof. Ramanadham is a perpetual student and throughout his book he fondly recollects his influential teachers - right from his Telugu teacher in high school, Devineni Surayya, to his college professors Vissa Appa Rao and M. Venkatarangayya, to his mentors Prof. Plant and Prof. Coase at London School of Economics. There is an important lesson that one can learn from Prof. Ramanadham's relationships with his teachers - willingness to learn, take criticism in a constructive manner and struggle with ideas, whether it be in the literary realm or on the economic sphere. I would in

particular recommend the youngsters to read the book so that they may take an excursion into the past and understand social relations, especially student teacher relationship that prevailed at that time. In addition to the glimpse into the past there is an important lesson - a persistence in vision despite bureaucratic indifference.

I was very much struck by Prof. Ramanadham's engagement with two seemingly disparate subject matters - one the free flowing world of literati and the other, the restricted and bureaucratic world of economy and government. Prof. Ramanadham however shows the same kind of passion towards art, academe and government. Every project he undertook he saw it as yet another learning experience. The ease with which he moves in these multiple worlds deserves special merit, and perhaps herein lies the secret to creative thinking.

Prof. Ramanadham reflects in his last chapter on *Dusk* that life is never linear and logical; it is full of curves and zigzags and that is why one must always be willing to learn from surprising twists in life, and he concludes the book with the thought that while physical aging is ineluctable, intellectual inertia can be avoided and this lesson would be priceless to any reader.

Reviewed by

Dr. Lakshmi Bandlamudi
Associate Professor
City University of New York

## REFLECTIONS ON PUBLIC ENTERPRISE AND PRIVATISATION

### Dawn to Dusk

### V V RAMANADHAM

V.V. RAMANADHAM is currently coordinator of the Inter-regional Network on Privatisation, United Nations Development Programme (UNDP).

He was educated at Andhra University and the London School of Economics (LSE). He has been Professor and Dean of the Faculty of Commerce, Osmania University, Founder-Director of the Institute of Public Enterprise, Adviser on Public Enterprise at the United Nations, New York, an international technical consultant on Public Enterprise and Privatisation, a visiting academic at many universities including Harvard, Pittsburgh, London and Oxford.

He has written a number of books on Transport, Public Enterprise and Privatisation. He has also penned a number of literary works in Telugu, and directed many operas.

An autobiographical work, this book encapsulates the long life and distinguished career of Professor V.V. Ramanadham, from his birth in an obscure Andhra village to his present position as an international expert on public enterprise and privatisation.

Studded with personal anecdotes and perceptive insights, the work contains a wealth of thought provoking discussion on development, and the role of the United Nations, with which Prof. Ramanadham has been associated for over 25 years in promoting it. With his long experience at universities within India and abroad, his close involvement in UN missions offering advice to developing countries on public enterprise and privatisation, the author is uniquely placed to analyse current trends in these subjects.

The book is notable, not so much for its chronology, as for the professional, cultural and human content of a life oriented to achievement.

# శ్రీ రాజా – లక్ష్మీ ఫౌండేషన్ – 20వ అవార్డుల ప్రదానోత్సవం

– దూసి ధర్మారావు, విశాఖపట్టణం, India.

శ్రీ రాజా–లక్ష్మీ ఫౌండేషన్ వారి 20వ అవార్డుల ప్రదానోత్సవం 11–19–97 నాడు చెన్నై రాణి సీతయ్య కళాప్రాంగణంలో వైభవంగా జరిగింది. మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి.వి.రమణయ్య రాజా 70వ జన్మదినోత్సవం కావడం వల్లనూ, 20వ అవార్డుల పండుగ కావడం వల్లనూ, భారత స్వర్ణోత్సవాలు జరుగుతున్న సంవత్సరం కావడం వల్లనూ ఈసారి అవార్డుల ఉత్సవంలో అనేక విశిష్టతలు చోటు చేసుకున్నాయి.

ఎన్నాళ్ళకు చెన్నైలో: గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ అవార్డుల ఉత్సవం మదరాసులో కాకుండా విశాఖ, హైదరాబాదు నగరాలలో జరిగింది. కొంత విరామం తర్వాత మళ్ళీ చెన్నైలో ఈ పండుగ జరగడం ఒక ప్రత్యేకత.

"మదరాసులో అభిమానులైన ఆంధ్రులమంతా ఒకేచోట కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకోవడం గత నాలుగేళ్ళుగా అరుదైపోయింది. రాజా ఈ పండుగ చెన్నైలో చేయడంవలన మనసులు కలబోసుకోవడం సాధ్యపడింది" అని ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటూ రాజాగారింట్లో ప్రముఖ సినీనటుడు రావి కొండలరావు వ్యాఖ్యానించారు. చెన్నై వాసుల మనసులోని మాట వారినోట విన్నాం.

ఆంధ్రుల అమెరికాల వారధి: శ్రీ రాజా–లక్ష్మీ అవార్డు గ్రహీత, అమెరికా 'తెలుగు కళాసమితి' కి చెందిన డా.కె.వి.రావు, జ్యోతి రావు దంపతుల రెండువేల డాలర్ల పురస్కారానికి అర్హులౌతారు. వారిని ఆహ్వానించడానికి ప్రతియేటా తె.క.స. ప్రతినిధి న్యూజెర్సీ నుండి వచ్చి ఈ సభలో పాల్గొనడం ఆనవాయితీ. ఈ సంవత్సరం శ్రీ పోలేపల్లి శంకరరావు ఆ పనిమీద అమెరికానుండి వచ్చారు.

శ్రీ రాజా–లక్ష్మీ సాహిత్య పురస్కారం పొందినవారికి అమెరికా ఆంధ్రులు ఏటేటా మూడు వ్యక్తిగత పురస్కారాలు పంపించడం జరుగుతూ ఉండేది. కాని ఈ సంవత్సరం మాన్–మాప్ అవార్డు ఇవ్వడానికి డా.ఎమ్.డి.ఎన్. రావు వచ్చారు. డా.జనని, డా. కృష్ణ కొచ్చెర్లకోట స్వయంగా వచ్చి తమ అవార్డును అందించారు.

న్యూజెర్సీ 'తెలుగు జ్యోతి' సంపాదకులు డా.కిడాంబి రఘునాథ్ రాజాకు ఆప్తమిత్రులు. ఆస్ట్రేలియా సింగపూర్‌ల మీదుగా ఇండియా చేరుకుని అవార్డుల సభాకార్యక్రమాన్ని తమ తేటతెలుగు మాటలతో వ్యాఖ్యానం చెప్పి రక్తి కట్టించారు.

డా.జనని ఇటీవలి 'గీతాంజలి' సీరియల్ లో ప్రజాదరణ పొందినందున ఆమె రాక అందరికీ ఆనందం కలిగించింది. డా. కృష్ణ న్యూజెర్సీలో తమ ఇంట్లో నెలనెలా జరుగుతున్న సారస్వత సమూహం గురించి వివరిస్తూ అతిథులను అలరించారు. అలాగే డా.ఎమ్.డి.ఎన్. రావు, వింజమూరి సుజాత మొదలైన అమెరికాంధ్రులు వచ్చి సభాప్రాంగణంలోనూ, రాజా ఇచ్చిన విందులోనూ సంబరంగా పాల్గొనడం జన్మదినోత్సవానికి అంతర్జాతీయ పరిమళం సంతరించింది. ఈ వింత వాతావరణానికి అబ్బురపడిన కొందరు మిత్రులు 'శ్రీ రాజా–లక్ష్మీ' అవార్డు 'ఆంధ్రదేశానికీ అమెరికాకు నిర్మించిన వారధి' అంటూ మురిసిపోయారు.

వానజల్లు : గత మూడున్నర దశాబ్దాలుగా, రాజా ఆప్తమిత్రులుగా, రాజా స్నేహామృతంతో తడిసి, తనిసిన ప్రముఖ రచయిత ఇచ్ఛాపురపు జగన్నాథరావు. తన 'వానజల్లు' కథల సంపుటాన్ని 70వ జన్మదిన కానుకగా రాజాకు అంకితం ఇచ్చారు.

" రాజా పేరుతో అందరికీ తెలిసిన శ్రీ పి.వి. రమణయ్య నాకు మిత్రుడికన్నా, ప్రాణమిత్రుడికన్నా, ఆప్తుడికన్నా గొప్పవాడు. మా స్నేహం మాటలతో వర్ణించేది కాదు. అది అనుభవాలకే గాని ఆలోచనలకు అందేదికాదు. నాకు అత్యుత్తమమైన స్నేహాన్ని అమృతంలాగ ఇచ్చిన శ్రీ రాజాకి ఈ కథాసంకలనం ఇవ్వడం నాకు గొప్ప సంతృప్తి." ఐ.జె.రావు తన 'అంకితం' లో చెప్పిన భావాలు రాజా మిత్రులందరికీ అనుభవైక వేద్యాలు. రాజాపై కురిసిన ఈ వానజల్లు 'ఈ యేటి' ప్రత్యేకత.

రవంత ఆర్ద్రత : గత 19 సందర్భాలలోనూ అవార్డులు ఇవ్వడం ఎంత ఖచ్చితంగా జరుగుతూ ఉండేదో అంత ఠంచన్‌గానూ డా. బెజవాడ గోపాలరెడ్డి అతిథిగా హాజరై ఊగిపోతూ అందరినీ అభినందిస్తూవచ్చారు. ఈ సభలో ఆయనలేని లోటు స్పష్టంగా అందరినీ స్పృశించి ఆర్ద్రపరిచింది. గౌరవ అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు, సాహితీవేత్త డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఇదే విషయాన్ని ప్రస్తావించి, డా.దాశరథి, డా. గోపాలరెడ్డి గారిని గురించి చెప్పిన ఈ పద్యం చదివినప్పుడు సభ రవంత చలించింది. చెమర్చింది.

"మంత్రివిగా అనేకవిధ మంత్రాంగంబులు కొని కూడ, సాహితీ
మంత్ర జపంబు మానవు. అసమాన తపస్వివి నీవు, నీకు దు
స్తంత్రము లేమి లేవు. కవితా యువతీ నవతా ప్రసన్న వా
క్తంత్రము తప్ప నీదు హృదయ ధామము ఎందును స్వర్గధామమై."

వేద పురుషునిదే అగ్రస్థానం : వేడుకలకు ముఖ్య అతిథిగా సద్గురు శివానందమూర్తి గారు సహృదయంతో, వినయంతో ఏటేటా రాజా చేస్తున్న ఈ సత్కారాలను ప్రశంసించి శ్రీ రాజా–లక్ష్మీ ఫౌండేషన్ ను అభినందించారు. పూర్వం చక్రవర్తులూ రాజులూ కళలను ప్రోత్సహించారనీ, ఈ రోజుల్లో శ్రీ రాజా–లక్ష్మీ ఫౌండేషన్ వంటి సంస్థలు, అలాంటి మహత్తర కార్యక్రమాలు చేస్తున్నవని సంతోషించారు. "ఏ కార్యక్రమం ఐనా వేదపురుషుని ఆశీస్సులతో ప్రారంభం కావాలని సంప్రదాయం శాసిస్తున్నది." అందువలన ముందుగా వైదిక పురస్కార ప్రదానం జరుగుతుందని ప్రకటించారు. రాజా–లక్ష్మీ వైదిక పురస్కారం పదివేల రూపాయలు, దుశ్శాలువ, జ్ఞాపిక, పూలదండ సద్గురు శివానందమూర్తి గారు బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రి గారికి బహూకరించారు. శ్రీ శాస్త్రి గారు శ్రౌతము, లక్షణ శాస్త్రము, తర్క వ్యాకరణ మీమాంస శాస్త్ర ప్రవీణులు. సాంగ వేదార్థ సమ్రాట్, అభినవ విద్యారణ్య, శాస్త్ర రత్నాకర, వేద మీమాంస సార్వభౌమ, బిరుదాంకితులు. వీరికి శివానంద గురు ఎడ్యుకేషనల్ ట్రస్టు మరియు అకాడమీ వారి ఐదువేల రూపాయల సత్కారం గురువుగారి చేతులమీదుగా జరిగింది. శ్రీ ఏడిద రామకృష్ణ శాస్త్రి సన్మానపత్రం చదివారు. వేద పండితులు తమ సంతుష్టాంతరంగంతో ఆశీర్వదించిన తరువాత మిగత అవార్డుల కార్యక్రమం జరగడం వైదిక విశిష్టత.

శ్రీ రాజా–లక్ష్మీ పురస్కారం : గత 19 సంవత్సరాలుగానూ, సంగీత, సాంస్కృతిక, నాట్య కళ, శాస్త్ర, వైద్య రంగాలలో శృంగాయమాన మూర్తులకిచ్చే ఈ ప్రధాన పురస్కారం ఈ సంవత్సరం సాంఘిక సేవారంగంలో పారమంటిన విదుషీమణి శ్రీమతి చెన్నగంటమ్మను వరించటం ప్రత్యేకత.

శ్రీమతి అన్నాప్రగడ చెన్నగంటమ్మా కృష్ణారావు గత ఆరు దశాబ్దాలుగా సాంఘిక న్యాయంకోసం, స్త్రీ సముద్ధరణకోసం నిర్విరామంగా నిస్వార్థంగా కృషి చేస్తున్నారు. 1945లో ఉద్యోగం వదిలేసి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారి సేవా మహోద్యమంలో చేరి 'ఆంధ్రమహాసభ, 'స్త్రీ సేవామందిరం' వంటి సంస్థల నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేసారు. అంధకారంలో ఉన్న అసంఖ్యాకమైన స్త్రీల జీవితాలలో వెలుగు రేఖలు ప్రసరించిన చెన్నగంటమ్మ తన జీవితాన్ని స్త్రీ జాతి సేవకే అంకితం చేశారు.

లక్ష రూపాయల చెక్కు, శాలువా, జ్ఞాపిక సన్మానపత్రం శ్రీమతి చెన్నగంటమ్మ గారికి సద్గురు శివానందమూర్తి గారు, శ్రీ రాజా సహకరిస్తుండగా ప్రదానంచేశారు. కిడాంబి రఘునాథ్ సన్మానపత్రం చదివారు.

ఈమె వయసుమీరి అమెరికా వరకు ప్రయాణం చేయలేని స్థితిని తె.క.స. వారికి ముందుగానే విన్నవించుకున్నారు.అందువలన డా.కె.వి.రావు,డా.జ్యోతిరావుల రెండువేల డాలర్ల పురస్కారం ఇదే వేదిక మీద బహూకరించబడింది. శ్రీ పోలేపల్లి శంకరరావు, డా.కె.వి.రావు సమీప బంధువు డా.దీనబంధు అవార్డు గ్రహీతను పూలదండలతో సత్కరించారు. ఈ సంవత్సరానికి ఇదీ ప్రత్యేకతే.

**సాహితీ పురస్కారాలు :** ఈ సంవత్సరం శ్రీ రాజా–లక్ష్మీ సాహితీ పురస్కారం శివశ్రీ మల్లంపల్లి శరభేశ్వర శర్మ గారిని వరించింది. రాజా 1987లో తమ షష్టిపూర్తి సంవత్సరంలో సాహిత్యానికి ప్రత్యేకంగా ప్రారంభించిన అవార్డు ఇది. సాహితీ లోకం శరభయ్యగా పిలవబడే శర్మగారు దయా శతకము, పరమార్థ సారము, కృష్ణ కర్ణామృతము, విక్రమోర్వశీయము, మాళవికాగ్నిమిత్రము, కుమారసంభవ కావ్యాలను ఆంధ్రీకరించారు. వేణుగోపాల శతకం రచించారు. 'సహృదయాభి శరణము' వీరి విమర్శ గ్రంధము. బాలకేసరి, పుంభారతి వీరి బిరుదులు. వీరికి ముఖ్య అతిథి చేతులమీదుగా 20 వేల రూపాయల అవార్డుతో సత్కారం జరిగింది.

అమెరికానుండి వచ్చి డా.ఎమ్.డి.ఎన్. రావు తమ తలిదండ్రులు మిత్తింటి అప్పల నరసు, మిత్తింటి అన్నపూర్ణమ్మల పేర్లు కలిపి వారి స్మృత్యర్థం స్థాపించిన 'మాన్–మాప్' అవార్డు పదివేల రూపాయలు స్వయంగా వేదిక మీదకు వచ్చి శర్మగారికి బహూకరించారు. డా. వసుంధర, డా. కలశపూడి శ్రీనివాసరావు గారల అవార్డు పదివేల రూపాయలు వారి తరఫున కిడాంబి రఘునాథ్ అందించారు. డా.జనని, కృష్ణ కొచ్చెర్లకోట వారు తమ పదివేల రూపాయల సాహిత్య పురస్కారాన్ని శ్రీ శరభేశ్వర శర్మ గారికి బహూకరించారు. శ్రీ శరభేశ్వర శర్మ గారు 'కాశ్మీర శివయోగిని లల్లాదేవి వాక్కులు' అనే గ్రంథం రచించారు. శ్రీ శివానంద సద్గురు విద్యా సాంస్కృతిక సంస్థవారు ప్రచురించారు. ఆరోజే ఉదయం పుస్తకాలు సిద్ధం అయినాయి. ఈ సభలో ఈ గ్రంథం గురువుగారి చేతులమీదుగా ఆవిష్కరణ జరుగుతున్నప్పుడు కవిగారు ఆనందం, ఆశ్చర్యం కలిసిన అనుభూతితో శిరఃకంపనం చేశారు. కాశ్మీర సంస్కృత భాషలో గల ఈ గ్రంథం పాశ్చాత్యపండితుల కృషివలన వెలుగు చూసింది. ఈ గ్రంథాన్ని శర్మగారు తెనిగించారు. చక్కటి అనువాదం.

**గురువును గుర్తించండి :** అమెరికాలోని శ్రీమతి సావిత్రి, డా.రామకృష్ణ జొన్నాడ వారి సౌజన్యంతో 1996 నుండి స్థాపించబడిన 'గురువును గుర్తించండి' పురస్కారం విద్యారంగంలో కృషిచేసిన, చేస్తున్న డా.జయా వేణుగోపాల్‌ను వరించింది. ఈమె గత రెండు దశాబ్దాలుగా విద్యాపరిపాలన, బోధన పరిశోధక ఉపాధ్యాయ శిక్షణ విషయాలలో విశేషమైన కృషి చేస్తున్నారు. చిన్మయ అంతర్జాతీయ గురుకుల పాఠశాలకు తొలి ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. వంద పుస్తకాలకు పైగా రచించారు. 'లైఫ్ ఒరియంటెడ్ ఇన్క్వైరీ సెంటర్' కు అనేక అవార్డులందుకున్నారు.

డా.జొన్నాడ సుబ్బారావు పదివేల రూపాయల పురస్కారం అందజేశారు. డా.కాంతామణి సన్మానపత్రం చదివారు.

**విశిష్ట వ్యక్తులకు సత్కారాలు :**

శ్రీ దరువూరి వీరయ్య: స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జర్నలిస్టు, గుంటూరు జిల్లా రైతు నాయకుడు శ్రీ దరువూరి వీరయ్యను శాలువా, పూలదండలతో సత్కరించారు. శ్రీ వీరయ్య 'సాహితీ బంధువు–శ్రీ పి.వి. రమణయ్య రాజా' అనే పుస్తకంలో రాజా జీవిత విశేషాలను ప్రచురించారు.

కెప్టెన్ ఎస్.ఎన్.రెడ్డి: 1965లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో చేరిన రెడ్డిగారు, 'vocational excellence award' తో పాటు ప్రపంచ తెలుగువైభవ పురస్కారం స్వీకరించారు. ముఖ్య అతిథి శాంత పూలదండ, జ్ఞాపికలతో సత్కరించారు.

శ్రీ ఎన్. పట్టాభిరామన్: భారతీయ సంగీత నాట్యవిశేషాలను నెలనెలా ప్రచురించే ఏకైక ఆంగ్ల మాసపత్రిక 'శృతి' సంపాదకులు వీరు. 25 సంవత్సరాల పాటు అమెరికాలో ఉండి జర్నలిస్టుగా, ప్రభుత్వ ప్రతినిధిగా విభిన్నమైన సేవలందించారు. శృతి ఫౌండేషన్ అధినేతగా విశిష్టమైన సేవలందిస్తున్నారు.

వీరిని విశిష్టవ్యక్తిగా శ్రీ రాజా–లక్ష్మీ ఫౌండేషన్ వారు సత్కరించారు.

**అతిథుల అంతరంగాలు:** గౌరవ అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రశంసనీయమైన ప్రసంగం చేశారు. దక్షిణ భారతంలో జ్ఞానపీఠ్ లేని లోటు శ్రీ రాజా–లక్ష్మీ ఫౌండేషన్ తీరుస్తున్నదని ప్రశంసించారు. డా.బెజవాడ గోపాలరెడ్డిని తలుచుకొని ఆర్ద్రమయారు.

"ఏది చూసినా లోతులను పసిగట్టాలి
ఏది గీసినా కంటిని చెరపట్టాలి
ఏది రాసినా గుండెని గిలకొట్టాలి
ఏది చేసినా జనం ఇట్టే జై కొట్టాలి"

అంటూ నారాయణరెడ్డి గారి గేయాన్ని చదివారు.

ప్రొ.దేవెళ్ళ చిన్ని కృష్ణయ్య అవార్డు గ్రహీతలను ప్రశంసించారు. శ్రీ శరభేశ్వర శర్మ గారిపై విశ్వనాథ, గుంటూరు శేషేన్ అభిప్రాయాలను వారి మాటలలోనే వివరించారు.

**కృతజ్ఞతా పరిమళాలు :** డా. జయా వేణుగోపాల్ విద్యాబోధనలో చేస్తున్న పరిశోధనలు, ప్రయోగాలు వివరించి విద్యార్థులకు ఆలోచన నేర్పడమే విద్య అంటూ తనకు అవార్డు యిచ్చిన రాజాగారికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ శరభేశ్వర శర్మ గారు తమ శివారాధనా సాహిత్య కృషి వివరించారు అమెరికానుండి వచ్చి తమకు అవార్డులిచ్చిన ప్రవాసాంధ్రులకు, శ్రీ రాజాగారికి, గురువు గారికి కృతజ్ఞతలు చెప్పారు. శ్రీమతి చెన్నగంటమ్మ 'రాజాగారు ఆంధ్ర సంస్కృతి ఊపిరిగా జీవిస్తున్నారు. తనమాటగా ప్రచారం చేస్తున్నారు' అంటూ తన సంఘ సేవాకార్యక్రమాలు వివరించి ఫౌండేషను వారికి, డా.కె.వి.రావు, డా.జ్యోతిరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

**మాండలిన్ సమ్మోహనం :** సభాకార్యక్రమానికి మాండలిన్ శ్రీనివాస్ తన సమ్మోహన మాండలిన్ మహేంద్రజాలంతో నాంది పలికారు. వాతాపి గణపతిం భజే, సొగసుగా మృదంగతాళము, మానస సంచరరే వంటి కీర్తనలు సభికులను అలరించాయి. శ్రీ శ్రీధర్ వయొలిన్ పై, శ్రీ నెల్లూర్ రామభద్రన్ గారు మృదంగంపై శ్రీనివాస్‌కు సహకారం అందజేశారు.

**ముక్తాయింపు :**

'మా రాజావారి దివ్యెవ జన్మదినం ఈనాడు
మానవతకే జెగజ్జెట్టి ఈ రేడు
విఖ్యాత వ్యక్తులందరికీ సన్మానం ఈరోజు
రాజాగారు వారి ప్రతిభలను తూచే తరాజు'

అంటూ తేటతేట తెలుగు కవితతో సభాకార్యక్రమాలను కాంపియర్ చేసిన డా.కిడాంబి రఘునాథన్ ప్రతిభ ప్రశంసనీయం. మూడు దశాబ్దాలుగా అమెరికాలో ఉంటున్నా తేనెతేటలాంటి తెలుగులో వారు చేస్తున్న కృషిని సభ అనేకసార్లు కరతాళధ్వనులతో అభినందించింది.

రాజాగారి మనవడు చి.రాజేష్ డా.పప్పు వేణుగోపాలరావు గారిని పరిచయం చేస్తే ఆయన అతిథులను వేదికమీదకు పిలిచారు. మరోమనవడు ట్రస్టీ యుగేష్ వందనసమర్పణ చేసారు. రాజాగారి కుమారులు వేంకట్రావు, కృష్ణ అంతటా తామై కార్యనిర్వహణ చేశారు.

చాలాకాలం తరువాత మద్రాసులో జరిగిన అవార్డు ఉత్సవాలకు రాజా మిత్రులు, అభిమానులు, కళాకారులు, డా.భానుమతీ రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు శ్రీ బి.యస్.ఆర్. కృష్ణ, ఐ.టి.సి. చిత్తరంజన్, సినీకవి సిరివెన్నెల వంటి ప్రముఖులెందరో వచ్చి రాజాగారిని మనస్ఫూర్తిగా అభినందించారు............ ♣

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

**RETIREMENT PLANS**

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options: Securities and CDs

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds Zero Coupon Bonds

**ANNUITIES**

* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# గోదా వినతి

శ్రీ కమనీయ భావ సువిశేష మహోజ్వల భక్తి పారగుల్
ప్రాకట ప్రాభవన్మధుర భవ్య సుధా పరిపూర్ణులౌచు, ది
వ్యాకృతులైన శ్రీ హరికి వారిజలోచన గోదకున్ సుధా
శీకరమంద జేసి యభిషేక మొనర్చిరి పెళ్ళి వేళకున్

ముప్పది ప్రొద్దులన్ గడిమి ముంగిట ముగ్గులు దిద్ది తీర్చుచున్
ముప్పది పాశురమ్ములను మోదముగా పఠియించి భక్తితో
చిప్పిలు రాగరంజిత విశేష వికాస మన: ప్రమోదమున్
అప్పుడొనర్చి నారలు ఏ యామము గోదకు రంగశాయికిన్

రంగనాథుని యర్ధాంగి బెంగతోడ
కానుపింపగ కాంతుడు కలత చెంది
కారణములేమియో తెల్పు కలికి చిలక
అనుచు ప్రశ్నింప ! ఆండాళు వినతి చేసె!

నాథా ! నా మనమందున
గాథల్ ఏమని వచింతు కరుణించెదరా
పాథోనిధి శయనా ! యన
నాథుడు యానతినొసంగె నాయకి దెల్పెన్ !

మానవుడిమ్మహీ తలిని మారణ హోమము సేయుచుండ న
ర్మాణ విహీనమై ధరణి ప్రాజ్ఞత నెల్లను కోలుపోవ ని
మ్మానము నందు చోట యవమానము నెల్ల ధరించి చీకటిన్
గానుచునుండి రీ ప్రజలు కామ వికార విభిన్న చేష్టలన్ !

విభిన్నమైనట్టి చేష్టలన్ వేవిధముల
భోగిమంటల కీలలో బూది సేయ
కాంతి క్రాంతిగ మారు సంక్రాంతి వేళ
బాస సేయుమో అచ్యుతా! పద్మనాభ!

శాంతికి రూపమిచ్చి విరిచందనమాలలలంకరించి వి
శ్రాంతిని రంగరించి సరసాత్మకభావనలుద్భవింపగా
భ్రాంతిని రూపుమాసి శుభప్రాప్తికి మంగళధామమైన సం
క్రాంతి మహోత్సవమ్మనను గాఢ తమస్సును పారద్రోలుమా!

హింసను రూపుమాపుచును హేయములైన వికార కార్యముల్
ధ్వంసము చేసి సత్కృతులు ధారుణియందు ప్రతిష్ఠజేయ వి
ధ్వంసపు శక్తులన్ దునుమ పావసశాంతి కపోతమూర్తులై
హంసను పోలె సాగుము విహాయన వీధులు తేజరిల్లగన్.

మానవత్వమ్ము నశియించి దానవత్వ
మావరించెను! మంచి సమాధిచెందె
శాంతి హృదయాలలోతుల క్రాంతి నింప
వేడుకొనుచుంటి శ్రీహరివేదనమున!

అందము కందళించు భరతావని దేహము రక్తసిక్తమై
డెందము గాయమొందినది, శీవి నశించెను, రూపమీయెడన్
చందము గోలుపోయినది, జాగృతి సేయగ నిద్రవీడి ఆ
నందము గూర్చుమా! నుతగుణా! భరతోర్విని రక్ష సేయుమా!

విషవాయువొకనాడు వీరవిహారము
        సేయుగా "భోపాలు" సిరిదొలంగె!
భూకంపమొకనాడు పోకడ చూపగా
        "లాతూరు" జీవిక మోతమోగె!
ప్లేగు రోగము నిన్న పెడసరమ్ముగ వచ్చి
        "గుజరాతు" గుండెలో గ్రుచ్చుకొనియె!
ఇక వాయుగుండముల్ ఏటేట జృంభించి
        "ఆంధ్ర"తీరమునెల్ల నణచుచుండె!

ప్రకృతి వైపరీత్యాలతో పరిణమించు
కష్టనష్టాల బ్రతుకుల కనికరించి
ధరణి జనులకు సరియగు దారిజూప
కరుణ నొసగుమో శౌరి! సంక్రాంతివేళ!

దేవీ! నీమదియందున
ఆవిరియై రగులు సెగల ఆవేదనలన్
నీ వినతిలోన వింటిని
దేవీ! కరుణించువాడ దివ్యోక్తులతో

అనుచు శ్రీరంగనాథుడు ఆనతిచ్చె
నంత ఆముక్తమాల్యద అమృతతుల్య
భావనలతోడ భాసించె ప్రాభవముగ
సాగిరిరువురు సంక్రాంతి జరుపుకొనగ!

–శేషం సుప్రసన్నాచార్యులు
Husnabad, AP

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (12)

## త్వమేవాహం – ఆరుద్ర

–డా. కల్లూరి శ్యామల, New Delhi

ఉత్తరాంధ్రవాసి అయి ఆరుద్ర అనే పేరుతో ప్రఖ్యాతుడైన ఈ కవి అసలు పేరు భాగవతుల శంకరశాస్త్రి. విజయనగరం రాజావారి కాలేజిలో బి.ఎ. చదువుతూండగా అసహాయ వుద్యమం చేత ప్రభావితులై చదువునాపి వేశారు. రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్సులో కొంతకాలం, ఆనందవాణి పత్రిక ఎడిటర్‌గా కొంతకాలం పని చేసి చిరకాలంగా తెలుగు సినిమాలకి మాటలు, పాటలు రాస్తున్నారు. సంప్రదాయపు సంకెళ్ళు తెంచుకుని, క్రొత్త పంథాలో విలక్షణమైన కవిత్వం రాయాలనే కోరికని చిన్న వయసు నుంచే పెంచుకుంటూ వచ్చారు. ఈ రకమైన పంథాలో కవిత్వం రాయటానికి ఇంగ్లీషు కవులైన టి.ఎస్.ఇలియట్, డబ్ల్యూ.బి.యేట్స్, తదితరుల కవిత్వం ఎంతో సహాయపడింది. కవిత్వం అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్లు వుండకూడదు, కొంత ధ్వని, కొంత నిగూఢత, అస్పష్టత వుండాలి అని మొదటినుంచి నమ్మిన కవికూడ. అందుకే భాషలో, భావంలో, శైలిలో ఆరుద్ర మొదటి సారి చదివితే కొరుకుపడని కవి.

త్వమేవాహమ్ వీరి ముఖ్యమైన పద్యకావ్యం. మొదటి సారి చదివితే ఏమి అర్థమైనట్లు వుండదు. అయితే కాలం గురించి, మనిషి గురించి, మానవత గురించి కొన్ని నిర్దిష్టమైన భావాలుండటమే కాక ఈ భావాలని ఒక క్రొత్త ప్రయోగం ద్వారా కవి వ్యక్తీకరించ టానికి ప్రయత్నిస్తున్నట్లు మనకు అర్థమవుతుంది. అంతే కాదు, ఈ కవిత్వం అర్థం అవకపోతే ఆలోపం ఏదో మనలో వుంది, మళ్ళీ చదివి చూద్దాం అని కూడా అనిపిస్తుంది. ఏదో గాఢమైన దానిని వ్యక్తీకరించటానికి కవి ప్రయత్నిసున్నాడని అర్థమవుతూండగా కొంచెం లోతులలోకి వెళ్ళి చూడటానికి చదువరి ప్రయత్నిస్తాడు. అప్పుడు కొంచెం ఒక పట్టుకొమ్మ దొరుకుతుంది. ఇల్లా కొన్ని చదవగానే ఎలాంటి పంథాలో కవి ఆలోచన పోగలదో అర్థమవటం ప్రారంభిస్తుంది. అప్పుడు ఆరుద్రని కాని మరే ఇతర ధ్వన్యా (suggestive)త్మకమైన కవిత్వం రాసే కవి కాని అర్థమవుతారు. అయితే 'త్వమేవాహమ్' అర్థం చేసుకోవటం అంత కష్టం కాదు. ఇందులోనే ఆరుద్ర సోమసుందర్‌కి రాసిన ఉత్తరం, దాశరథి లేఖ, నారాయణరెడ్డిగారు రాసిన లేఖ అన్నీ ప్రచురించ బడ్డాయి. ఇది చదివి మళ్ళీ కవిత్వం చదివితే ఆరుద్ర ఎంత అందమైన కవిత్వం రాయగలడో తెలుస్తుంది. ఇంత ప్రయత్నం చదువరులెందుకు చెయ్యాలి అని ఎవరైనా అనుకోవచ్చు. ఏ కవినైనా అర్థం చేసుకోవాలన్నా ఏ రకమైన కవిత్వ విశ్లేషణకైనా కవి పరిశ్రమని, అతని ప్రతిభని గుర్తించటానికి తగిన ప్రయత్నం చెయ్యాల్సిన బాధ్యత ప్రతి సాహితీ ప్రియుడికీ వుండాలి. అల్లాంటి ప్రయత్నం చదువరులు చేస్తే ఆరుద్రలాంటి కవులు, ప్రజలు మమ్మల్ని అర్థం చేసుకోలేదనే బాధ నుంచి విముక్తులవుతారు. 'I think we have to fight a lone battle. అప్పుడప్పుడు మాధవా! మరలనిమ్ము రథాన్ని అని త్రిప్పేద్దామనుకుంటాను.' అంటూ మరొకచోట 'సత్వరం ప్రజలకి బోధ పడటానికి మనం మన శిల్పాన్ని విసర్జించి సులభ గ్రాహ్యంగా రాయాలి' అనిపించింది. అందుకే ఆరుద్ర స్వయంగా త్వమేవాహమ్ ప్రజాకవిత్వం కాదని అనడం కూడ జరిగింది.

కవిత్వంలో విలక్షణత కొస్తే మొట్టమొదట భాషని చూద్దాం. తెలుగు కవిత్వంలో ఇంగ్లీషు పదాలని జొప్పించి ఒక రకమైన అయోమయాన్ని కవి మొదట సృష్టిస్తాడు. చదవటానికి తమాషాగా అనిపిస్తుంది.

బ్రెయిన్‌లో బ్రెన్‌గన్
రెయిన్‌లా ఆలోచనల ట్రెయిన్
స్పెయినల్ కార్డులో స్పెయిన్
గ్లూమీ తిమిరాలు చెరిషించి
సైతాన్ మనల్ని పరిషించినపుడు
నిర్వేదనే పవనాలు వర్షించు
సింథటిక్ చింతను ధరించు కవి
అంతట ఖేయాస్ పెరిషించు

పదాల గారడిలా అనిపిస్తుంది. నిజానికి కవితను చెప్పదలుచుకున్నదాన్ని సీరియస్, డైరక్టుగా చెప్పకుండా కొంత తమాషాని, కొంత అయోమయాన్ని కావాలని సృష్టించి విషయాన్ని ట్రివియలైజు చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ ఆలోచనల ట్రెయిన్ కవి అంతరంగ లోతుల్లోకి ప్రయాణిస్తుంది కొంత తుఫాన్ సృష్టించి కేవలం పద ప్రయోగంతో.

త్వమేవాహమ్ (Thou art I)కి ఆధారం ఒక సంఘటన. కవి ఒకసారి ట్రెయిన్‌లో ప్రయాణం చేస్తుంటే రకరకాల సంభాషణలు, చర్చలు జరుగుతూంటే వింటూ వుంటాడు. రజాకార్ల వుద్యమం ముమ్మరంగా జరిగే రోజులవి. ఎక్కడ విన్నా రజాకార్ల అత్యాచారాల కథలు విరివిగా ప్రచారంలో వున్న రోజులు. ఆనాటి కృష్ణా పత్రిక రజాకర్లు ఒక స్త్రీని వివస్త్రని చేసి పబ్లిగా హింసించిన ఒక సంఘటనని ప్రచురించింది. అందరూ రకరకాల చర్చలలో నిమగ్నులై వుండగా ఒక స్త్రీ నిదానంగా లేచి నుంచుని పూర్తిగా వివస్త్ర అయి నిలబడిందట. అందరూ నిశ్చేష్టులయి చూస్తుండగానే రజాకర్లు తననెలా అవమానించినదీ, ఎన్ని విధాలుగా గాయపరిచిందీ ప్రతి ప్రయాణికుడి దగ్గరకి వెళ్ళి చూపించి మళ్ళీ దుస్తులు ధరించిందట. స్త్రీలు పూజించ బడిన చోట దేవతలు నివసిస్తారనే ఋషివాక్యం ప్రతి నోట నలిగిన నాడులు ఒక స్త్రీకి అంత అవమానం జరిగితే రాజకీయాల గురించి, మరే సమస్య గురించే నిర్లజ్జగా జనం మాట్లాడుకో గలిగిన చోట ఒక స్త్రీ నిర్లజ్జగా వస్త్ర విసర్జనం చేయడం అసమంజసం కాదు. ఆ అవమానం సమాజంలో ప్రతి సభ్య నాగరికుడిది అని కవి భావించాడు. ఈ సంఘటన కదిలించిన వేడిలో వుత్పన్నమైన కావ్యం 'త్వమేమాహం'.

బ్రెయిన్‌లో స్టెన్‌గన్‌లా
చెట్లు చిట్టెలుకలు
చెయిన్స్‌లో మగవాళ్ళు
చెరచబడ్డ ఆడవాళ్ళు
చెదపురుగులు
మదమెక్కిన సోల్జర్లు
సోల్జర్లు
చెదబట్టిన బాంకులు
చెల్లని డిమాండ్ డ్రాఫులు
చెట్లు చిట్టెలుకలు
కాకి మెడను సిరంగు
స్నో తెలుపు డ్యూ తెలుపు
చెట్లు, చిట్టెలుకలు
చిన్న చిన్న చీమలు

ఈ లైన్ల క్రమం మార్చి ఎల్లా చదివితే మనకి అర్థమవుతుందో దాశరథి చూపిస్తారు.

చెయిన్సులో మగవాళ్ళు
చెరచబడ్డ ఆడవాళ్ళు
చెదపురుగులు మదమెక్కిన సోల్జర్లు
బ్రెయిన్‌లో స్టెన్‌గన్‌లా
చెట్లు చిట్టెలుకలు

సోల్జర్లు చెదపట్టిన బాంకులు

చెల్లని డిమాండ్ డ్రాఫ్టులు

చెట్లు చిట్టెలుకలు

కాకి మెడ నుసిరంగు

స్నో తెలుపు డ్యూ తెలుపు

చెట్లు చిట్టెలుకలు

దాశరథి మాటల్లోనే దీని విశ్లేషణ చూడండి.

మగవాళ్ళను బంధించి స్త్రీలను చెరుస్తున్నారు సోల్జర్లు, బలమైన వాళ్ళు. ఇది తలుచుకుంటేనే మన కళ్ళముందు చీకట్లు కమ్ముకుంటాయి. ఆ చీకటిలో మసక మసకగా కనిపించీ కనిపించక నల్లటి కాకిరంగు శరీరంలా మెడవద్దమాత్రం కాస్త మసిరంగు కనిపించినట్లు ఆశ. మంచు తెలుపు, మంచుబొట్లు తెలుపు. ఆ తెలుపులోంచి మహాతేజం రావాలి. సోల్జర్లు పెద్ద చెట్లు. చిట్టెలుకలాంటి మనిషి ఏం చేయగలడు. చీమలా మారి సంఘటిత శక్తి పెంచుకోవాలి.

ప్రతి ఆరుద్రకి ఒక దాశరథి వుంటే కాని ఆరుద్ర అర్థమవడా అనిపించక మానదు. ఇలాంటి ధోరణికి అలవాటు పడేంత వరకే ఈ బాధ. 'త్వమేవాహమ్'లో మిగతా ఎన్నో ఖండికలు కాలం, కాల పరిమితి, మానవ మేథస్సు, మానవతా విలువలు లాంటి ఎన్నో విషయాలు సూటిగా లోతుగా మనకి దర్శన మిస్తాయి. కాలం ఈ కవి కొక సవాలు. తిలక్ కాలం గురించిన తత్వ విచారం చేస్తాడు. ఆరుద్ర తాత్విక చింతనలో ఒక శాస్త్రీయ దృక్పథం కనిపిస్తుంది.

ఏ తొలి వేకువ ఉలిపిరి వెలుతురులో

అలసిపోయిన ఆలోచన మోస్తరుగా

రంగు వెలసిన వేగు చుక్క మాదిరిగా

ఆది లేదు గొంతుకెత్తి కోడి కూసినపుడు

మేల్కొన్న మానవ జాతి మేల్కొన్న మానవజాతిని

మేల్కొలిపినపుడు – ఎపుడా అపుడు?

ఎల్లాగో పుట్టిందా ఈ కాలం

ఆకాలానికి పుట్టిందా కొలమానం?

ఇవన్నీ మానవుణ్ణి అనాదిగా వేధిస్తున్న సమస్యలు. అయితే ఆరుద్ర వాడిన పద చిత్రాలు (images) ఎంతో విలక్షణముగా ఈ భావాలన్నిటిని ఒక శాస్త్రీయమైన ప్రశ్నార్థకంగా (scientific quest) మన ముందు ఆవిష్కరిస్తాయి. శూన్యం నిద్రిస్తుంటే కలలాగా సూర్యుడు పుట్టాడట. ఆకూర్కు పేరు కాలం. మరో పేరు కృశ్చన్ మార్కు. సుర, అసుర మానవులకి అది పబ్లిక్ పార్కు.

కాల స్వరూపం విరికాదు, ఆవిరి

కాలరహస్యం పురికాదు, ఊపిరి

మానవుడి నిట్టూర్పుకి ఒదార్పు

మార్పుల కూర్పు, మనకు చేతకాని నేర్పు

సర్వ లోకైకనాథుని చేతులు మూడు తీగల హార్పు

ప్రప్రథమ నామవాచకం, ప్రాణానికి సర్వనామం

కాలంలో ఒకే ఒక అసమాపక క్రియ, మృత్యువుకి పర్యాయ పదం. ఒక వ్యక్తి జీవితకాలం అనంతమైన కాలం ఎంతో పరిమితం కావచ్చు కాని ప్రతి వ్యక్తి మానవ చైతన్యంలో ఆదికాలం నుంచి ఇప్పటి దాకా వున్నాడు. ఎప్పటికీ వుంటాడు.

తండ్రితోనే కాదు, తాతతోనే కాదు

ముత్తాతల మూల పురుషుడి కాలంతో

ఆది మానవుడు ఆవిర్భవించిన తొలి ప్రొద్దులోనే

ప్రతి వ్యక్తి జీవితం చిట్టాలో

తొలి పద్దులో కాలం పడ్డదన్నమాట.

జరిగిపోయిన, జరుగుతున్న కాలాలన్నీ రానున్న కాలంలో నిక్షిప్తమై వుంటాయి. ఇంతకాలం గురించి ఆలోచించిన, ఆలోచింప చేసిన కవికి

కాలం ఒక తేలని ప్రశ్న

ఒక తీరని తృష్ణ

చివరికి మానవుడు పరిశోధనల స్టీమరు నడుపుతూ ఎన్నో ప్రయోగాలు చేస్తూ కాలాన్ని లొంగ దీస్తానని, ఒక మచ్చిక జంతువులా మార్చి రాటకి కట్టేస్తానని ఆశ్వాసన చెపుతాడు. ఆ తృష్ణతోనే భూతల స్వర్గానికి తలుపులు తెరుస్తాడు. ఆరుద్ర వామ పక్ష సిద్ధాంతాల పట్ల సింపతీ వున్న కవి. అయితే ఈ ఖండికలో కవి భగవంతున్ని మానవుని ఈ అన్వేషణలో ఒక కనిపించని శక్తిగా చూడగలిగాడు. 'సర్వ లోకైకనాథుని చేతిలో కాలం ఒక మూడు తీగల హార్పు' అంటాడొకచోట. మరొకచోట పారమార్థిక కాలం గురించి మాట్లాడతాడు. ఏదైనా ఒక పని మొదలు పెట్టే ముందు శ్రీరామ అని శ్రీకారం చుట్టడం తెలుగువారి ఒక అలవాటు. ఈ కవి కాలం మనిషి మనుగడకి ఎపుడు శ్రీరామ చుడుతుందో చెపుతూ, తాను తెంచుకోలేని సాంప్రదాయ సంకెళ్ళని మనకి చూపించకనే చూపించాడు. అల్లాగే ఒక స్వర్గం వుంటుందని తాను నమ్మాడు కనుకనే ఆ స్వర్గానికి తలుపులు తెరుస్తానని వాగ్దానం చేస్తాడు, ఈతని మానవుడు తన సత్యాన్వేషణతో.

కాలం ఇతని కవిత్వంలో రకరకాలుగా కనిపిస్తుంది. పేర్లు చూడండి 'త్వమేవాహమ్' ఖండికలకి – ఎలారం, పెద్దముల్లు, చిన్నముల్లు, సెకండ్లముల్లు, ఇసుక గడియారం, నీటి గడియారం, గంటలు, నిమిషాలు, సెకండ్లు – అన్ని కాలం దాని పరిమితి, దాని కాలమానం ఈ రకం ఇమేజిలతోనే నిండి వున్నాయి. 'సెకండ్లు' దళితుడి ప్రతీకలు

తొయ్యోయ్ తొయ్యోయ్ తొయ్

మొయ్యోయ్ మొయ్యోయ్ మొయ్

భారమైన బ్రతుకులు మొయ్యలేక మొయ్యలేక మోస్తూ కాలం వెళ్ళదీస్తారు వీళ్ళు. 'నిమిషాలు' మధ్యతరగతి జనం.

కన్ఫ్యూజన్ ముట్టడి నుంచి

ఎంగ్జుయిటీ గుప్పిటినుంచి

స్వర్గారోహణ సమయంలో

టూవే స్విచ్ మీదనుంచి

......................................

మము బ్రోచేవారెవరూ లేరా?

అని ఎదురు చూస్తుంటారట వీళ్ళు

మాజీవితాలకల్లా

సారె గదిలోనిదే రొమాన్స్

పెద్ద దొర ముందు

మాట్లాడటమ్ ఎడ్వెంచరు

ఇంక్రిమెంట్ మోక్షమ్

......................................

మా కొడుకులు

పరువు తీసేస్తారన్న భయం నుంచి

మా బరువు దింపరేమోనన్న భయం నుంచి

బ్రోచేవారెవరు లేరా?

గంటలు ఉద్దండులు, పెద్దవాళ్ళు, పెద్ద తరగతి వాళ్ళు –

కొండలని ఎత్తి

బంగాళాఖాతంలో పారేస్తారు

మేఘాలని చీల్చి

చెమటలని కురిపిస్తారు

ఇల్లా రకరకాల పద చిత్రాలని కాలం ప్రాతిపదిక ఆవిష్కరిస్తూ పోతాడు.

దీని తర్వాత చెప్పుకో దగ్గది మంచి ప్రచారంలోకి వచ్చినది 'నీటి గడియారం'

నీవు ఎక్కదలుచుకున్న రైలు
ఎప్పుడు ఒక జీవితకాలం లేటు
ఏళ్ళూ పూళ్ళూ నిరీక్షించలేక
ఎక్కేస్తావేదో ఒక బండి

ఆధునిక మానవుడి సంకట పరిస్థితి ఈ రకంగా వివరిస్తాడు. ఆశయాల లగేజి ఎక్స్ప్రెస్ అవుతుందట. ఈప్సితాల ట్రంకు పెట్లు బ్రేకులో పడెయ్యాలి. జీవిత యానంలో ప్రయాణంలో ఇన్ని కష్టాలు పడవలసి వస్తుంది. అడుగడుక్కీ ఇన్ని బాధలు పడ్డా ఆ రైలు గమ్యం చేరదు. దేవుణ్ణీ, కర్మని నిందించుకుంటూ మామూలు మనిషి ఎక్కడ బయలు దేరాడో అక్కడే వుండిపోతాడు.

త్వమేవాహమ్ రెండో భాగం 'సాగర సంగమం' అనే తెలంగాణ వీర గాథతో మొదలవుతుంది. తెలంగాణ, రాజకీయ, ఆర్థిక సాంఘిక సంక్షోబాలు, ప్రజల ఆరాటాలు, పోరాటాలు అన్నీ శక్తివంతంగా చూపిస్తారు. అచ్చంపేట అనే చిన్న గ్రామంలో జరిగిన ఒక పోరాటం దేశ విదేశాల నాగరిక హృదయాల్ని ఎల్లా కదిలించిందో చెపుతూ ఇలా మొదలు పెడ్తారు.

బ్రతుకంతా పెను విరక్తి
బ్రతికేందుకు లేదు శక్తి
నిట్టూర్పుకు కైన చూడు
నిస్సత్తువ అడ్డమొచ్చు
................................
తరలిన ప్రతి ఒక్క ప్రొద్దూ
మరణానికి మైలు రాయి
క్రుంగుతున్న ప్రతి పొద్దూ
క్రూర విధికి సరిహద్దు

అయితే అదంతా గతం. ప్రజలలో చైతన్యం నిద్రలేచిన రోజు తెలంగాణ చరిత్రలో రక్తాక్షరాలతో విభజింపబడిన రోజు.

తెలంగాణా ప్రజా బలము
నిలువున మిము పగులగొట్టు
.........................................
సంఘటితమైన ప్రజల
శక్తికి ఎదురేమున్నది?
అంతమంది ఒకే ఒక్క
ఆయుధమ్ము ధరించిరి

ఆ ఆయుధం ఆకలి – కుల మతాలు లేవు. అందరికి ఒకే త్రాటిమీద నిలిపి ముందుకు నడిపించగలిగిన ఆయుధం ఆకలి. భూకామందులు అన్ని అరాచకాలకి చరమ గీతం పాడే రోజు వస్తుందని ఈ సంఘటిత శక్తి గుర్తు చేస్తుంది. అచ్చంపేట నివాసిని లచ్చుమమ్మ. ఆమె ఇంటికి ఆశ్రయం కోసం వచ్చే ఆరుగురు కమ్యూనిస్టు యువకులు. ఒకరి తర్వాత ఒకరు ఆరుగురు తమ బ్రతుకు వ్యథ, గాథ వినిపిస్తారు. క్రొత్తగా పెళ్ళయిన ఒక యువకుణ్ణి అతని వధువు కళ్ళ ముందు పబ్లిగ్గా కాల్చి చంపిన దృశ్యం కళ్ళముందు కొస్తుంది. అతని సమాధి ముందు దీపం వెలిగిస్తూ చమురుపోస్తూ లచ్చుమమ్మ తలపోస్తుంది.

మూర్ఖులు హింసించితే
బొందికే ఆ బాధలు
బందూకులు పేలిస్తే
బొందికదా వాలుతుంది
బొంది కన్నా వేరొకటి
వుందిసుమా గట్టిగా
దాన్నెవరూ ఆపలేరు
దాన్నెవరూ చంపలేరు

అల్లాగే అరాచకాలనీ, అణచివేతలనీ ఎదుర్కొనే శక్తి వాళ్ళలో పుత్పన్నమవుతుంది. అసహన శక్తి హద్దులు దాటాక అందరూ మేల్కొంటారట. పండించినవాడి కెప్పుడూ పుట్టెడు గంజి నీళ్ళుండవు. ఆకలికాగలేని అలగా జనం తిండి గింజలు అప్పుగానైనా ఇవ్వమని భూమందుని అడుగుతారు. అతను చెలించడు. సరికదా, వాళ్ళ నాయకుడు కుమారయ్యను తుపాకి గుళ్ళకి గురిచేస్తారు. అలాంటి సమయంలోనే ఒక చారుడు ఈ కమ్యూనిస్టులు లచ్చుమమ్మ ఇంటికి రావడం గమనించి అధికారులకి వర్తమానం అందిస్తాడు. లచ్చుమమ్మకి కూడ తోటి ఇల్లాలు హెచ్చరిక చేస్తుంది జాగ్రత్తగా వుండమని. ఆరుగురు యువకులని రక్షించటానికి తాను బలి అవుతుంది కాని వాళ్ళ గుట్టు బయట పెట్టదు.

పోలీస్ స్టేషన్ ఒక

నిత్య మృత్యు మందిరం
నీచపు పోలీసు ఠాణా
అచట గాలి కూడ మూల్గు
అట గోడలు నెత్తురోడు

ఎన్నో రకాల హింసలని భరిస్తుంది. వీర మరణం పాలవుతుంది. కాని తనను నమ్మిన యువకుల గుట్టు మాత్రం బయట పెట్టదు. రాక్షస జాతిలాంటి పోలీసు వాళ్ళని శపిస్తూ

మీ పాపం పండుతుంది
మీ రాజ్యం కూలుతుంది
ప్రజాబలం సమవాదపు
ప్రభుత్వాన్ని ఏలుతుంది

తెలంగాణ పోరాటం యొక్క చీకటి కోణాల గురించి 'త్వమేవాహమ్'లోని ఎన్నో ఖండికలలో చిత్రించ బడింది.

ఇవి కాక శ్రీఆరుద్ర 'కూనలమ్మ పదాలు', 'సినీవాలి' అనే మరో రెండు పుస్తకాలు ప్రచురించారు. కూనలమ్మ పదాలు చిన్న చిన్న పదాల కూర్పుతో సమాజం మీద, సమకాలీనుల మీద, దేముడి మీద, భక్తి మీద, రక్తి మీద కవి విసిరిన చెళుకులు. హాస్యం, వ్యంగం వీటి ప్రధాన లక్షణం. మచ్చుకు కొన్ని :

కొంత మందిది నవత, కొంతమందిది యువత
కృష్ణశాస్త్రిది కవిత, ఒ కూనలమ్మా!

కొంటె బొమ్మల బాపు, కొన్ని తరముల సేపు
గుండె వుయ్యాలనూపు, ఒ కూనలమ్మా!

దేవుడి మీద వ్యంగ బాణం

కాలవశమున మారి, చాల ముడుపులు కోరి
దేవుడే వ్యాపారి, ఒ కూనలమ్మా!

రక్తి మీద

మూగ చూపుల సంజ్ఞ, మొదటి ప్రేమ కనుజ్ఞ
తెలుసుకొనుటే ప్రజ్ఞ, ఒ కూనలమ్మా!

కృష్ణ తత్వం మీద

పరుల ఇంటను పెరిగె పరుల పడతుల మరిగె
పరతత్వమై సురిగె, ఒ కూనలమ్మా!

బండి కూల్చెను తొల్లి, బండి తోలెను మళ్ళీ
దండి వూసరవెల్లి, ఒ కూనలమ్మా!

మేనమామకు యముడు మేనత్తకు మరుడు

ఘనుడు కద మాధవుడు, ఒ కూనలమ్మా!

ఈ సాహిత్య కృషే కాకుండా దాదాపు అర్ధ శతాబ్దం పాటు తెలుగు సినిమాలకి మాటలు, పాటలు రాశారు. కవితా వ్యాసంగానికి సంబంధించింది కాకపోయినా చివరిగా ఒక విషయం చెప్పకపోతే ఆరుద్ర పరిచయానికి ముగింపు లేదు. తెలుగు సాహిత్య సీమకి వీరు చేసిన అనన్య సామాన్యమైన సేవ 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' పేరిట వీరు రచించి తెలుగు సాహిత్య చరిత్ర. దీనివల్ల వీరి కెన్నో పేరు ప్రఖ్యాతులు లభించాయి.వస్తుతః హాస్యప్రియుడు. స్నేహశీలి. మేనమామ శ్రీశ్రీ చేత 'నేను కవిత్వం రాయడం మానేసి అస్త్ర సన్యాసం చేసినా పర్వాలేదు' అనే సర్టిఫికేట్ పొందిన ఘనుడు.

## YAKSHA

( A Quiz on Hindu Mythology Awareness)
(January, 1998)
by **Sai Sivanand Tunuguntla**, Parlin, NJ

10. Name the sage who wrote Ramayana.
9. Who was the demon who was under the disguise of a deer and attracted the attention of Sita.
8. Name the wife of Laxmana, borther of Lord Rama.
7. Name the parents of Lord Hanuman.
6. Which herb saved the life of Laxmana when he was wounded by Indrajit.
5. Name the vulture who fought against Ravana while he was carrying away Sita to Lanka.
4. Name the vehicle/carrier of Ravana which was known for its unlimited capacity.
3. Name the brother of Ravana who defected to Lord Rama's side during the war.
2. Name the demon (rakshasi) who dreamt about the downfall of Ravana and helped Sita.
1. Name the sister of Ravana who wanted to marry Rama and whose nose and ears were cut off by Laxmana.

***(This is a new feature which will appear monthly. The answers to the questions are given under. Please cover the answers first and try to find answers to the questions by yourself first and then compare. This is an honor system and we hope that the readers are benefitted by this. TJ Editorial Board thanks and congratulates Sai Sivanand for his ingenuity. ...............KR)***

Answers to the questions:
10. Vamiki, 9. Mareecha, 8. Urmila, 7. Anajani and Kesari, 6. Sanjeevini, 5. Jatayu, 4. Pushpakavimanam, 3. Vibheeshana 2. Trijata, 1. Soorpanaka

Welcome --- New Year.

Welcome winsome and happy New Year!
Bring forth wealth of wisdom dear
While kith and kin hug and kiss
With no paucity of pleasure or a miss.

Kindle the lives of men and women
As your glory like fauna and flora
Laugh and light the world around
With friendship and brotherhood sound.

Let no comets whirl round the Sun
And heavenjack the innocent for fun.
Let no accidents occur in speed or slow
And carjack the smiles of glamour or glow.

Age not the saints of service.
Grow not the breakers of peace.
Boost not the politics of power.
Allow not the warheads tower.

Let us forget the mishaps of '97.
Bestow us with glorious events
Never expected, nor dreamt of .
Hello,'98! Shower your gifts of excellence.

**Konakanchi Markandeswara Rao**
Budd Lake, NJ

ఉత్తరాలు:

శ్రీ కిడాంబి రఘునాథ్ గారికి,

నమస్తే. నా కథ 'చల్లని నీడ'ను డిసెంబరు 'తెలుగుజ్యోతి'లో ప్రచురించినందుకు కృతజ్ఞతలు. రచనలన్నీ వర్తమానానికి అద్దం పట్టేలాగ వుంటాయి తెలుగుజ్యోతిలో.

'హోమం' కథలో స్నేహానికి ఇచ్చిన నిర్వచన 'వ్యక్తుల మానసిక స్థితగతుల ఆధారంగ ఏర్పడుతుంది' అన్నది అక్షరసత్యం. సి.హెచ్. పుష్పలత గారి 'సినిమాలలో స్త్రీ పాత్రలు' వ్యాసం చక్కటి ఉదాహరణలతో చదవటానికి కుతూహలంగా ఉంది. 'ఆంధ్రా – అమెరికా' మూలం, అనువాదం రెండూ నచ్చాయి. మనిషిలోని మానసిక ప్రవృత్తిని సహజంగ చూపారు. 'నరుడి బ్రతుకు నటన'లోని వృద్ధుల ఆవేదన కళ్ళనీళ్ళు తెప్పించాయంటే నమ్మాలి. 'మైండ్'లో ప్రజలు వెళ్ళవలసిన పథం – దానివల్ల కలిగే సత్ఫలితాల వివరణ ఆకట్టుకున్నాయి. 'ఇవేమి కూతలు' హాస్యంగ ఉండి బాగా నవ్వు తెప్పించింది. 'ఈ అమెరికా వాళ్ళకు చైనా, జపాన్ దేశాలంటే వ్యామోహం. వీళ్ళకు ఇండియా అంటే లెక్కలేదు' అని చదివినప్పుడు బాధకలిగింది సహజంగానే. కవితలు బాగ ఇస్తున్నందుకు సంతోషం. 'యక్ష' పౌరాణిక క్విజ్ బాగుంది సుమండి! మన వాళ్ళకెంతో అవసరం ఇలాంటివి. అవి, ఇవి బాగున్నాయని చెప్పడంకన్నా రచనలు, శీర్షికలు బాగున్నాయని అంటే సరిపోతుంది. ముఖ్యంగ పేపర్, ప్రింట్ చదురుగ వుంటే, చదవటానికి అసలు ఇబ్బందిగ లేనేలేదు.

వందనాలతో,
కే. సర్వమంగళాదేవి, Fond-du-lac, WI

# అమెరికాలో నాకు స్ట్రోకు

డా॥ పి.ఎస్. రావు, West Nyack, NY

ప్రతిసారి ఇండియాకు వెళ్ళినప్పుడల్లా ఏదోరకమైన అనారోగ్యముతో తిరిగిరావడం పరిపాటయిపోయింది నాకు. 18 నెలల క్రితం, కాన్ఫరెన్సు పదహేనురోజులేకదా అనుకొని తగుజాగ్రత్తలు తీసుకొని వెళ్ళినా, తిరిగివచ్చిన మరునాడే స్ట్రోకు రావడం, ప్రస్తుతం అందులో నుంచి కేవలం ఇరవైశాతం మాత్రమే కోలుకోవడంజరిగింది.ఇంతదాకా నా భావాలు, బాధలు, అభిప్రాయాలు నాలోనే పెట్టుకున్నా, ఈ మధ్య ఈ రుగ్మత వయోబేధం లేకుండా కొందరికి రావడం మూలాన, పదిమందికి ఇందులోని సాదకబాధకాలు తెలిపినందువల్ల కొందరికన్నా 'మేలు' చేసినవాణ్ణవుతానేమోనన్న అభిప్రాయంతో ఇలా వ్రాస్తున్నాను.

మనలో చాలామందికి స్ట్రోకువయసుమళ్ళినవాళ్ళకే వస్తుందనీ, శుభ్రంగా తిని తిరిగే వారికిరాదని, ఒకవేళ వచ్చినా అందులోనుండి బాగుపడడంవల్లకాదని అపోహలు.అసలు స్ట్రోకు అంటే ఏమిటి? అందరి స్ట్రోకులు ఒకే రకంగా ఉంటాయా? ఈ స్ట్రోకులు వచ్చేముందు కనిపించే లక్షణాలేమిటి? అని డాక్టర్లుకానివారికి అర్థమయ్యేభాషలో తెలుసుకోవడం కొంతైనా మంచిది. నాకు జరిగిన నలతలు, అనుభవాలు మీకు తెలియజేయడం ఈ వ్యాసం ముఖ్యోద్దేశ్యమేగాని, వైద్యపరమైన సలహాలు అందించడం లేదు. దీనికి మీ మీ వైద్యులను సంప్రదించండి.

ఈ స్ట్రోకులు వచ్చేముందు రెండు క్షణాలపాటు కాళ్ళుచేతులలో స్పందన నిలిచిపోవడంజరుగుతుంది. మనం యిదేదో అలసటవల్ల, బరువులను మొయ్యడం వల్ల వచ్చిందని దాన్ని గురించి అంతగా పట్టించుకోకుండా పోవడం పరిపాటి. దీన్ని Transient Ischemic Attack (TIA) అంటారు. ఇవి సాధారణంగా నిజమైన స్ట్రోకు వచ్చేముందు కనిపించే లక్షణాలు. స్ట్రోకు రావడానికి ముఖ్యమైన కారణాలు నాలుగు.

1. With heart attack or afterwards associated with strenuous activities like snow shovelling, running, stress, anger etc.

2. 85% of the cases associated with high blood pressure and diabetic

3. 2% of the cases associated with tooth or other bacterial and viral infections

4. 6% during vascular or other kinds of surgery

స్ట్రోకు వచ్చినప్పుడు సాధారణంగా a blood clot in the brain (embolic) or cerebral haemorrage associated with bleeding, thrombosis కలుగుతుంది. కాళ్ళూ చేతులూ స్వాధీనం తప్పిపోయినప్పుడు వెంటనే హాస్పిటల్ ఎమర్జెన్సీకి వెళ్ళడం మంచిది. అక్కడి డాక్టర్లు Catscan, EEG, X-Rays, Blood Tests జరిపి మెదడులో కుడి, ఎడమ భాగాలలో ఏ భాగంకుంటుపడిందోనిర్ణయించి, స్ట్రోకువచ్చిన ఆరుగంటలలోపలవుతే Heparin Drip (IV) or TPA treatmentఇచ్చి blood clot dissolve చెయ్యటానికి ప్రయత్నిస్తారు. దాంతో పాటు convulsions, spasms, seizures రాకుండా Dialantin Treatment మొదలుపెడుతారు. ఈ రుగ్మత tooth infection, heart attackలతో వస్తే తగిన మందులిచ్చి తగ్గించడానికి ప్రయత్నిస్తారు.

స్ట్రోకువల్ల మెదడుకు ఎడమప్రక్క ఆక్సిజను తగ్గిపోవడం సంభవిస్తే కుడివేపు కాళ్ళు, చేతులు, ముఖకవళికలు స్వాధీనం తప్పి ఒక్కొక్కప్పుడు మాటకూడా పోతుంది. అలా కాకుండా మెదడుకు కుడిప్రక్కన సంభవిస్తే ఎడం ప్రక్క కాళ్ళు, చేతులతో పాటు మాటపోవడమో, తడబడడమో జరుగుతుంది. వీటితోబాటు మూడవరోజునుండి spasms and afterwards seizures due to electrical short circuit of brain రావడం మొదలవుతాయి. మరీ ఉధృతంగా మెదడు దెబ్బతింటే hallucinations వచ్చి పక్కమీదనుండి పడడం, గెంతడం, అన్ని రకాల ఆలోచనలు – యమధర్మరాజు తన కింకరులతో కనిపంచడం జరిగి దేవుడు కనిపించాడని ఊహించుకోవడం – మొదలైనవి జరుగుతాయి. ఈ పరిస్థితి క్రమక్రమంగా తగ్గి సుమారు మూడువారాలలోపు 80 శాతం మంది కోలుకుంటారు. అయితే ఈ స్ట్రోకు ప్రభావం మొట్టమొదట ఎంత ఆక్సిజను మెదడుకు చేరలేదో దాన్ని బట్టి ఉంటుంది. మరీ తీవ్రంగా ఉంటే కొన్ని పరిస్థితులలో రెండు మూడురోజులు మించి బ్రతుకకపోవడం, 50 శతంఒక యేడాదిదాకా Transient Attack, Repeated Strokes తోను బాధపడడం, 30 శాతం మూడు నుండి అయిదు సంవత్సరాలదాకా సరిగ్గా మాటలాడలేకపోయినా, వ్రాయలేకపోయినా చివరకు కోలుకోగలగడం, మరో 20 శాతం పూర్తిగా కోలుకోలేక వికలాంగులుగా జీవించడం జరుగుతుంది. ఇదీ స్ట్రోకుల చరిత్ర.

ఈ దేశంలో ఈ స్ట్రోకుగ్రాహకులకు మంచి పునరావాసం కలిగించే ఆసుపత్రులు చాలావున్నాయి. ఇందులో Physical, Occupational, Speech, Swimming Pool and Excercise Therapy ల తరగతులు ఉంటాయి. మామూలు ఆసుపత్రులలోలాగా Neurologist and Experienced Nurses perform regular diagnostic tests every day. అక్కడ ఉన్న రోజుల్లో తిండి తింటున్నప్పుడు ఎక్కిళ్ళు అవీ రాకుండా సరిగ్గా మ్రింగుడుపడుతుందో లేదో చూడడానికి ఒక ప్రత్యేక నర్సు, స్నానం చేయించి డ్రెస్సింగ్ చేయించడానికి ప్రత్యేక థెరపిస్టు వుంటారు. మెదడులో కలిగిన అవకతవకలను భగవంతుడు తప్ప అన్యులు బాగుచేయలేకపోయినా, ఈ థెరపిస్టుల ప్రోద్బలంతో కొంత బలం చేకూరి మళ్ళీ బ్రతకాలని జీవితం మీద ఆశ కలుగుతుంది. ఆరువారాలపాటు ఇక్కడ గడుపుతే క్రమంగా నడక, మాట, మన పనులు మనం చేసుకోవడం వస్తాయి. ఆ తరువాత కాలికి, చేతికి బ్రేసెస్ వేసి వీల్‌చైర్‌లో ఇంటికి పంపి మరో ఆరునెలలపాటు ఇంటి దగ్గరగా ఉన్న ఆస్పత్రిలోగాని, ఇంట్లోగాని ఈ పునరావాస కార్యక్రమాలు జరిపిస్తారు. ఈ కాలంలో ప్రతివారిని బాధపెట్టే విషయాలు ముఖ్యంగా నాలుగు, Finances, Health, Life and Disability Insurances. చాలామంది ఉద్యోగస్తులకు Long Term Disability and if not available Social Security Disability లతో గడపవచ్చు. మీ ఉద్యోగపు భీమా అయిపోతే రాష్ట్రం వాళ్ళు COBRA Insurance cover చేస్తారు. సోషల్‌సెక్యూరిటీవాళ్ళ డిజెబిలిటీతో రెండు సంవత్సరాలు గడిపిన తరువాత గానీ, 65 సంవత్సరాలు దాటిన తరువాతగానీ మెడికేర్ ఇస్తారు. వీటివల్ల కొంతైనా మనశ్శాంతి కలుగుతుంది.

ఈ పరిస్థితులలో కాలు, చెయ్యి కదపకపోయినా ముఖ్యంగా కావలసింది మరో మనిషిసాయం. కాస్త ధైర్యం చెప్పి మనస్థైర్యం కలిగించే స్నేహితులు ముఖ్యం. ఈ విషయాలలో మనం చాలా అదృష్టవంతులమనే చెప్పాలి. మన జీవితభాగస్వాములు, స్నేహితులు ఇది దైవకర్తవ్యంగా భావించి బాధ్యతలను

స్వీకరిస్తారు. అదే అమెరికా విధానాలననుసరించినవారికి ఒంటరితనం, నర్సింగుహోములు, బెంగలు తప్పవు. ఈ బెంగలవల్ల మెదడులో కల్లోలాలు ఏర్పడి ఉన్నట్టుండి కాళ్ళు, చేతులు వణకడం, మూర్ఛలు, ఫోకల్ సీజర్స్ రావడం మొదలవుతాయి. వీటిని అనుభవించడం నేర్చుకోవాలి తప్ప బెంబేలు పడి డాక్టర్లదగ్గరకు వెళితే వాళ్ళేమీ చేయలేరు. వీటికి మందులేమీ ఇంతవరకూ లేవు. ఈ సమయంలో చాలామందికి విపరీతమైన కోపాలు, ప్రతి చిన్నవిషయానికీ యాగీపెట్టడం జరుగుతూంటుంది. చూసేవాళ్ళకూ, చేసేవాళ్ళకూ మనస్సుకు బాధకలిగినా ఇవన్నీ క్షణమాత్రాలేననుకొని భరిస్తూండడం అలవాటుచేసుకోక తప్పేముంది! అందరూ బాగున్నారా అని అడిగినప్పుడు ప్రెట్టీగుడ్, బాగుందండి అనడం నేర్చుకోవాలి. ఎప్పుడు బాగవుతుందండి అంటే దానికి సమాధానం ఒక చిరునవ్వేగానీ, బాధపడగూడదు. ఆ భగవంతుడి దయ, అదృష్టాలను బట్టి ఒకటి నుండి పది సంవత్సరాలు పట్టవచ్చు!

ఈ పునరావాససమయంలో తీసుకుంటున్న మందులవల్ల ఇతర వ్యాధులు కలుగకుండా, బరువు ఎక్కకుండా, గుండె, శ్వాసకోశాలకని తీసుకున్నమందులవల్ల మూత్రపిండములకు రుగ్మతలు రాకుండా ప్రతి మూడునెలలకొకసారి వైద్యుల పర్యవేక్షణలో చెకప్‌లు చేసుకుంటూండాలి.

అయితే 50 సంవత్సరములుదాటిన వారికి ఇలాంటి స్ట్రోకులు, హృద్రోగాలు రాకుండా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. బరువెక్కకూడదు. వైద్యపరీక్షలు నిర్ణీతమైన సమయాలలో చేయించుకోవాలి. వాటితోపాటు డాక్టరు సలహాలతో ఒక 80 మిల్లీగ్రాముల అస్పిరిన్ మాత్ర, ఒక వెల్లుల్లి ముక్క లేక జీఎజి మాత్ర వేసుకుంటే మంచిది. కొందరు హోమియోపతిమాత్ర సర్క్యులర్ ఫోర్స్ కూడా వాడుతారు. భవిష్యత్తులో స్ట్రోకు వచ్చిన వెంటనే TPA infuse చేసి పదినిముషాలలో బ్లడ్‌క్లాట్‌ను కరగించి, రక్తస్రావాన్ని యథావిధిగా అయిపోయి మనిషి పూర్తిగా కోలుకొని నడిచివెళ్ళేరోజులు మున్ముందు వస్తున్నాయి. అదీగాక క్రొత్తమందులు CETOCELINE AND LUBE LUZOLE మెదడుమీద పనిచేసి మూర్ఛలు, వణకడాలు అసలు రాకుండాచేసే సూచనలు కనిపిస్తున్నాయి.

*ఇలా నా అనుభవాలు వ్రాసి పరిస్థితులు వివరించి నాకు తోచిన మార్గాలు వ్రాశాను. మీ అనుభవాలు మరోలాగ ఉండవచ్చును. నేను డాక్టరుని కాను, ఫార్మసిస్టును కాను. కాబట్టి మీకేమైనా వైద్యసంబంధ సలహాలు కావలెనంటే మీ మీ పర్సనల్ డాక్టర్లను, ఫార్మసిస్టులను సంప్రదించండి.*

**(పైన ప్రచురించిన వ్యాసం రచయిత స్వంత అభిప్రాయాలు. తెలుగు జ్యోతి కాని, తెలుగు కళా సమితి గాని బాధ్యులు కారు. ...॥సం॥)**




# మన పూజలూ-ఆచారాలు

పి.ఎస్. రావు, Clarkstown, NY

1. ద్వారాలకు తోరణాలెందుకు కడుతారు?
2. ఇంటిముందు పేడనీళ్ళు ఎందుకు చల్లుతారు?
3. ఇంటిముందు బియ్యపుపిండి ముగ్గులెందుకు వేస్తారు?
4. ఇంటిగుమ్మానికి గడపకు పసుపుకుంకుమలు పెడతారెందుకు?
5. విగ్రహారాధనకు అంతరార్థమేమిటి?
6. నమస్కారములో సంస్కారమేమిటి?
7. దీపం వెలిగించడమెందుకు?
8. గంటను మ్రోగించడమెందుకు?
9. కర్పూరంతోనే హారతెందుకు ఇస్తారు?
10. కొబ్బరికాయ కొట్టడంలో అంతరార్థమేమిటి?
11. నైవేద్యంలో తియ్యని పదార్థాలనే ఎందుకు నివేదన చెయ్యాలి?
12. ప్రతిపూజలో కలశస్థాపన ఎందుకు చేస్తారు?
13. దేవాలయంలో ఎన్ని ప్రాంగణాలు వుంటాయి? ఎందుకు?
14. విష్ణ్వాలయంలో గరుత్మంతుడు, శివాలయంలో నంది, రామాలయంలో హనుమంతుడు, వినాయకుడిముందు మూషికము ఎందుకు ఉంటాయి?
15. ప్రదక్షణలో అర్థమేమిటి? ఎన్ని సార్లు ఎందుకు చెయ్యాలి?
16. విష్ణువుకు తులసి, శివునికి బిల్వపత్రంతో అర్చనచేస్తారు. ఎందుకు?
17. గుడిగోపురం ఏమి గుర్తుకు తెస్తుంది?
18. గుడిలో అన్నీ మూడుసార్లు చేస్తారెందుకు?
19. తులసిమొక్క ప్రతి యింటిముందు ఎందుకు వుంటుంది?
20. జపమంటే ఏమిటి? ఎలా, ఎందుకు, ఎప్పుడు చేస్తారు?

**(పై ప్రశ్నలకు 16 కన్నా ఎక్కువ సరియైన సమాధానాలు పంపినవారికి $25.00 MACY's Gift Certificate పంపబడుతుంది. శ్రీ పి.ఎస్. రావుగారిదే తుది నిర్ణయము. ఇందుకు ఉత్తరప్రత్యుత్తారాలు జరుపబడవు. సమాధానాలు మార్చి 15, 1998 లోపల పంపండి.)**

* "ఏది కొనాలన్నా నాలుగుచోట్ల విచారించి కొనాలి" అని శ్రీమతి అవతారం రోజూ మిస్టర్ అవతారంతో చెప్తుంటుంది. ఒకసారి మిస్టర్ అవతారానికి కార్డు కావలసి వచ్చింది. అందుకని నాలుగు పోస్టాఫీసులకి వెళ్ళి కార్డు వెల విచారించి ఐదవ పోస్టాఫీసులో పదిహేను పైసలిచ్చి కార్డు కొనుక్కొని తృప్తిగా ఇంటిముఖం పట్టాడు.

**F97090806**: Looking for fair,tall, handsome young dentist\docotr, 26-29 yrs. Telugu Kapu, from good family for sisite 22 yrs. very slim, fair doing finaly yr Dental (BDS) in India. If interested please call (201) 244-9572 after 7 PM

**F97080996**: Telugu Brahmin parents invite correspondence for their professional daugher 25, 5'3", fair, born and raised in USA - from US raised or settled professionals. Please respond with biodata and photo to the address given below.

**F98011001**: Telugu Brahmin parents, Koundinyasa Gotram, seek a groom for their daughter, 26 yrs., height 5'4½", MS (Biology), F-1 Visa. Send biodata with photo to the address given below.

**F98011011**: Correspondence invited from professionals, non-smokers, non-alcoholics, vegetarians, US Educated, for Telugu Brahmin Attorney, Educated here, 28 yrs, 5'3", US Citizen, employed in Manhattan. Family from Mid-Atlantic Area, P.O.Box 2319, Jenkintown, PA 19046.

**M97070776:**Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son,30,5'8½",fair complexion, green card holder, software systems qualified and working for an international computer company in Atlanta. Please call (610) 391-1473

**M97080786:** Telugu brahmin parents settled in US for their son, in 4th year Medial School in USA, very fair, 5'4", 1971, inivite biodata and photo from eligible girls in US or from India.

**M97080796**: Telugu brahmin parents invite correspondence for their physician son 28, 5'6" born and raised in USA from US raised or settled professionals. Please respond with biodata and photo to the address given below.

**M97090804**: Hindu parents invite alliance for their handsome engineer son 27 yrs., 5'10" from good family, educated, beautiful girls, 22-25 yrs, 5'6"-5'8". Please reply with biodata and photo to the address given below.

**M97110813:** Well-settled Telugu Speaking Brahmin Physician parents in U.S.A. seek alliance for their 5'11 1/2" smart, handsome son, M.B.A., from beautiful, tall, accomplished, talented professional girls between ages 25 and 29 with similar background in U.S.A./India/UK/Canada. Please respond with photo and bio-data to the address below.

**M98010821:** Correspondence invited from Brahmin girls with H1 visa/US Citizens/Green card holders getting citizenship shotly, for handsome Telugu Brahmin Doctor, 31, 5'6"/120 lb/excellent USMLE scores. Pl. respond with returnable photograph for early marriage.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: Serial number; Next digit: Number of times it appeared.**

## THE EMPIRE OF MY DREAMS

The place of my dreams
is a place of solitude.
It is a land of one's own.
An eldorado housing a second nature.
Its sands have footprints of faith
which every traveller treads on.
And its history is written
in red letters.

Peers and bards there are many -
Who sing the blues
in an ubiquitous tone.
One culture and one faith -
And truth, the one God to follow.
Not Summer, Winter, Autumn or Spring,
One season flowering
all through the year
Adds color to the reigning land.
Ups and downs there are none,
Sorrows shun this land.
The numbers flow in rhapsody
To make a Heaven on Earth -
A habitable shape of
the empire of my dreams.

--- Bulusu Lakshman
Edison, NJ



# V. Sandhi

V. Vemuri

Sandhi is a specialized operation found in Sanskrit, and this technique also found its way into many Indian languages. The word *sandhi* means 'union, junction'. The 'rules of sandhi' describe the manner in which vowels and consonants in different words are modified when two words are brought together and pronounced in quick succession. This process allows one to combine roots, suffixes and prefixes in innumerable combinations to generate a variety of new words with different shades of meaning.

## 1. Sandhi in Sanskrit

The two most popular sandhis in Sanskrit are "the elogation of vowels" sandhi and the "growth" sandhi. Both these sandhis are equally popular when Sanskrit words are used in Telugu.

### A. "Elongation of Vowel" Sandhi

**Case 1:** The three vowel pairs in question are: a, a; i, i; u, u. When these vowel pairs join themselves, the result is the correspoonding long vowel. That is,
a, a + a, a ---> a
i, i + i, i ---> i
u, u + u, u ---> u

Ex. 1: హిమ + ఆలయ ---> హిమాలయ

hi-ma + a-la-ya ---> hima-laya, **not** himalaya
snow + abode ---> abode of snow

Ex. 2: నియమ + అనుసారం ---> నియమానుసారం

ni-ya-ma + a-nu-sa-ram ---> niyamanusara
rule + according to ---> according to rule

In the above two examples, the first long a on the right side of the arrow is the result of sandhi.

Ex. 3: కవి + ఇంద్రుడు ---> కవీంద్రుడు

ka-vi + i-ndru-δu ---> kavindruδu
poet + king ---> king of poets

The long i on the right side of the arrow is the result of sandhi.

**Case 2:** The three vowel pairs in question are once again: a, a; i, i; u, u. When a or a join i or i the result is *e*. When a or a join u or u the result is *o*, as shown below:
a, a + i, i ---> e
a, a + u, u ---> o

Ex. 1: పరమ + ఈశ ---> పరమేశ

pa-ra-ma + i-s'a ---> parames'a

Ex. 2: గణ + ఈశ ---> గణేశ

ga-na + i-s'a ---> ganes'a

Notice that the long e on the right side is the result of sandhi. The underlined n is not a long n; the underline is used to indicate the retroflexed nasal consonant.

Ex. 3: పాండవ + ఉద్యోగ ---> పాండవోద్యోగ

pam-δa-va + u-dyo-ga ---> panδavodyoga

Ex. 4: చంద్ర + ఉదయ ---> చంద్రోదయ

can-dra + u-da-ya ---> can-dro-daya
moon + rise ---> moonrise

Here, the first long o on the right side is the result of sandhi.

### B. "Growth" Sandhi

This popular sandhi in Sanskrit is equally popular when Sanskrit words are used in Telugu. The rule here is shown below.

a, a + e ---> ai
a, a + o ---> au

The vowels *ai* and *au* are called the "growth" (vriddhi) forms respectively of i, i and u, u.

If the vowels e, ai, o, au appear at the beginning of the second word when the first word ends in a, a; then the later replace the former. That is,

Ex. 1: ప్రతి + ఏక ---> ప్రత్యేక

pra-ti + e-ka ---> pra-tye-ka
distributive prefix + one ---> each

Ex. 2: మహా + ఔన్నత్యము ---> మహౌన్నత్యము

ma-ha + au-nna-tya-mu ---> mahau-nnat-yamu

Ex. 3: ఇతి + ఆది ---> ఇత్యాది

i-ti + a-di ---> i-tya-di
thus + so on ---> et cetera

### C. Consonant Sandhi

**Case 1:** Before vowels and voiced consonants other than nasals, the voiceless plosives are voiced.

That is, under the above conditions ka, ca, τa, ta, pa are replaced respectively by ga, ja, δa, da, ba. In linguistics this operation is indicated, symbolically, as

ka>ga, ca>ja, τa>δa, ta>da, pa >ba

Ex. 1: జగత్ + ఈశ ---> జగదీశ

ja-ga-t + i-s'a ---> ja-ga-di-s'a
world + lord---> lord of the world

Ex. 2: భగవత్ + గీత ---> భగవద్గీత

bha-ga-vat + gi-ta --->bha-ga-vad-gi-ta
devine + song --> song of the Lord

This type of sandhi is alright in creating Sanskrit phrases. However, when this is indiscriminately imported into Telugu it could lead to awkward tranformations of letters. When the sandhi is unravelled to decipher the meaning, one tends to forget to replace the voiced plosives by the original voiceless ones. Examples of such awkward formations are గల్పిక, గనుక which should have been కల్పిక and కనుక.

**Case 2:** Before nasal consonants all plosives become corresponding nasals. That is,

ka, ga > ñ, ca, ja > ñ, τa, δa > n
ta, da > na, pa, ba > ma

Examples of this are found in highly Sanskritized words and this is best left for future study.

**Case 3:** *t* before voiced *ja* or *la* becomes, respectively *ja* or *la.*

Ex. 1: సత్ + జనులు ---> సజ్జనులు

sat + ja-nu-lu ---> sa-jja-nu-lu
good + people --> good people

**Case 4:** *t* and *d* before voiceless *ca* becomes *ca.*

Ex. 1: సత్ + చిత్ + ఆనంద ---> సచ్చిదానంద

sat + cit + a-nanda ---> sa-cci-da-nanda
existence + thought + bliss --> pure consciousness

**Case 5:** Final *s* not preceded by *a* or *a* becomes *r* before a vowel or a voiced consonant.

Ex. 1: నిస్ + భయం ---> నిర్భయం

nis + bha-yam ---> nir-bha-yam
without + fear ---> fearless

**Case 6:** Final *-as* becomes *-o* before a voiced consonant.

Ex. 1: అధస్ + ముఖం ---> అధోముఖం

a-dhas + mu-kham ---> a-dho-mu-kham
down + face ---> downward

## 2. Sandhi in Telugu

In Telugu, when two words are joined, the last vowel in the first word vanishes and the first vowel in the second word survives. Sandhi need not happen every time two words are joined; it can be mandatory, optional or non-existent. The modern trend is to use sandhi wherever it is essential and avoid its use wherever it is optional.

### Case 1: 'a' Sandhi

a, a + a, a ---> a

Ex. 1: చింత + ఆకు ---> చింతాకు

cin-ta + a-ku ---> cinta-ku
tamarind + leaf ---> tamarind leaf

Ex. 2: సీత + అమ్మ ---> సీతమ్మ

si-ta + a-mma ---> sita-mma
name + honorific suffix for revered women --> name

Other examples are: మేనత్త, రామన్న.

### Case 2: 'i' Sandhi

i + a, e --->?

Ex. 1: ఏమి + అంటివి ---> ఏమంటివి

e-mi + an-τi-vi ---> e-man-τi-vi
what + did you say ---> what did you say?

Ex. 2: వాడికి + ఇచ్చేను ---> వాడికిచ్చేను

va-δi-ki + i-cche-nu ---> va-δi-ki-cche-nu
to him+ I gave ---> I gave him

### Case 3: 'u' Sandhi

u + e ---> e

Ex. 1: రాముడు + ఎక్కడ ---> రాముడెక్కడ

ra-mu-δu + e-kka-δa ---> ra-mu-δe-kka-δa
Ramudu + where ---> Where (is) Ramudu?

Ex. 2: నేను + ఉన్నాను ---> నేనున్నాను

ne-nu + u-nna-nu ---> ne-nunna-nu
I + exist ---> I exist (I am)

### Case 4: 'τ' Sandhi

u + i --->τi, u + e---> τe, u + o---> τo, etc.

Ex. 1: పెంకు + ఇల్లు ---> పెంకుటిల్లు

pen-ku + i-llu ---> pen-ku-τi-llu
tile + house ---> tile-roofed house

Ex. 2: మదపు + ఏనుగు ---> మదపుటేనుగు

ma-da-pu + e̲-nu-gu ---> ma-da-pu-ʈe̲-nu-gu
with fat + elephant ---> an elephant in rut

Ex. 3: సముద్రము + ఒడ్డు ---> సముద్రపుటొడ్డు

sa-mu-dra-mu + o-δδu---> sa-mu-drapu-ʈo-δδu
sea + shore ---> sea shore, beach

Ex. 4: పల్లె + ఊరు ---> పల్లెటూరు

pa-lle + u̲-ru---> pa-lle-ʈu-ru
countryside + town ---> village

Ex. 5: తేనె + ఈగ---> తేనెటీగ

te̲-ne + e̲-ga---> te̲-ne-ʈi̲-ga
honey + fly ---> honey bee

**Case 5:** Sandhi with repeated words. The vowel at the beginning of the repeated word is omitted.

Ex. 1: ఆహా + ఆహా ---> ఆహాహా

Ex. 2: అక్కడ అక్కడ--> అక్కడక్కడ

Other examples: ఓహోహో, అప్పుడప్పుడు.

**Case 6:** Sandhi when cardinal numbers are transformed into ordinals.

Ex. 1: రెండు + అవ ---> రెండవ

Ex. 2: ఎనిమిది + అవ ---> ఎనిమిదవ

**Case 7:** Sandhi when the second word is a suffix for a quantitative measure.

Ex. 1: మూర+ ఎడు ---> మూరెడు

Ex. 2: జాన+ ఎడు ---> జానెడు

Ex. 3: వీసె+ ఎడు ---> వీసెడు

Ex. 4: పుట్టి + ఎడు ---> పుట్టెడు

Ex. 5: దోసిలి + ఎడు ---> దోసెడు

Ex. 6: పిడికిలి + ఎడు ---> పిడికెడు

In the first three cases, the sandhi is straight forward. In the last two cases, the లి is eliminated and the penultimate CV combination is modified by the domination of the ఎ sound.

**Case 8:** Sandhi when the second word is a suffix indicating action. Here the suffix ఎను or ఏను indicates action that has already taken place.

Ex. 1: ఇచ్చు + ఎను ---> ఇచ్చెను, has given

Ex. 2: కొట్టు + ఎను ---> కొట్టెను, has beaten

Ex. 3: ఇచ్చు + ఏను ---> ఇచ్చెను, has given

Ex. 4: కొట్టు + ఎను ---> కొట్టెను, has beaten

The suffix ఉన్నాను indicates action that is going on.

Ex. 5: చదువుతు + ఉన్నాను ---> చదువుతున్నాను

**Case 9:**

u + a, a̲ ---> a̲

Ex. 1: ఇల్లు+ ఆలు ---> ఇల్లాలు

i-llu + a̲-lu ---> i-lla̲-lu
house + woman ---> housewife

**Case 10: 'r' sandhi**

Ex. 1: పేద + ఆలు ---> పేదరాలు

pe̲-da + a̲-lu ---> pe̲-da-ra̲-lu
poor + woman ---> poor woman

Ex. 2: ధీర + ఆలు ---> ధీరురాలు

dhi̲-ra + a̲-lu ---> dhi̲-ru-ra̲-lu
brave + woman ---> brave woman

## 3. Vocabulary

(a) The following are doublets. No sandhi is involved, but the words are written together.

| | | |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | ఆస్తిపాస్తులు | జన్మభూమి |
| రంగులరాట్నం | మంగళవారం | భారతదేశం |
| తల్లిదండ్రులు | భార్యాభర్తలు | ఆలుమగలు |
| ధర్మయుద్ధం | శనిగ్రహం | కేంద్రప్రభుత్వం |
| శాకాహారం | శంకుస్థాపన | గుర్రబ్బగ్గీ |

(b) Read the following words where a sandhi is involved.

ఇల్లు + కి ---> ఇంటికి
కన్ను + కి ---> కంటికి
పన్ను + కి ---> పంటికి

## 4. Exercises

1. Read the following phrases aloud. Is there a sandhi? If so, separate the constituent words. To help you, the English meanings are shown.

లక్షాధికారి, Lord of a lakh, a rich person

న్యాయాన్యాయాలు, justice and injustice

2. Read the following Telugu phrases aloud and separate the sandhi into its constituent parts. To help you, the English meanings are shown.

ఏమంటివి? What did you say?

రాముడెక్కడ? Where is Ramudu?

నన్నడిగేడా? Did he ask me?

# మెఱపులు : ఎందఱో మహానుభావులు

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

దూర్వాసుడు, విశ్వామిత్రుడు, సత్యభామ : వీరందఱకు గల ఒక సామాన్య గుణం ఏమిటి ? అహంభావం! దూర్వాసుడు మహాతపస్వి, కాని త్రిమూర్తులలో ఎవరు శ్రేష్ఠతముడో నిర్ణయించబూనాడు. విశ్వామిత్రుడు, మహా తేజస్సంపన్నశాలి, కాని త్రిశంకువును బొందితో స్వర్గానికి పంపజూచాడు. సత్యభామ అతి సౌందర్యవతి, కృష్ణునికి ముద్దుల భార్య, కాని తన ఆభరణాల బరువుతో ఆయనను సులభంగా తూచగలనని విఱ్ఱవీగింది.

ఇందలి ప్రతి ఒక్కరికి తుదిని అహంకారం వదలి, జ్ఞానోదయం అయింది, వారి అదృష్టకారణంగా. అలాంటి అదృష్టం లేక అహంకారంతో కొట్టుకుంటూ ఉండే వారినెందఱనో మనం చూస్తూ ఉంటాము, ఇతిహాసాలలోనే కాదు నిజ జీవితంలో, మన చుట్టు ప్రక్కలనే. ఈ దృశ్యం గమనించి విశ్లేషిస్తే దాని ఆంతర్యం గుఱించిన వివరాలు కొన్ని బైటపడతాయి.

ఒక ఉదాత్తమైన రూపం స్వవిశ్వాస–అహంకారం. అనగా తనకు గల నైపుణ్యం, పాండిత్యం, ప్రజ్ఞ, అనుసరించి తనకు నిశ్చయంగా ఉన్న అర్హతను విపరీతంగా అనుభవించి అహంకారం పెంచుకుంటారు. ఇదొక శ్రేణి. వారి అహంకారానికి తగిన హేతువు ఉన్నది– అర్హత. అయితే దానికి అహంకారానికి గల భేదన రేఖను దాటినప్పుడు జనులు వారి అర్హతను గౌరవిస్తారు కాని, వారు పెంచుకొన్న అహంకారాన్ని గర్హిస్తారు. ఉదాహరణకు, అతి విజ్ఞానవంతుడైన కవీశ్వరుడు ఏ వాల్మీకినో తర్జుమా చేస్తూ, మూలంలో కన్న ఎక్కువ సొగసుగా కొన్ని ఘట్టాలను విరచించితే, అతని ప్రజ్ఞ మనకు ముదం కూర్చుతుంది కాని, ఆ విషయం ప్రగల్భస్థాయికి ఎత్తి తనకు తానే నినదిస్తే, అది అహంకార లక్షణం అవుతుంది. మొదటి పేరాలో పేర్కొన్న వ్యక్తులు కూడ ఈ లెక్కకు వస్తారు. ఈ తరగతి అహంభావులను జనం క్రమంగా ఒక కన్ను మూసి అభినందిస్తూనే ఉంటారు, వారి ప్రజ్ఞ స్వయంస్ఫోరకం కాబట్టి. (వారి తోడి వ్యాసక్తులలోని వాల్మీకిమ్మన్యులు మాత్రం తమకు తెలు కుట్టినెట్లు ఈసుతో దద్దరిల్లుతారు.) ప్రజ్ఞ బుద్ధి సంబంధికము, కాని అహంభావం ఇంద్రియలోల గుణం. మొదటిదికల్గిన వారికందఱకు, రెండవది అణచుకొనగల శక్తి మనస్సు సంపూర్ణంగా ప్రసాదిస్తుంది అనుకొనలేము.

రెండవదానిని గుప్త – అహంకారం అనవచ్చును. ఇది ఎందఱో పెద్దలు, పిన్నలు వివిధరూపాలలో ప్రదర్శిస్తూ ఉంటారు. ఇది అంత సులభంగా మనం నిర్దేశించలేని చక్కని ఉదాహరణ మన దేశపిత, మహాత్మాగాంధీయే. కోపపడక వినండి. ఆయన చివరిరోజులలో– అనగా ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన తొలిదినాలలో – మన ప్రభుత్వానికి, పాకిస్తాన్ ప్రభుత్వానికి, విడిపోయిన అన్నదమ్ముల పంపకము పేచీలలో ఒకటి తీవ్రమైనది రేకెత్తింది. వారికి మననుండి ఎన్నో కోట్ల రూపాయలు పంపకం లెక్కలక్రింద రావలసి ఉన్నదని వారు పట్టుపట్టారు. అది లెక్కల ప్రకారం అసవ్యం అని భారత ప్రభుత్వం నిర్ణయించింది. కాని మహాత్ముడు 'ఇస్తే కాని నేను ఉపవాసానికి పూనుకుంటాను' అన్నాడు. ప్రధానమంత్రి, ఉపప్రధాని,అందఱు వెంటనే ఆయన "ఆజ్ఞ" ను శిరసావహించారు.

ఈ సన్నివేశం జాగ్రత్తగా విశ్లేషిస్తే మహాత్మునికి తన ఉపవాస – ఆయుధం మీద ఉన్న విశ్వాసం, "అది ఎంత బలవంతమైనదో చూడండి" అన్న అహంకారం మెల్లగా మనకు గోచరిస్తుంది. స్వాతంత్ర్య పూర్వం సాధనంగా ఇంగ్లీషు వారి మీద ఉపయోగించిన ఈ ఆయుధం స్వాతంత్ర్యానంతరం ఇలా ఉపయోగించబడింది. దాని గమనార్హమైన లక్షణం ఏమంటే, భారత ప్రభుత్వం తన ఆయుధానికి లొంగకపోదు అన్న ధీమా. ఇది వెనుకటివలె, అయుక్తంగా పరిపాలిస్తున్న విదేశీయులను తఱిమివేయటానికి ఇదొక సాత్వికమార్గం అన్న విశ్వాసం క్రిందకురాదు.

ఇంతకన్న సులభంగా నిజమనిపించే కొన్ని దైనందిన విషయాలు గమనించుదాం. ఒక యువతికి ఒక పేదవారి యింటిలో ఒక నూలు చీరె పెట్టారు, వరలక్ష్మీవ్రతం అయిన తరువాత. అది తీసుకు తన యింటికి వెడుతూనే తోడి ముత్తైదువులతో ఆమె అంటుంది: "చూడండి, ఎలాంటి చీరె పెట్టారో " అని.

అమెరికాలో డాలర్ దుకాణాలు ఉన్నాయి గదా. అందులో ఏ వస్తువయినా డాలరే ఖరీదు. కొన్ని కొన్ని వస్తువులు– అవే–పెద్ద దుకాణాలలో ( మేసీ వంటి వాటిలో) నాలుగైదు డాలర్లు ఉంటాయి. అయినా అక్కడకు పోయి ఏవైనా చూతాము అంటే పెదవి విఱుస్తారు కొందఱు, అంత తక్కువ ధర దుకాణాలలో కొనటమేమిటి అన్నట్లు.

తమ తాహతుకు కొంచెం క్రిందుగా ఉన్నవారు, పాపం, ఎన్నిసార్లు పిలిచినా, వారి ఆహ్వానం అంగీకరించి వారి యిళ్ళకు వెళ్ళరు కొందఱు వ్యక్తులు. తడవకొక కారణం సృష్టిస్తూ ఉంటారు. ఏ విరోధాలో అలాంటి బలమైన కారణాలో ఉంటే తప్ప, ఈ ప్రవర్తన కూడ గుప్త–అహంకారంగానే పరిగణించవలసి ఉంటుంది.

దీనికి మఱొక స్వరూపం ఇది : ఇతరులయెడ తాము ఏ విధమైన అహంభావ ప్రవర్తనను చూపించరు. కాని తాము మాత్రం ఒక భిన్న సాంఘిక ఉపసమాజంగా పరిగణించుకొని కొందఱు, పెద్దల సమావేశాలకు పార్టీలకు మాత్రమే వెడుతూ, తమ పరస్పర–సంబంధ వల్లరిని పైమెట్టులోనే నార్లు పోసుకుంటూ ఉంటారు. నిజానికి వారెవ్వరికి ఏ విధమైన కోపకారణం ఈయరు. కాని వారి అతి ప్రత్యేకతాప్రయత్నాలలో, చర్యలలో గుప్త అహంభావం బీజప్రాయంగా పసిగట్టగలం.

ఇంకొకటి రిక్త–అహంకారం. ఒక విధంగా అన్ని రకములయిన అహంకారాలు రిక్తములే. ఇక్కడ దాని ప్రత్యేకార్థం ఏమంటే, అనవసరంగా, తానే ఆపాదించుకొన్న ఆధిక్యస్థితిలో ప్రవర్తించే విశేషస్వరూపం, అని. ఒక చిన్న ఉదాహరణ ఇస్తాను. నేనొకనాడు ఒక పెద్దమనిషికోసం ఫోను చేశాను, ఆయన నిజంగా ప్రాజ్ఞుడు. ఆయన కూతురు రిసీవర్ తీసికొంది, ఆయన ఇంట్లోలేరంటూ. 'సరే నాకు వారిని ఫోను చేయమనండి' అని నంబరు ఇచ్చేలోపుగానే నామీద చదివింది "ఆయన చేయరండి. మీరే చేయండి. ఆయన చాలా 'బిజీ' అండి" అని. నేను తిరిగి మాట్లడేలోపున రిసీవర్ ధన్‌మని క్రింద పెట్టింది. తిరిగి నేను చేశాను. నా గొంతు గుర్తు పడుతూనే "ఆయన చాలా 'బిజీ' మనిషి అండి" అంది. నేను కొంచెం ధైర్యంచేసి "నేనూ 'బిజీ' మనిషినేనండి" అన్నాను. మఱల రిసీవర్ చట్టుమని పారవేసింది. నా అదృష్టం అంతే అనుకొని, ఇంకా నాణాలు వ్యర్థం చేసికొనకుండా, ఫోన్‌బూత్ నుంచి బైటపడ్డాను. (ఆమె, పాపం, ఏ పదేళ్ళపిల్లో అనుకుంటారేమో, కాదు, కాదు, ఈ వ్యాసం అర్థం చేసికోగలదు, చదువతలచుకుంటే.) చివరి రూపాన్ని స్పందిత–అహంకారం అందాం. విచిత్రమేమంటే, వారిలో నిజంగా అహంకారం ఉన్నదని కాదు, వారి ప్రవర్తనకు స్పందించే వారిలో– ప్రత్యేక కారణాల వలన–వారిలో

అహంకారం ఉన్నదనిపిస్తుంది. దీనికి దోహదమిచ్చే పరిస్థితులలో ప్రధానమైనవి కొన్ని ఉన్నాయి. ఒకటి, వీరికి ఏదో కారణంగా–బహుశా ప్రజ్ఞాస్వల్పత వలననైనా–తమలో తక్కువతనం ఏదో ఉన్నదన్న ఉద్దేశ్యంతో కాని, ఉండికాని ఎదుటివారిలో అహంభావం కనిపెడతారు. ఈ విశ్లేషణలోని ముఖ్యాంశం ఏమంటే, వారిలో అహంభావం ఉండకపోవచ్చును, కాని వీరిచూపులో వారికి ఉన్నట్లు అనిపిస్తుంది. వీరి తప్పు భావనకు, వీరిలో ఉన్న ఈర్ష్యాస్వభావం కూడ ఒక బలమైన, కాని తాము తెలిసికొనని, కారణం కావచ్చును. మనస్తత్వశాస్త్రరీత్యా ఇంకా ఆలోచిస్తే, తమ తక్కువతనానికి, తమ స్థానానికి తమ్ము తాము సమర్థించుకొని కొంత శాంతి పొందటానికి ఇలాంటి స్పందిత–అహంకారం కొంత ఉపకరిస్తుంది. "చూడు వారెలాఉన్నారో......" అన్న స్పందన వైఖరితో తమ్ముతాము ఉపశమించుకో ప్రయత్నిస్తారు.

ఈ వ్యాఖ్యలో తరువాతి ప్రశ్న అహంకారానికి కారణాలేమి అని. ఇది సూక్ష్మంగానే ముగిస్తాను. అనేకమైన విషయాలు పట్టికలాగా పేర్కొనవచ్చును గాని, అన్నింటికి అతీతమయినది ఆ పట్టికలోని స్థితులను అదుపులో పెట్టుకొనలేని బుద్ధి–స్వల్పతయే. పట్టికలో చేర్చవలసినవి కలిమి, ప్రజ్ఞ, పదవి, వంశము. చాలమంది వ్యక్తుల అహంకారస్వభావం విశదీకరించవలెనంటే ఈ స్థితుల ప్రభావం విస్మరించలేము. కాని వీటినన్నింటిని అంకుశం క్రిందకు తేగల్గినది రజోగుణం త్రొక్కిపట్టి సత్వగుణం పెంపొందించుకొనటం. ఇదే భగవద్గీతలో భగవాన్ పేరున వ్యాసులవారు పదే–పదే నిజంగా పదేపదే–వచించిన గూఢ సందేశం. ఇది లోపించి మిగత కృత్రిమ, లేక అర్థహార్దిక, ప్రయత్నాలతో అహంకారం తగ్గించుకోచూస్తే ఫలితం స్పష్టంగా ఉండదు.

ఈ గీతాసందేశం అందఱకు అత్యవసర–ఔషధం. ఏలనంటే దూర్వాసునినుంచి నాదాకా ఎల్లరకు ఏ కొలదిగానో అహంకారం–బీజప్రాయంగానైనా–ఉంటుంది. ఎందఱో మహానుభావులు, అందఱకును అహంభావమే. అది అతి మితంగాను, నియంత్రితంగాను ఉండటం బహుశా వ్యక్తికి అవసరమేమో, తన కార్యకలాపం విశ్వాసంతో నెరవేర్చుకొనటానికి. కాని అది సదా అరికట్టుకునే ప్రయత్నం చేస్తేనే సన్మార్గానికి దోహదమిచ్చే సత్వగుణం చేకూరుతుంది.

ఈ వ్యాసం ముగించేముందు ఒక శబ్ద వ్యత్యాసం చూపవలెననుకుంటాను. గర్వం, అహంకారం అన్నవి ఒక విధంగా సమానశబ్దాలే అనుకుంటాము, కాని వాటి భావంలో కొంత భేదం ఉన్నది. ఒక వ్యక్తికి తన దేశంయెడ, భాషయెడ ఉన్న అత్యంత–అభిమానం, భక్తి, గర్వంగా పెరగవచ్చును. సుప్రసిద్ధ–ఆంగ్ల కవి సర్ వాల్టర్ స్కాట్ వ్రాసిన చరణాలు వినియే ఉంటారు:

> "Breathes there a man with soul so dead
> who never to himself hath said
> This is my own, my native land"

అలాగే మన రాయప్రోలు వారు వ్రాశారు:

> "ఏ దేశమేగినా ఎందు కాలిడిన
> ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
> పొగడరా నీ తల్లి భూమి భారతిని
> లేదురా యిటువంటి భూదేవి యెందు
> లేరురా మనవంటి పౌరులింకెందు"

ఇక్కడ పొందదగినది అస్వార్థ, అవైయక్తిక, సాముదాయక గర్వం. ఇది అహంభావం కాదు. "తెలుగు భాష శ్రావ్యమైనదని చెప్పుకొనటానికి నేను గర్విస్తున్నాను", లేక "సారే జహాసే అచ్చా హిందూ సదా హమారా", లేక "దేశ భాషలందు తెలుగు లెస్స" అని బుజాలు కొట్టుకు పలకటం అహంభావం కాదు, సాముదాయక గర్వం. ఇది నిరర్థకంగా మిగత తెగలను తెగడేటంత స్థాయిలోకి మాత్రం పోరాదు, అప్పుడు అది సాముదాయక, జాతీయ–అహంభావమవుతుంది.

ఇలాంటిదే మఱొకటి, అస్వార్థధ్యేయాన్ని పురస్కరించుకొని మనం పలికే, ప్రవర్తించే తీరు, ఉన్నది, అది కూడ "గర్విస్తున్నాను" అన్న పదంలో పొదిగినా నిజానికి పలికే, ప్రవర్తించే వ్యక్తియొక్క అహంభావం సూచించదు. "నేను ఖద్దరు కట్టుకొనటానికి గర్విస్తున్నాను, అది సరియైన మడతలకు లొంగకపోయినా, అది నాటుగా దట్టంగా ఉన్నా" అని నా విద్యార్థి దినాలలో చాలమందిమి "గర్వంతో" ఉద్ఘాటించేవాళ్ళం. మహాత్ముని మొదలు ఎందఱో వేలాది జనులు "గర్వంతో" జైలుకు వెళ్ళేవారు. ఆ గర్వం కారాగారానికి వెళ్ళే ఉన్నత ధ్యేయానికి సూచి, అంతేకాని ఒక వ్యక్తియొక్క అహంభావానికి కాదు. అమెరికాలో పెరుగుతున్న మన చిన్నకారు కూడ "నేను తెలుగువాడినని లేక తెలుగుదానినని చెప్పుకొనటానికి, తెలుగు భాషలో మాధుర్యం ఉన్నదని ఉద్ఘాటించటానికి, గర్విస్తున్నాను" అన్న భావం ఉద్భవమయితే మనకందఱకు ఎంత ఆనందంగా ఎంత "గర్వం" గా ఉంటుందో!.......

# సంక్రాంతి – సంబరాలు

(ఒక తెలుగు వనిత స్మృతులు)

రంగురంగు పూవుల్లు
రమ్యమయెడి లోగిళ్ళు....
గొబ్బిపూల పాటల్లు
ఉబ్బిపోవు పాపల్లు...
కన్నె పిల్ల మురిపాలు
బొమ్మ కొలువు సరదాలు....
సిరులనొలుకు చేమంతి
వన్నెలొలుకు పూబంతి....
గంగిరెద్దు మేళాలు
జంగమయ్య తాళాలు....
శౌరి నామ గానాలు
మ్రోగిపోవు గ్రామాలు.....
పైడిరంగు కంకుల్లు
పొంగి పొరలు గాదెల్లు....
విచ్చుకొన్న పూవుల్లు
పుచ్చుపూవు వెన్నెల్లు.....
ఆరుబయట పక్కల్లు
నింగి పైన చుక్కల్లు....
మంచు కురియు రాత్రిళ్ళు
కంచు గంట మోతల్లు.....
ముగ్గుతోటి ముంగిళ్ళు

మోదమందు యువిదల్లు....
భోగిమంట వెలుగుల్లు
రేగుపండ్ల చిరుదిండ్లు....
కమ్మనైన అరిసెల్లు
పాల తోటి అటుకుల్లు....
పిండి వంట ఘుమఘుమలు
క్రొత్త బట్ట రెపరెపలు....
పాలపిట్ట కూతల్లు
చేలగట్ల ఆటల్లు....
ఎడ్ల మెడల మువ్వల్లు
దొడ్లనిండ గుమ్మళ్ళు....
గుమ్మపాల నురుగుల్లు
లేగదూడ పరుగుల్లు....
కోడిపుంజు యుద్ధాలు
ఎడ్ల పరుగు పందాలు....
క్రొత్త క్రొత్త అల్లుళ్ళు
హాస్యమాడు మరదళ్ళు...
పొంగిపోవు యువకుల్లు
కొంగువెనక నవ్వుల్లు....
పల్లెసీమ అందాలు
పరవశించు డెందాలు....
తేజరిల్లు నయనాలు
మోకరిల్లు హృదయాలు....

– సుప్రభ
Morristown, NJ

10 Taylor Run
Holmdel, NJ -- 36


Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**


Rao P. Potharlanka 30 Conduit St. Succasunna, NJ 07876


## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**?084 Highway 27**
**? ?dall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
450 West End Ave. #60
North Plainfield, NJ 07060
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________
__________ __________
__________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationIn TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ______________________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) ~~FAMILY $25/Year~~ Annual
~~( ) SINGLE $20/Year ( ) STUDENT $20/Year~~

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Raghav Ponnaluri, 450 West End Ave. # 48, North Plainfield, NJ 07060.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person. When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES. Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

# అమెరికాలోని అత్యుత్తమ 250 ద్రవ్యార్థ ప్రణాళికాదారులలో ఒకరైన మన జీవిత సభ్యులు శ్రీ రామ్ కొల్లూరి గారిని తెలుగు కళా సమతి యావదాంధ్రుల తరఫున అభినందిస్తున్నది.

1997 డిసెంబరు 22 వ తేదీన శ్రీ పి.ఎస్. రావు గారి గృహములో, తెలుగు కళా సమితి తరఫున అధ్యక్షులు డా. జొన్నాడ రామకృష్ణ పలువురి సమక్షంలో శ్రీ రామ్‌కొల్లూరి గారిని ఒక జ్ఞాపికతో సత్కరించారు. ఎన్నో ఒడిదుడుకులకు తట్టుకొని ఉత్తర అమెరికా దేశంలో ప్రతిష్ఠాకరమైన వర్త్ మాసపత్రిక లో ప్రత్యేకంగా ఎన్నబడ్డ 250 మంది ప్రణాళికాదారులలో రామ్ ఒకరు కావడం అతని ప్రతిభకు, పరిశ్రమకు నిదర్శనం. మనందరికి గర్వ కారణం. ఆయన భవిష్యత్తులో మరిన్ని కీర్తిప్రతిష్టలు పొందాలని, తెలుగు జ్యోతి, తెలుగు కళా సమితి ఆశిస్తున్నది. ...... కి.ర.

BEST 250 FINANCIAL ADVISERS

**Worth**

FINANCIAL INTELLIGENCE

*Worth, the magazine of financial intelligence, commends and recognizes*

**Ram Kolluri**

*as one of 1997's Best 250 Financial Advisers in the United States. This annual distinction acknowledges an exceptional career record of quality advisory services and outstanding achievements in the field of financial planning.*

# Financial planner is listed among top 250 in the U.S.

**By a Staff Writer**

NEW YORK — Ram Kolluri, president and chief investment officer of Global Value Investors Inc., has been included in *Worth* magazine's list of top 250 financial planners in the United States.



**Ram Kolluri, president and chief investment officer of Global Value Investors Inc.**

Global Value is based in Princeton, New Jersey. Last year, Kolluri was included in the so-called Alpha Group, an association of select financial planners in the U.S. The Alpha Group is estimated to manage assets totaling $2 billion.

In citing the award, W. Randall Jones, *Worth* magazine's chief executive officer of Capital Publishing, which publishes *Worth* magazine, said, "Our editors put each candidate including incumbents — through rigorous scrutiny that entailed assessment of sample contracts and financial plans, examination of credentials and SEC (Securities and Exchanges Commission) submissions, thorough background and credit checks and review of personal and professional references."

Only those meeting or exceeding the highest standards were selected, he added.

Kolluri came to the United States in 1973 and earned a an MBA degree from Pace University in New York. He has worked with the CBS network and Merrill Lynch.

In 1982, Kolluri started his own firm, Individual Asset Planning Corporation, which he later merged with another company to form the current Global value.

37





Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program Begins June 14

# Logistic Computer Training

***A Computer Training School With a Difference***

***Guaranteed job for the Top 10% students****

*Placement Assistance is available for all students through our consulting division*

***Logistic Solutions, Inc. (LSI)***
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
**Visit us at : www.logistic-solutions.com**

* Subject to compliance with LSI's criteria.

***With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in***

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

*Learn from the basics and become a Computer Pro in 160 hours*

***1-888-LSI TRAIN***

**Answers to 20 Questions:**

1. New York City 2. Paris 3. Bombay 4. San Francisco 5. Mexico City 6. London 7. Rome 8. Beijing 9. Quebec 10. Moscow 11. Bangkok 12. Berlin 13. Oslo 14. Shangai 15. Chicago 16. Sydney 17. Stockholm 18. Cairo 19. Manila 20. Jerusalem.

---


**MEL'S AUTO REPAIR**
**(NORIN GAS STATION)**
*Affordable Prices, Quality Work & Guaranteed*
157 English Town Road, Old Bridge, NJ
**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL**
**FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl.
$29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0198

WE ACCEPT VISA/MC, AMEX, DISCOVER.

QUALITY WORK, AFFORDABLE PRICES & WARRANTY


---


Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**(800) 469-5592**

**Vaikunta Murty Gulivindala**
***President***

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVR

SVR

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

*Clearing Agent*
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197



Sekhar Vemparala MBA, CFP


# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents